ANDHRA BHOOMI

SECUNDERABAD
ANDHRA PRADESH
Phone: Editorial — 74003
Office — 72244

THE POPULAR TELUGU DAILY PUBLISHED FROM THE CAPITAL

ఉదయం ★★

ఆంధ్రభూమి

ఎడిటర్ : గో రా శా స్త్రి

ఆంధ్రభూమి చందారేట్లు

	పోస్టుద్వారా	స్థానికంగా
సంవత్సరానికి	రు. 28–00	రు. 23–00
అర్ధ సంవత్సరానికి	రు. 15–00	రు. 12–50
మూడు నెలలకు	రు. 8–00	రు. 6–20

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు

క్యాజువల్ 99 అం॥ వరకు కాలం అం॥ 18	4–00
కంట్రాక్టు 100 అం॥ 12 నెలలకు	3–00
కంపెనీలు పెండర్లు, కోర్టు నోటీసులు	6–00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు	4–00

110645

సంపుటి:3 సంచిక 253 * సికిందరాబాద్ 17-6-1963 సోమవారం * 6 పేజీలు: 7 నయా పైసలు

సోవియట్ స్త్రీ పురుషుల సంయుక్త అంతరిక్షయానం

రోదసిలోకి తొలిసారిగ మహిళ ప్రవేశం

మందహాస వదనంతో వాలెంటినా భూప్రదక్షిణం

మాస్కో, జూన్ 16 (రాయిటర్)

తొలి రోదసీ యాత్రికురాలైన వాలెంటినా తెరష్కోవా నేడు తన జాతీయుడైన వేలరీ బైకోవ్‌స్కీని అంతరిక్షయానంలో కలుసుకొన్నారు జంట రోదసీ నౌకలలో సోవియట్ పౌరులిరువురు భూ ప్రదక్షిణాలు సంయుక్తంగా సాగిస్తున్నారు.

మందహాస వదనంతో పాహాసించి అంతరిక్షంలోకి వెళ్ళిన ఈ మహిళ వయస్సు 26 సంవత్సరాలు. ఆమె సంకేత నామం "సీగల్."

ఒకదాని వెనువెంట రెండవదిగా ఆ రెండు రోదసీ నౌకలు భూ ప్రదక్షిణాలు చేస్తున్న సరళిని బట్టి క్రితం సారి ఆండ్రియెవ్‌నికోలయేవ్ పావెల్ పోపోవిచ్‌ల కంటే మరింత దగ్గరికి ఈసారి వారు రాగలరని పరిశీలకులు భావిస్తున్నారు.

వోస్తోక–6లో వాలెంటినా నేడు భారత ప్రమాణిక కాలమానం ప్రకారం మధ్యాహ్నం 3 గంటలకు రోదసీలోకి పంపారు. రెండు రోజుల క్రితం అంతరిక్షయానం ఆరంభించిన బైకోవ్‌స్కీ అప్పటికే 33 పర్యాయాలు భూమి చుట్టూ ప్రదక్షిణలు పూర్తిచేసారు.

భూమిని చుట్టి రావడంలో ఈరెండు రోదసీనౌకలకు పట్టిన కాలంలో వ్యత్యాసం 6 సెకండ్లు మాత్రమే అని అధికార ప్రకటన పేర్కొంటున్నది.

వోస్తోక్–6 భూప్రదక్షిణాలలో భూమి నుండి గరిష్ట దూరం 144 మైళ్ళు కనిష్టదూరం 113 మైళ్ళు. ఈ రెండు రోదసీ నౌకల కక్ష్యా భూమధ్యరేఖకు 65 డిగ్రీల వాలులో ఉంటుంది.

కృశ్చేవ్‌కు సంయుక్త సందేశం

"మేము సంయుక్తంగా రోదసీయానం ఆరంభించాం. మా రెండు రోదసీ నౌకల మధ్య సంబంధాలు నెలకొల్పుకొన్నాం" అని ఈ రోదసీ యాత్రికు లిరువురు సంయుక్తసందేశాన్ని ప్రధాని కృశ్చేవ్‌కు పంపారు.

రోదసీయాన శ్రమకు వాలెంటినా తటుకొన్నట్టు ప్రకటన

అంతరిక్ష యానారంభంలో వేగ తీవ్రతకు ఈ మీదట భారరహితస్థితిలోకి అడుగిడటం లోను కలిగిన శ్రమకు వాలెంటినా తట్టుకొని కులాసాగా ఉన్నట్టు టాస్ వార్తా సంస్థ తెలుపుతున్నది.

మహోత్సాహంతో వాలెంటినా సందేశం

నేను సీగల్‌ను మాట్లాడుతున్నాను: "రోదసీ నుండి భూమి కనిపిస్తున్నది. నేను హాయిగా ఉన్నాను. యంత్రపరికరాలన్నీ సవ్యంగా పని చేస్తున్నాయి" అని వాలెంటినా మహోత్సాహోద్వేగాలతో చెప్పిన మాటలను మాస్కోలోని రేడియో శ్రోతలు విన్నారు.

టెలివిజన్‌లో రోదసీ యాత్రికురాలి మందహాస వదనం

అంతేకాక స్థానిక కాలమానం ప్రకారం, నేడు మధ్యాహ్నం 2 గంటలకు టెలివిజన్ స్క్రీన్లలో, అంతరిక్షయానంలో వినియోగించే శిరస్త్రాణం ధరించిన వాలెంటినా దరహాస వదనాన్ని చూచారు. ఆమె మందహాసం చేస్తూ భూమిపై ఉన్న ప్రయోగ కేంద్రంతో సంభాషిస్తుండటాన్ని వేలాది మాస్కో పౌరులు టెలివిజన్ తెరలపై చూచారు.

మాస్కో వీధులలో హర్షంతో ప్రజల నృత్యగానాలు

వాలెంటినా రెండవ పర్యాయం భూప్రదక్షిణం ఆరంభించిన కొన్ని సెకండ్లలోగానే ప్రపంచం నలుమూలలకు ఈ వార్త వ్యాపించింది. మాస్కో వీధులలో బాటల కూడలులలో వేలాది పౌరులు హర్షాతిశయంతో నృత్యంచేస్తూ చేసిన జయధ్వానాలు మిన్ను ముట్టినవి.

1961 ఏప్రిల్‌లో గగారిన్ ప్రథమ పర్యాయంగా రోదసీ యానం చేసిన నాటి వార్షోత్సవాలు తిరిగి నేడు మాస్కోలో ఉప్పొంగినవి

పూర్వం బట్టలమిల్లులో పనిచేసిన పారాచూట్ సహాయంతో భూమికి దుముకడంలో అరితేరిన వాలెంటినాను గురించిన అధికార ప్రకటన పరపరం నేడు వెలువడింది.

వాలెంటినా పరిచయం

తొలి రోదసీ యాత్రికురాలుగా నేడు ప్రపంచానికి పరిచయమైన వాలెంటినా తెరష్కోవా వయసు 26 సంవత్సరాలు అమె అవివాహితురాలు. ఆమె తండ్రి ద్వితీయ ప్రపంచ సంగ్రామంలో వీర స్వర్గ మలంకరించారు.

వాలెంటినా యార స్లోవాల్ మండలంలో నిమాసి లెన్ని గ్రామంలో జన్మించింది.

17 సంవత్సరాల ప్రాయంలోనే అమె స్థానిక టైర్లఫ్యాక్టరీలో పనిచేయడం ప్రారంభించింది. తరువాత ఆమె తన తల్లి పూర్వం పనిచేసిన బట్టలమిల్లులో చేరింది. నూలు పనిలో సాంకేతిక నిపుణురాలుగా ఆమె శిక్షణ పొంది పట్టాను పొందింది. విరామ సమయంలో ఆమె పారాచూట్ క్లబ్‌లో శిక్షణ పొందింది.

రోదసీ యాత్ర పాఠశాలలో ఆమె అధ్యయనం ప్రారంభించింది.

ఎలిజబెత్ రాణి అభినందన సందేశం

లండన్ జూన్ 16

రష్యన్ మహిళ విజయవంతంగా రోదసీయానం ఆరంభించడాన్ని అభినందిస్తూ, ఎలిజబెత్ రాణి నేడు సందేశం పంపారు.

ఎలిజబెత్ రాణి రష్యా ప్రెసిడెంట్ బ్రెజ్నేవ్‌కు పంపిన సందేశంలో యీలా అన్నారు:

"రోదసీయానంలో తొలి మహిళగా మహత్తర విజయంసాధించిన వాలెంటినా తెరష్కోవాను, మిమ్ములను అభినందిస్తున్నాను. ఆమె రోదసీయానం విజయవంతం కావాలని నా శుభాకాంక్షలు మీ ద్వారా ఆమెకు తెలుపుతున్నాను"

అమెరికన్ అధికారులమౌనం

కేప్‌కెనావెరాల్: అమెరికా అంతరిక్ష ప్రయోగాల నిర్వహణాధికారు లెవరూ వాలెంటినా రోదసీయానంపై అధికారికంగా వ్యాఖ్యానించలేదు.

ప్రస్తుతం రోదసీలో ఉన్న వోస్తోక్‌లు రెండింటినీ కలపడం సంభవమని పలువురు అధికారులు పేర్కొంటున్నారు.

అయితే అమెరికా ఈలాంటి యత్నం 1965 లోగా చేయజాలదని వారు అభిప్రాయ పడుతున్నారు.

రోదసీలోకి మహిళను పంపే యోచన అమెరికాకు లేదట

వాషింగ్టన్: రోదసీలోకి మహిళను పంపే యోచన అమెరికాకు లేదని అమెరికా ఎయిర్‌నాటిక్స్ అంతరిక్షయాన శాఖ అధికారి పేర్కొన్నారు.

రోదసీ నౌకలో వంటకు, స్నానానికి త్వరలో ఏర్పాటు

మాస్కో, జూన్ 16 (రాయిటర్)

సోవియట్ రోదసీ నౌకలలో త్వరలోనే స్నానాలగదిని అమరుస్తారట. రోదసీ యాత్రికులు ఇంటి పట్టున ఉన్నట్టే హాయిగా స్నానమాడే వీలుంటుందని సోవియట్ యువజనుల వార్తా పత్రిక కంసొమాల్ స్కాయా ప్రావదా నేడు పేర్కొన్నది.

అంతేకాక రోదసీ యాత్రికులు తమ అంతరిక్ష నౌకలలో వంట చేసుకొనిభుజించేరోజుకూడా ఇంక ఎంతో ఎడం లేదని ఆ పత్రిక విలేఖరి బ్రాసినట్టు టాస్ వార్తా సంస్థ తెలుపుతున్నది.

రోదసీ యాత్రికుల సమాగమం జరిగే అవకాశం

మాస్కో: ప్రస్తుతం భూప్రదక్షిణాలు చేస్తున్న రష్యన్ రోదసీనౌకలు రెండూ అంతరక్షంలో కలుసుకొనేలా నిర్ణయమైనట్టు తూర్పు జర్మనీ టెలివిజన్ వ్యాఖ్యాత నేడు పేర్కొన్నారు

ఆ సమాగమం జరగాలని పథకం వేసుకొన్నట్టు మాస్కోనుండి వర్తమానం అందినదని ఆయన వివరించారు,

రోదసిలోనే ప్రయోగశాలల ఏర్పాటుకు నాంది

రెండు రోదసీ నౌకలమధ్య సంబంధాలు నెలకొల్పడం మానవులు నివసించి పనిచేయడానికి వీలైన భారీ రోదసీ ప్రయోగశాలలను నిర్మించే యత్నంలో ముఖ్య ఘట్టం. ఇది అత్యంత ప్రధానమైనదిగా రష్యన్ నిపుణులు భావిస్తున్నారు.

భారత ప్రామాణిక కాలప్రకారం నేటిరాత్రి 9–30గంటలయేసరికే వాలెంటినా గంటకు 18000 మైళ్ళవేగంతో 7 సార్లు భూప్రదక్షిణాలు పూర్తిచేసినట్టు టాస్ పేర్కొన్నది.

మొదటిసారి భూప్రదక్షిణం చేస్తూ, ఆమె మధ్యాహ్న భోజనం, మూడవ ప్రదక్షిణంలో ఆమెరాత్రి భోజనం చేశారు.

ఇజ్రాయిల్ ప్రధాని రాజీనామా

టెల్‌అవీవ్, జూన్ 16 (రాయిటర్)

ఇజ్రాయిల్ ప్రధాని డేవిడ్ బెన్‌గురియన్, రాజీనామా చేసినట్టు నేడిక్కడ అధికార ప్రకటన వెలువడినది.

1948లో ఇజ్రాయిల్ అవతరించినప్పటి నుండి స్వల్ప విరామం మినహా మంత్రివర్గాలన్నిటికీ నాయకుడుగా ఉంటూ వచ్చిన బెన్‌గురియన్ "వ్యక్తిగత కారణాల వల్ల" రాజీనామా చేసినట్టు అధికార ప్రకటన తెలుపుతున్నది. అంతేకాక ఏ సమస్యా లేక, ఏ సంఘటనతోను ఈ రాజీనామాకు సంబంధంలేదని అధికార ప్రకటన తెలుపుతున్నది.

హిందీ ఏకైకాధికార భాషైతే తమిళనాడు విడిపోగలదు

శ్రీ సి. యన్ అన్నాదురై హెచ్చరిక

తిరుచురాపల్లి, జూన్ 16 (పి. టి. ఐ)

హిందీ అధికారభాషగా వచ్చినవ్పుడు దేశం నుండి తమిళనాడ్ విడిపోవడానికి యత్నించవలసి వస్తుందని ద్రవిడమున్నేత్ర కజగం నాయకుడు శ్రీ సి. ఎన్. అన్నాదురై నేడు హెచ్చరించారు.

దేశం నుండి విడివడరాదనే రాజ్యాంగం 16 వ సవరణ వల్ల పౌరుల మౌలిక హక్కులకు భంగంకలిగించినదని ఆయన విమర్శించారు.

హిందీ ఏకైక అధికార భాషకావడం పట్ల జిల్లాలో ప్రజల అభిప్రాయాన్ని తెలుసుకున్న అనంతరం వచ్చే సెప్టెంబరు నెలలో తాము హిందీ వ్యతిరేకోద్యమం ప్రారంభిస్తుందని శ్రీ అన్నాదురై ప్రకటించారు, ఈ ఉద్యమం నెలల తరబడి సాగవచ్చని ఆయన అన్నారు,



నగరంలోని ప్రీకమిషన్ శిక్షణ శిబిరంలో ఈ నెల 14 న యస్. సి. సి ఆఫీసర్ కేడెట్లకు విన్యాసాన్ని రాష్ట్ర గవర్నర్ శ్రీ యస్. యమ్. శ్రీ నగేశ్ తిలకించినప్పటి దృశ్యం.

బాసిరెడ్డివ్యవహారంలో ప్రభుత్వ చర్య "అధికార దుర్వినియోగం"

-శ్రీ తెన్నేటి విశ్వనాథం వ్యాఖ్య

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు జూన్ 16

రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషన్ అధ్యక్ష పదవినుండి శ్రీ బాసిరెడ్డిని తొలగించిన సంఘటన అధికార మర్యాదోల్లంఘనానికి చక్కటి తార్కాణమని శ్రీ తెన్నేటి విశ్వనాథం నేడు ఇక్కడ వ్యాఖ్యానించారు.

తాను గైకొన్న చర్య న్యాయమైనదే కాక సక్రమమైనదని కూడా ప్రభుత్వం నిరూపించుకోవలసి ఉన్నదని శ్రీ తెన్నేటి విశ్వనాథం అన్నారు.

రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషన్ అధ్యక్ష పదవినుండి శ్రీ బాసిరెడ్డిని తొలగించడంపై శ్రీ తెన్నేటి నేడు ఒక ప్రకటన చేసారు

అధ్యక్ష పదవినుండి శ్రీ బాసిరెడ్డిని తొలగించడానికి ప్రభుత్వం అనుసరించిన విధానం సవ్యంగా లేదని ఉభయుల ప్రకటనల ద్వారా వెల్లడవుతున్నదని ఆయన అన్నారు.

"పాత్రుకురదని" అధ్యక్షుని తొలగించాలనుకున్న ప్రభుత్వం ఇంతకంటె సవ్యమైన మార్గాన్ని అనుసరించి ఉండవలసినదనీ ఆయన అన్నారు.

అధ్యక్షుని నియమించిన రెండున్నర సంవత్సరాలకుఅతని పదవీకాల పరిమితిని రెండున్నర సంవత్సరాలకు నిర్ధారిస్తూ, ఈ నిర్ణయాన్ని నియామక తేదీనుండి అమలు పరచి, "చాలా తెలివైన పద్ధతి" అనుసరించినట్టు కనిపిస్తున్నదని శ్రీ తెన్నేటి అన్నారు.

"ఏమి జరిగినదో ముఖ్యమంత్రికి తెలుసా అనినా ఆశ్చర్య. ఒకవేళ ఈ విషయాన్ని ఆయన పరిశీలించిఉండకపోతే దానిని పరిశీలించి చక్కదిద్దాలి" అని శ్రీ తెన్నేటి అన్నారు.

ప్రభుత్వ ప్రకటన వాస్తవానికి విరుద్ధం

శ్రీ బాసిరెడ్డి వివరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 16

రిపబ్లిక్ ఫోర్జ్ కంపెనీ విషయమై హామీ నిబంధనలను సడలించాలని ఆంధ్ర పారిశ్రామిక అభివృద్ధి మండలి ప్రభుత్వానికెన్నిడూ సిఫారసుచేసి ఉండలేదని మండలి మాజీ అధ్యక్షుడు శ్రీ పి. బాసిరెడ్డి నేడు ప్రకటించారు.

నిన్న ప్రభుత్వం జారీచేసిన ప్రకటనలో సత్యదూరమైన అంశాలు అనేకం ఉన్నాయని వాస్తవాన్ని వికృతం చేసి చూపించడానికి ప్రయత్నం జరిగిందని శ్రీ బాసిరెడ్డి తమ ప్రకటనలో పేర్కొన్నారు.

రిపబ్లిక్ ఫోర్జ్ కంపెనీ కోటి ఇరవై లక్షల మేరకు వాటా మూలధనం సేకరించకముందే పారిశ్రామిక అభివృద్ధి మండలి హామీ అమలోకి వచ్చే విధంగా నిబంధనలను సడలించడం మండలి సిఫారసుపైననే జరిగిందని ప్రభుత్వం చెప్పడం సత్యదూరమని శ్రీ పి. బాసిరెడ్డి తమ ప్రకటనలో పేర్కొన్నారు.

పై పరతును, ఇంకాకొన్ని పరతులను కంపెనీ పూర్తిచేస్తేనే హామీనివ్వాలని బోర్డు ఏప్రిల్ 24 వ తేదీనాటి సమావేశంలో నిర్ణయించిందని, పరతులను కంపెనీ పూర్తిచేయనట్లయితే ముందు తీసుకోవలసిన చర్యలగురించిన ఆదేశాల కోసం పై పరతులను అంగీకరించడానికి కంపెనీ ఇబ్బందులను వ్యక్త పరచినట్లయితే ముందు తీసుకొనవలసిన చర్యల కోసం ప్రభుత్వానికి వ్రాయవలసిందిగా మేనేజింగ్ డైరెక్టరును బోర్డు ఆదేశించినదని కూడా ఆయన తెలిపారు. హామీ నిబంధనలు సడలించమని బోర్డు కోరలేదన్న విషయం స్పష్టం చేస్తున్నదని ఆయన అన్నారు.

శ్రీ బాసిరెడ్డి తమ ప్రకటలో ఇంకా ఇలా పేర్కొన్నారు:

"బోర్డు ఆదేశాలన్ని పురస్కరించి మేనేజింగ్ డైరెక్టరు వాటా ధనం సేకరించడానికి కంపెనీ అశక్తతను గురించి కంపెనీ తెలియ జేసిన ఇబ్బందులను గురించి ప్రభుత్వానికి తెలియ జేస్తూ వ్రాశారు. ఆ తరువాత ప్రభుత్వం 1963 సంవత్సరం ఏప్రిల్ 29 నాడు 5641–ఎఫ్/62/5 నెంబరు గల లేఖ ద్వారా హామీ నిబంధనలను సడలిస్తూ ఉత్తరువు పంపింది,

హామీ పరతును సడలించి అదే లేఖ ద్వారా ప్రభుత్వం మరొక పరతును సూచించింది. హామీ ఇచ్చిన తేదీనుండి ఆరు మాసాల వ్యవధిలో మొత్తం వాటాధనంలో అనగా కోటి ఇరవై లక్షల కన్న సగంమేరకైన సేకరించగలమని రిపబ్లిక్ ఫోర్జ్‌కంపెనీ హామీనివ్వాలన్నదే అపరతు హామీ అమల్లోకి రావడానికి ముందు కంపెనీకోటి ఇరవై లక్షల మేరకు వాటాధనం సేకరించి తీరాలన్న పరతు విధించడం ప్రభుత్వ ఉద్దేశం కాదని ప్రభుత్వం తరువాత కూడా స్పష్టీకరించింది.

ఈ ప్రతిపాదన 1963 సంవత్సరం మే 29, 30 తేదీలలో జరిగిన బోర్డు సమావేశం ముందుకు రాగా నేను నాఅభ్యంతరం తెలిపాను. సమావేశం మినిట్స్‌లో నా భిన్నాభిప్రాయాన్ని నమోదు చేయించాను కూడా వాటా ధనం బదులుగా అందుకు సరితూగే "పూచీ ఆస్తు" అయినా కంపెనీ ఇవ్వనిపరతులను సడలించడానికి వీల్లేదని నేనా భిన్నాభిప్రాయంలో స్పష్టంగా తెలియజేశాను.

సమావేశంలో హాజరుగా ఉన్నఇతర డైరెక్టర్లు ఆర్థిక శాఖ కార్యదర్శి పరిశ్రమల శాఖ డైరెక్టరు ప్రభుత్వ ప్రతిపాదనను సమర్థించారు,

నాకు, ఇతర డైరెక్టర్లకు అభిప్రాయ భేదాలు లేవని, మాకు ఆ అభిప్రాయ భేదాలేమిటో తెలియదని ప్రభుత్వం చెప్పడం ఎంతవరకు సత్యమో పై వాస్తవాన్ని బట్టి తెలుస్తున్నది.

వాయిదాలపై చెల్లింపు పద్ధతిన హామీలు ఇవ్వడం పట్ల మండలి సర్వసాధారణంగా సుముఖంగానే ఉంటున్నప్పటికీ ఈ కంపెనీ విషయమై హామీ ఇవ్వలనిందిగా మండలికి ప్రభుత్వం ఇచ్చిన ఆదేశం తీవ్ర పరిశీలనార్హం.

హామీ ఇవ్వడానికి అంగీకరిస్తూ ప్రభుత్వం వ్రాసిన మొదటిలేఖ ఏప్రిల్ 22వ వచ్చింది. చైర్మన్‌కు తెలుపకుండామేనేజింగ్ డైరెక్టరు ఏప్రిల్ 24న బోర్డు సమావేశం ఏర్పాటు చ్రశారు. చైర్మన్ తెలియ జేసిన ఇబ్బందులను సీకు టెలిగ్రామ్‌ద్వారా సమావేశం తేదీని మాత్రమే తెలియజేశారు. ఎజెండాను కూడా పంపలేదు స్వల్పవ్యవధిపై సమావేశానికి హాజరు కావలసినదిగా కోరినందువల్ల సమావేశంలో పాల్గొనడానికి నాఅశక్తతనుతెలిగ్రాంద్వారా తెలియజేశాను. ఎజెండాలోఅంతముఖ్య

(మిగతా 5వ పేజీలో)

"పెట్టుబడిదారీ దేశాలలో ప్రజా విప్లవాల ఆవశ్యకత"

మాస్కో చర్చలలో ప్రధానాంశమని చైనా ప్రకటన

టోక్యో, జూన్ 16 (ఎ. పి)

వచ్చేనెల మాస్కోలో జరగనున్న కమ్యూనిస్టు సైద్ధాంతిక చర్చలలో "పెట్టుబడిదారీ దేశాలప్రజలు విప్లవం తీసుకురావలసిన అవసరం ఉందని ఆమోదించాలా "అనే దే చర్చనీయాంశమని రష్యాకు తెలిపినట్టు కమ్యూనిస్టుచైనా నేడు వెల్లడించింది.

ఈ నెల 15 వ తేదీన సోవియట్ కమ్యూనిస్టుపార్టీకి అందజేసిన లేఖను నవచైనా వార్తాసంస్థ ప్రకటించింది.

గత మార్చి 30 వ తేదీన రష్యా వ్రాసిన లేఖకు సమాధానంగా చైనా ఈ లేఖను వ్రాసింది. ఈ లేఖలో 25 విషయాలను చర్చించి పెకింగ్ తన వైఖరినివివరించింది.

ఈ విధంగా అభిప్రాయాలు ప్రకటించుకొనడం ఇరు దేశాల పార్టీలమధ్య పరస్పర అవగాహననూ, అంశాల వారీ సవివరంగా చర్చలుజరపడానికి దోహదకారి అని ఆశిస్తాము అని పెకింగ్ తన లేఖలోపేర్కొన్నది.

ఈ 25 సమస్యలేకాక స్టాలిన్‌పై విమర్శ విషయాన్ని కూడా ప్రస్తావించవచ్చని చైనా తన లేఖలో పేర్కొన్నది.

1960 ప్రకటన 1957 మాస్కో ప్రకటనలోని "విప్లవాత్మక విధానాలను ఆమోదించాలో, లేదా" అనే సమస్య అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలోని విభేదాలలోకల్లా "ప్రధానమైన సమస్య అని పెకింగ్ ఈ లేఖలో పేర్కొన్నది

మాస్కోలో జరగనున్న ఈ చర్చలు ఫలించి అన్ని దేశాల కమ్యూనిస్ట్ పార్టీల సమాశభ ఏర్పాటుకు దారి తీయగలదని చైనా ఈ లేఖలో తన ఆశాభావం ప్రకటించింది.

లావోస్ సమస్యపట్ల రష్యా బ్రిటన్ వైఖరిపై చైనా విమర్శ

టోక్యో, జూన్ 16 (ఎ.పి.)

లావోస్ పరిస్థితిపట్ల అనుసరిస్తున్న పైఖరికి బ్రిటన్, రష్యాలను కమ్యూనిస్టు చైనా నేడు విమర్శించింది.

తెలివా మహాసభ సంయుక్తాధ్యక్షులు తమ బాధ్యతలను నిర్వహించి ఉండవలసిందే" అని పెకింగ్ పీపుల్స్‌డైలీ నేడు వ్యాఖ్యానించింది.

వాషింగ్టన్ లావో కమ్యూనిస్టు చైనా ఉత్తర వియత్నామ్‌లపై ఒత్తిడితెచ్చే నిమిత్తం రష్యా ఏలుకుబడిని వినియోగించేలా చేయాలనే అమెరికా యత్నాల "వైఫల్యం తద్యమని" ఈపత్రిక హెచ్చరిక చేసింది.

జూలై మొదటితేదీన త్రిపుర మంత్రివర్గం ఏర్పాటు

అగర్తాలా (త్రిపుర) జూన్16 (పి.టి.ఐ)

కేంద్రపాలిత ప్రాంతమైన త్రిపురలో మంత్రివర్గ నిర్మాణం, శాసనసభ ప్రారంభోత్సవం జూలై మొదటి తేదీన జరగనున్నట్టు త్రిపుర ప్రాంతీయ మండలి అధ్యక్షుడు శ్రీ సచీంద్రలాల్‌సింగ్ తెలియజేశారు. ఆయన కేంద్ర దేశీయాంగ మంత్రితో సమాలోచనలు జరిపిన విమ్మట ఢిల్లీనుండి నిన్న ఇక్కడకు వచ్చారు.

పార్టీ నాయకుని ఎన్నిక జరపటానికి కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ ఈ నెల 20వ తేదీన సమావేశం కాగలదనికూడా శ్రీ సింగ్ వెల్లడించారు ఎన్నికైన నాయకుడే త్రిపురా రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉంటారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి అగ్రస్థానం.

శాసనసభ్యులప్రమాణ స్వీకారోత్సవం, స్పీకర్ ఎన్నిక జూలై మొదటి తేదీన జరుగుతాయని శ్రీ సింగ్ తెలిపారు.

పోతినజాతికి చెందిన కొందరుసభ్యుల్ని కమ్యూనిస్ట్ నిర్వంధితుల్ని కూడా విడదల చేస్తారని కూడా ఆయన ప్రకటించారు.

ఈ డంబరాలను విడనాడండి దేశ సంపదను వృధాకానీయకండి

సరిహద్దుప్రాంతాలకు రేడియో-టెలిఫోన్

భారీ పథకం అమలు జరుగుతున్నట్టు కేంద్ర ఉపమంత్రి వెల్లడి

గౌహతి, జూన్ 16 పి.టి.ఐ)

అస్సాం, నేఫా మణిపూర్, త్రిపుర, నాగాలాండ్‌లలోని మారుమూల ప్రాంతాలను రేడియో టెలిఫోన్ ద్వారా కలపడానికి ఉద్దేశించిన భారీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం చేపట్టినదని రవాణా కమ్యూనికేషన్ల ఉపమంత్రి శ్రీ బి. సి. భగవతి వెల్లడించారు.

నిన్న ఇక్కడ విలేఖరుల గోష్ఠిలో మాట్లాడుతూ శ్రీ భగవతి ఒక్క నేఫాలోనే అన్ని ముఖ్య ప్రదేశాలను దేశంలోని ఇతర ప్రాంతాలతో కలుపుతూ 25 రేడియో టెలిఫోన్ కనెక్షన్లు ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. ఈ పని ఇంకా జరుగుతున్న దన్నారు.

అలాగే మిజో కుండలలోని లుంగ్‌లెను సిల్చార్‌తో కలిపే రేడియో టెలిఫోన్ వచ్చే సంవత్సరానికి పని ప్రారంభిస్తుందని ఆయన తెలిపారు.

అమెరికా మాజీ అధ్యక్షుడు హూవర్ తీవ్ర పరిస్థితి

న్యూయార్క్, జూన్ 16

అమెరికా మాజీ అధ్యక్షుడు హెర్బార్ట్ హూవర్ ఆరోగ్య పరిస్థితి తీవ్రంగానే ఉన్నదని డాక్టర్లు నేడు ప్రకటించారు.

సంపదనిచ్చే సంకర మొక్కజొన్న

మన ఆంధ్రప్రదేశ్‌లో మొక్కజొన్న దాదాపు నాలుగు లక్షల, ఆరవై ఏడు ఎకరాలలో సాగు చేయబడుతుంది. అయితే పునాస (ఖరీఫ్) కాలంలోనే ఎక్కువగా అంటే దాదాపు నాలుగు లక్షల ఎకరాలలో వర్షాధారముననే మొక్కజొన్న పండించ బడుతోంది. ఇక (రబి) పైరుకాలంలో 67,000 ఎకరాలలో ముఖ్యంగా మూడు నాలుగు సార్లు నీరు పారిచి పండించబడుతోంది.

ఇంతవరకు సరియైన అభివృద్ధి చేసిన మొక్క జొన్న వంగడాలు రైతుల కందించబడలేదు. గత నాలుగయిదేండ్ల నుండి సంకర (హైబ్రిడ్) మొక్కజొన్న అనే రకం చాల ప్రచారంలోకి వచ్చింది. రాక్ ఫెల్లర్ ఫౌండేషనువారి సహాయ సహకారములతో 1957 సంవత్సరం నుండి మనదేశంలో మొక్కజొన్న పండించే ప్రాంతాలలో ఆయా పరిస్థితుల కనువైన సంకరమొక్కజొన్న రకాలను సృష్టించడానికిగాను భారత వ్యవసాయ పరిశోధనా పరిషత్తు ఎంతో కృషి చేసింది ఆ కృషి ఫలితమే నేడు మొక్కజొన్న పండించే రైతులకు "గంగా-1" "గంగా-101", రంజీత్ దక్కను-అను నాలుగు ఉత్తమ సంకరజాతి మొక్కజొన్న రకాలు లభించాయి. ఈనాలుగింటిలో దక్కను సంకర మొక్కజొన్న రకం, రాజధానీ నగరం హైదరాబాదుకు ప్రక్కనే అంబరుపేట అనే చోట ఏర్పాటు చేయబడిన బీజోత్పత్తి క్షేత్రంలో సృష్టించబడింది.

మామూలుగా పైరుచేసే దేశవాళీ మొక్కజొన్న రకాలకు బదులు మన రైతులిపుడు సంకర మొక్కజొన్న "దక్కను" రకాన్నే పండించాల్సి వుంటుంది, "ఇన్నాళ్ళ నుండి పండిస్తూ వచ్చిన మన దేశవాళీ రకాలను వదిలి పెట్టి ఈ రోజున ఈ రకాన్నే ఎందుకు పండించాలి?" అని మన రైతులడగ వచ్చు, సంకర మొక్కజొన్నలనే ఎందుకు పండించాలో ఈ క్రింది విషయాన్ని చదివితే తెలియవస్తుంది.

దుక్కల్లాంటి సంకర మొక్క జొన్న కండెలను చూచి మురిసి పోతున్న ముద్దులొలికే బాలిక



ఒక్కొక్క కండెనుండి తీసిన గింజలు దేశవాళీ రకంకంటే దక్కను సంకర మొక్క జొన్న ఎంత ఎక్కువ దిగుబడినిస్తుందో తెలుసుకోవచ్చు.

ఎక్కువ దిగుబడి

ఏ కొత్త రకమైనా అధికంగా దిగుబడినిస్తేనేగాని ఆ రకాన్ని మన రైతులు పండించరు 1961 పునాస కాలంలో భారత దేశమంతటా దాదాపు 37 చోట్ల ప్రయోగాత్మకంగా యీ సంకర మొక్కజొన్న రకాలను పండించి చూడగా దేశవాళీ రకాలకంటే సంకర మొక్క జొన్నరకాలు దాదాపు రెట్టింపు దిగుబడి నిచ్చాయి. దేశవాళీ రకాల సరాసరిని ఎకరాకు 674 పౌనులు మాత్రమే దిగుబడినియగా సంకరమొక్కజొన్న దీనికి రెట్టింపు దిగుబడినిస్తోంది కొన్నిచోట్ల రెండున్నర, మూడు రెట్ల ఆదాయం కూడా లభించింది అంతే కాదు ఎరువులు వేసి, నీరుపెట్టి తదితర దోహదాలు సరిగా కల్పించినా మామూలు రకాలయితే అదామాపాసు దిగుబడి నీయలేవు కాని "గొల్లెకు తోక బెత్తెడే" అన్నట్లుగా దిగుబడివిషయంలో వ్యవహరిస్తాయి ఇక సుంకర మొక్కజొన్న విషయంలో అలాకాదు. "చేసుకున్న వారికి చేసుకున్నంత" అన్నట్లు ఎంత దోహదం చేస్తే అంత ఎక్కువగా అధామాపాసు దిగుబడుల నిస్తున్నాయి మరి మన రైతుల కంత కంటే కావల సిందేముంది?

ఇతర సుగుణాలు

ఒక్క దిగుబడి విషయంలోనేగాక సంకర మొక్కజొన్న అనేక ఇతర విధాల సాటిలేని మేటిరకమనిపించు కుంటున్నది. ఆ సుగుణాలేవంటే.

1. సంకర మొక్కజొన్న 60 నుండి 65 రోజులలోనే పూతకు వస్తుంది 100 నుండి 110 రోజులలో కోతకు వస్తుంది అంటే దేశవాళీరకాల కంటే ముందుగానే కోతకు వస్తుంది.

2 ఈ సంకరమొక్క జొన్నకండెల నిండా 14 నుండి 18 వరుసలలో గింజలు నిండుగా చివరి వరకూ వట్టివుంటాయి అంతే గాకుండా కండెలు 8 నుండి 9 అంగుళాల పొడవున వుంటాయి.

3 కండెలపైన రేకులు 14 నుండి 26 వరకూ ఒత్తుగా కప్పబడి యుండుటచే పక్షులుగాని యీ కండెల రేగా కొట్టి నాశనం చేయలేవు

4. పరిపైన సాగుపద్ధతుల నవలంభించినపుడెకరాకు దాదాపు 4000 పౌనులవరకూ దిగుబడి నిస్తుంది

5 ఈ సంకర మొక్కజొన్న ఎంత పెరిగినా పడిపోదు.

6. దేశవాళీ రకం కంటే ఈ "దక్కను"సంకర మొక్కజొన్న ఆకుమచ్చ తెగులును, కాండం తొలిచే పురుగునూ బాగా తట్టుకుంటుంది.

(7) ఈదక్కనురకం పునాస కాలంలోనూ, పైరుకాలంలోనూ పండించ డానికి అనువుగానుంది.

(8) ఒక ఆంధ్రప్రదేశ్‌లోనేకాకుండా దక్షిణాది రాష్ట్రాలన్నిటిలోనూ, ఈ దక్కను సంకరమొక్కజొన్న చక్కగా పైరవుతుంది.

చితనపు ఖరీదెక్కువే-కాని ఫలితం అంతకంటే ఎక్కువే

దేశవాళీ మొక్కజొన్న విత్తనాల ఖరీదు ఎక్కువే అయినప్పటికి అంతకంటే ఎక్కువ ఫలితం రైతు పొంద వచ్చు దేశవాళీ మొక్కజొన్న విత్తనాలఖరీదు పౌను 15 నయాపైసాలేకాగా,దక్కను సంకరమొక్కజొన్న విత్తనాల ఖరీదు పౌను 75 నయాపైసాలున్నది అంటే ఎకరాకు సుమారు ఆరు రూపాయలెక్కువగా విత్తనాలకోసం ఖర్చుపెట్టగా ఎకరాకు దాదాపు 90 రూపాయలనుండి 140 రూపాయలవరకూ ఆదాయం ఎక్కువగా లభిస్తోంది అందుకనే ధర ఎక్కువైనప్పటి రైతులీ విత్తనాలనే ఎన్నుకుంటున్నారు. గత పైరుకాలంలో తెలంగాణా జిల్లాలో ముఖ్యంగా కరీంనగరు జిల్లాలో సంకర మొక్కజొన్న విత్తనాలెక్కువగా వుత్పత్తి చేయబడ్డాయి. ఉత్పత్తి చేయబడిన దాదాపు రెండులక్షల కిలోగ్రాముల విత్తనాలవుసే అమ్ముడు పోతున్నాయి ఈ విత్తనాలను "నేషనల్ సీడ్ కార్పొరేషన్" వారు తీసుకొని రైతులకమ్ముతున్నారు సంకర మొక్కజొన్న విత్తనాలను ఏడేటి కాపడు క్రొత్తవాటిని వీజోత్పత్తి క్షేత్రంనుండి విధిగా తెప్పించుకోవాల్సి వుంటుంది.

ఎనిమిది సూత్రాలు

సంకర మొక్కజొన్నను పైరుచేసే టపుడు ప్రతిరైతు ఈ క్రింద సూచించిన ఎనిమిది సూత్రాలను తూచ తప్పకుండా. అమలు పరిచిన నిజంగా సంకర మొక్కజొన్న సంపదనే తెస్తుంది,

1. లోతుగా పొలందున్నాలి అంటే 6 నుండి 8 అంగుళాల లోతున దున్ని పొలాన్ని చక్కటి మళ్ళుగా తయారు చేయాలి

2. కంపోస్టుఎరువును విధిగా పొలానికి వేయాలి.

3 విత్తనాలను వరుసలలోనే విత్తాలి ఆయా ప్రాంత పరిస్థితుల కనుగుణ్యంగా 24:30 లేక 36 అంగుళాల ఎడంగా వరుసలలో విత్తుట మంచిది అంటే కనీసం ఎకరాలో 20,000 మొక్కలుం డాలి

4. విత్తనాలను మరీలోతుగా వడేటట్లు విత్తరాదు ఒకటినుండి రెండంగుళాల లోతున పడేటట్లు చూడాలి.

5. అవసరమైనంత మేర రసాయనిక పులుపెరువులను వాడాలి.

ఎకరాకు 100 పౌనులు సుమారు(150 కిలో గ్రాముల)నత్రజని నందించే అమ్మోనియం సల్ఫేటు, 80 కి గ్రా భాస్వరామ్లమునిచ్చే సూపరు ఫాస్ఫేటు. 15 కి. గ్రాల పొటాష్‌నిచ్చే పొటాషు ఎరువును వేయవలసి వుంటుంది అయితే సూపరు ఫాస్ఫేటును పొటాషు సూదున్నకంలోనే పూర్తిగా వేయాల్సి వుంటుంది. అమ్మోనియం సల్ఫేటును మాత్రం దఫాలవారీగా వేయాల్సి వుంటుంది.

మొదటి మోతాదు ఎకరాకు 5 కి గ్రా, లనత్రజనినిచ్చే అమ్మోనియం సల్ఫేటు (75 కి. గ్రా.) సుదున్నకంలోనే విత్తనాలుపడే చోటుకు ఐక అంగుళం దిగువగానూ రెండంగుళాలు ఎడంగా ప్రక్కగానూ పడేటట్లుగా వేయాలి పైరు పెరుగుదల కాలంలో 30 కి గ్రా, నత్రజనినీ, మరల పైరు పూతమీద నున్నపుడు 15 కి. గ్రా. నత్రజనినీ అందించేటట్లుగా అమ్మోనియం సల్ఫేటు వేయాలి.

6 కలుపు మొక్కలు పెరగకుండా ఎప్పటికప్పుడు వీరివేయాలి.

7 అవసరమైనన్ని సార్లు తడిపెట్టుటయేగాక, అనవసరంగా పొలాలలో నిలబడిపోయిన నీటిని బయటకు పంపే ఏర్పాటు చేయాలి

8 చీడ పురుగుల నుండి తెగుళ్ళ నుండి పైరును కాపాడాలి.

ఈ విధంగా మొక్కజొన్న పైరును పండించినపుడు ఆ రైతుకేగాదు దేశానికంతటికీ సంకర మొక్కజొన్న సంపదని స్తుంది. ఎందుకంటే మన ఆంధ్రప్రదేశ్‌లో నిర్దేశించిన లక్ష ఆరువేల ఎకరాల మేరనే సంకర మొక్కజొన్నను ఈ సంవత్సరం పండించినప్పుడు దాదాపు 48 200 టన్నుల అదనపు మొక్కజొన్నలు లభిస్తాయి. అంటే మన రైతులకు అదనంగా దాదాపు ఒక కోటి డెబ్బది అయిదు లక్షల రూపాయలు ఆదాయం ఈ ఒక్క సంవత్సరంలోనే లభిస్తుంది.

జార్జిటౌన్ సమీపంగా రెండు భవనాల ప్రేల్చివేత

జార్జిటౌన్ జూన్ 15 (పి.టి.ఐ.)

బ్రిటిష్ గయానాలో 56 రోజులుగా కొనసాగుతున్న సాధారణ సమ్మె సత్వర పరిష్కారానికి కనుచూపుమేరలో ఎట్టి సూచనలు లేకుండగా ఇక్కడ 19 మైళ్ళ దూరంలోని గ్రామంలో ఒక మసీదును పాఠశాలను విద్రోహకులు గురువారం రాత్రి ప్రేల్చివేశారు.

ముస్లిం మత గురువు గృహాన్ని తగులబెట్టడం కూడా జరిగింది ప్రేలుడు ధ్వనులు తొమ్మిదిమైళ్ళ దూరం వరకు వినబడ్డాయి.

జార్జిటౌన్‌లో పోలీసు గస్తీదళాలకు ప్రధాన కార్యాలయంతో సంబంధం లేకుండా చేసే నిమిత్తం టెలిఫోను తీగలను కోసివేశారు నగరంలో లూటీ చేస్తున్న గుంపుపై పోలీసులు కాల్పులు సాగించిన సందర్భంలో ఒక వ్యక్తి గాయపడ్డాడు.

ప్రధాని డాక్టర్ చెడ్డి జగన్ గృహాన్ని పోలీసులు కాపలా కాస్తున్నారు. నగరంలో సైనికులు గస్తీ తిరుగుతున్నారు.

"లావోస్ పరిస్థితి విషమించే సూచనలేదు"

నేపాల్ మంత్రి పరికటన

హాంకాంగ్, జూన్ 15 (రాయిటర్) లావోస్‌లో పరిస్థితి తీవ్రరూపం ధరించే సూచన లేదని నేపాల్ మంత్రి శ్రీ కైసీర్ బహదూర్ గత రాత్రి ఇక్కడ అన్నారు.

ప్రణాళికా రచనలో శిక్షణా సంస్థ

త్వరలో బాంకాక్‌లో ఏర్పాటు

బాంకాక్, జూన్ 15 (రాయిటర్)

ఆర్థికాభివృద్ధికై జాతీయ ప్రణాళికను రూపొందించి అమల పరచడంలో ఆసియా రాజ్యాల ప్రభుత్వాధికారులకు శిక్షణనిచ్చేనిమిత్తం ఇక్కడ ఒకప్రాంతీయ శిక్షణ పరిశోధక సంస్థను నెలకొల్పనున్నారు.

ఆసియా దూర ప్రాచ్య సమితి ఆర్థిక సంఘం కృషికై ఈ సంస్థ హెడ్ క్వార్టర్లను చులాలాంగ్ కార్న్ యోనివర్శిటీలో ఉంటుంది. వచ్చే సంవత్సరారంభం నుంచి ఈ కోర్సు వాదులు కావచ్చని భావిస్తున్నారు.

రక్షణ సన్నాహాలకు తోడ్పడటంలో లోపం చేయలేదు: శ్రీ సంజీవయ్యకు శ్రీ డాంగే సమాధానం

హైదరాబాదు, జూన్ 15 (పి. టి. ఐ)

ప్రభుత్వం ఇటీవల విధించిన పన్నులు లెవీలు, సర్ ఛార్జీలను వ్యతిరేకించటానికి అసలే అంతంతమాత్రంగా ఉన్న అల్ప జీవన ప్రమాణాలు మరింత అడుగంటిస్తున్న ధరల పెరుగుదలను ప్రతిఘటించటానికి ప్రజలను సంఘటిత పరచేందుకు తన పార్టీ నిశ్చయించిందని భారత కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎ. డాంగే నేడిక్కడ అన్నారు.

నిర్బంధ పొదుపు పథకం ఈ విధింపులన్నిటిలోకీ మరింత క్లేశాన్ని కలిగించే విషయం అని కూడా శ్రీ డాంగే అన్నారు

దేశం అభివృద్ధికి, రక్షణకు అవేక్ష్యాగాలను చేయటానికి ప్రజానీకం సిద్ధంగానే ఉన్నట్టు కమ్యూనిస్టులు అభిప్రాయపడుతున్నట్టు ఆయన పేర్కొన్నారు. అయితే దేశం అభివృద్ధి, రక్షణ అవసరాలకు సామాన్య పౌరుడిపై పన్నుల భారాన్ని విధించటం అవసరం ఎందుకంటే బ్యాంకులను, చమురు పరిశ్రమ, ఎగుమతి – దిగుమతి వాణిజ్యాలను జాతీయీకరణం చేయటం ద్వారా ఈ ప్రయోజనాలకు తగిన ఆర్థిక వనరులను పెంపుచేయవచ్చునని తమ పార్టీ భావిస్తున్నట్టు శ్రీ డాంగే నుడివారు.

రక్షణ ప్రయత్నాలు, ఉత్పత్తి విషయంలో కమ్యూనిస్టుపార్టీ, కార్మికులు కూడా తమ విధులను సక్రమంగా నిర్వర్తిస్తున్నారు. నిజానికి కార్మికులు, వేతనాలు తీసుకోకుండా అదివారాలు కూడా పనిచేసి రక్షణ యత్నాలకు చెప్పుకోదగ్గంత దోహదం చేస్తున్నారు.

ఈ విషయంలో ఏ. ఐ. టి. యు. సి ప్రధానపాత్ర వహిస్తున్నది.

ప్రజల పై క్రొత్తగావిధించిన పన్నులు దేశరక్షణ అభివృద్ధి నిధులకు ఇచ్చే విరాళాలకన్న ఎక్కువగాలభిస్తున్నాయి కాబట్టి, రాజ్యాంగరీతిలో ఒక ప్రతిఘటన అంటే ఈ పన్నులకు వ్యతిరేకంగా పార్లమెంట్‌కు ఆవేదన తెలియజేసి రక్షణ అభివృద్ధి అవసరాలకు అవసరమైన ఆర్థికవనరులకు దోహదం చేసే జాతీయీకరణ విధానాన్ని అమలు జరపాలని అభ్యర్థించటానికి తమ పార్టీ నిశ్చయించిందని కూడా శ్రీ డాంగే తెలియజేశారు.

అధికపన్నులుమిన్నంటుతున్నఈధరలు వీటికి వ్యతిరేకతను తెలియజేస్తూ పదిలక్షలమంది సంతకాలతో ఒక విజ్ఞప్తిని పార్లమెంటుకు సమర్పించాలని కమ్యూనిస్టు పార్టీ సంకల్పించినట్టు శ్రీ డాంగే వెల్లడించారు.

పార్లమెంట్ సభ్యులను కలుసుకుని ఈ విజ్ఞాపన పత్రాన్ని సమర్పించటానికి ఒక లక్షమంది ప్రజలను సంఘటిత పరచాలని కూడా సంకల్పించటం జరిగింది.

పన్నులను వ్యతిరేకించటం ద్వారా కమ్యూనిస్టుపార్టీ సభ్యులు రక్షణ యత్నాలను ఆటంక పరుస్తున్నారన్న ఆరోపణను ఆయన ఖండించారు

కార్మికులకు సంబంధించినంత వరకు అత్యవసర పరిస్థితి అంతగా ఉండదు. అని శ్రీ డాంగే చేసిన అభిభాషణపై ఆదివారాలలో ఉచితంగా పనిచేయవద్దని కార్మికులకు ఏ. ఐ. టి. యు. సి చేసిన హితవుపై కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య దేసిన విమర్శను ప్రస్తావిస్తూ ఎంతమంది పార్లమెంట్ సభ్యులు కార్మికులను రక్షణనిధికై తమ జీతాలలో ఒక్కరోజు వేతనాన్ని ఇవ్వమని అడిగారో గుర్తించారా అని తాను శ్రీ సంజీవయ్యను అడగగలనని చెప్పారు

"మేము రక్షణ ప్రయత్నాలనేమీ ఆటంకపరచుటలేదు మీదుమిక్కిలి ఈ ప్రయత్నాలలో ప్రభుత్వానికి దోహదం చేస్తున్నాము" అని శ్రీ డాంగే అన్నారు.

దేశంలో పంచదార పంపకానికి అవరోధం కలిగిస్తూ, చక్కెర ఎద్దడిని కలిగించి, ప్రజలలో అసంతృప్తికి కారకులైన వారెవరో తెలిసి కూడా ప్రభుత్వం వారిని ఎందుకు అరెస్టు చేయటంలేదు అని శ్రీ డాంగే అడిగారు. వర్తకులు, దేశంలో పంచదార కరువును కలిగించారని బొంబాయి ఆహారమంత్రి బహిరంగంగానే అంగీకరించారని కూడా ఆయన ఈ సందర్భంలో పేర్కొన్నారు

ధనవంతుల పన్ను ఎగవేతలను తగ్గించి, ధనిక ప్రజలు చెల్లించవలసిన పన్ను బకాయిలను వసూలు చేయటం ద్వారా దేశరక్షణ అభివృద్ధి కార్యక్రమాలకు చాలా సులభంగా నిధులు సేకరించ వీలవుతుందని శ్రీ డాంగే తెలియ పరచారు.

పేద ప్రజలు రక్షణనిధికి విరాళంగా ఇచ్చినంతగా ధనవంతులు ఇవ్వలేదని కూడా ఆయన అన్నారు

నిర్బంధ పొదుపు పథకం క్రిందఉద్యోగులనుండి సొమ్ము సేకరణయత్నాలను ప్రభుత్వం ఇంకా కొనసాగించినట్లయితే ఏ. ఐ టి యు. సి బొంబాయిలో ఒక రోజు సమ్మె జరపటానికి నిశ్చయించిందని శ్రీ డాంగే ప్రకటించారు. ఈ సందర్భంలో తిరిగిన ఒక ప్రశ్నకు సమాధానంగా నిర్బంధ పొదుపు పథకం ద్వారా బొంబాయిలోని కార్మికులే ప్రధానంగా దెబ్బతింటున్నందున ఈ సమ్మె జరపటానికి బొంబాయి నగరాన్ని ఎన్నుకున్నట్టు ఆయన వివరించారు.

యూనివర్సిటీ విద్యార్థులకు చౌకగా పాఠ్య గ్రంథాలు

అంతర్జాతీయ సంస్థ ఏర్పాటు

న్యూఢిల్లీ, జూన్ 15

అమెరికాలో పాఠ్యగ్రంథాలను అధికంగా ప్రచురించే ప్రెండిస్ హాల్ (ఇది యిటీవల భారత దేశంలో గూడా రిజిస్టరు చేయబడింది) విలియం డిమేలాయ్ రచించిన సెల్యులార్ ఫిజియోలజీ అండ్ బయోకెమిస్ట్రీ అన్నవుస్తకం యొక్క పునర్ముద్రణ ప్రతినొకదాన్ని యివాళ్ళ యిక్కడ కేంద్ర విద్యామంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ ప్రేంకృపాల్‌రు బహూకరించింది ప్రెండిస్ హాల్ ఇంటర్నేషనల్ (న్యూఢిల్లీ) అధ్యక్షుడు శ్రీ లియో ఆల్బర్ట్ యిటీవల న్యూఢిల్లీకి వచ్చినందున ఆయన ఈ ప్రతిని బహూకరించాడు.

మోడరన్ బయోలజీ గ్రంథాలు మొత్తం 11 భారత దేశంలో తిరిగి ముద్రింపబడుతున్నాయి. ప్రస్తుతం బహూకరించబడిన ఈ గ్రంథం ఆ పుస్తకాలలో ఒకటి. ప్రమాణ పూర్వక గ్రంథాల ప్రచురణకు సంబంధించిన భారతదేశం, అమెరికా సమిష్టి కార్యక్రమం క్రింద ఈ గ్రంథాలు ప్రచురించబడుతున్నాయి ఈ కార్యక్రమం ఫలితంగా భారత దేశంలో ఆ పుస్తకాల చిల్లర ధరల అమెరికాలో వాటిధరలో నాల్గవవంతుకు తగ్గిపోటానికి వీలైంది.

భారతీయ విశ్వవిద్యాలయాల విద్యార్థులకు పాఠ్యగ్రంథాలను సరియైన ధరలకు, సామాన్యంగా వాటి అసలు ధరలో కనీసం మూడవ వంతు ధరకు అందజేయటమే పాఠ్యగ్రంథాలను పునర్ముద్రణ కార్యక్రమం ఉద్దేశమైవుంది. ఈ కార్యక్రమం కింద పునర్ముద్రితమైన పాఠ్యగ్రంథాలలో "సెల్యులార్ ఫిజియోలజీ అండ్ బయోకెమిస్ట్రీ" పుస్తకం యిరవై ఒకటోది.

భారతదేశంలో అమెరికా గోధుమను అమ్మటం వలన సమకూడిన డబ్బునుండి ఈ కార్యక్రమానికి ధనం సమకూర్చబడుతున్నది

సోవియట్ ప్రెసిడెంట్ బ్రెజ్నేవ్ ఆఫ్ఘనిస్తాన్ పర్యటన

మాస్కో, జూన్ 15 (యు ఎస్ ఐ)

సోవియెట్ ప్రెసిడెంట్ బ్రెజ్నేవ్ వచ్చే అక్టోబర్ 19వ తేదీ ఆఫ్ఘనిస్తాన్‌లో అధికార పర్యటన జరుపుతారని టాస్ వార్తా సంస్థ నిన్న ప్రకటించింది.

చక్కెర ఉత్పత్తి, పంపిణీ విధానంలో మార్పుల ఆవశ్యకత

మన దేశంలో చక్కెర వ్యవహారాలు ఇటీవల పెద్దదుమారం లేవదీశాయి ఈ విషయంలో ప్రభుత్వంపై జరిగిన తీవ్రమైన విమర్శ మూలంగా పంచదార మాధుర్యం కోల్పోయింది. ఇది అసందర్భంగా కనిపించవచ్చు. ఐనప్పటికి,వాస్తవాన్ని కాదనలేము. చేదు పదార్థాల మోతాదే, చక్కెరతో చేసిన పదార్థాలనూ ఈనాడు తక్కువగా వాడుకుంటున్నారు. ఈయేడు మొదట్లో లభించే ధరకంటె యీ వాడు ఒక కిలో పంచదారకి, 10–15 నయాపైసలు ఎక్కువ వెచ్చించ వలసి వస్తోంది. పంచదారకి మనం ఖర్చు చేసే ప్రతీ రూపాయలోమూ 40 నయాపైసలు చెఱకు పండించే రైతుకి, 30 నయాపైసలు వరకూ, వేర్వేరుమంకాల రూపేణా ప్రభుత్వానికి 10 నయాపైసలు పంచదార ఉత్పత్తి ఖర్చులకి, 2 నయాపైసలు అవని లాభానికి. ఇంక మిగతా పద్దెనిమిది నయాపైసలు కార్మికునికి టోకు వ్యాపారస్తునికి, చిల్లర వ్యాపారస్తునికి లభిస్తుంటాయి.

1951–52వ సంవత్సరంలో మన దేశంలో పంచదార ఉత్పత్తి 1,58,000 టన్నులయితే, 1962–63 సంవత్సరానికి చక్కెర ఉత్పత్తి 20 రెట్లు అంటే 30 లక్షల టన్నులకి పెరిగింది. ఈ 30 ఏండ్ల లోనూ చక్కెర ఫ్యాక్టరీలు ఆరురెట్లు పెరిగాయి అంటే 1951–52 సంవత్సరంలో 31 ఫ్యాక్టరీలు ఉంటే 1962–63 నాటికి నాటికి అవి 179 అయింది. చక్కెర పరిశ్రమలో ఈనాడు 1.05 000 మంది కార్మికులు పనిచేస్తున్నారు. ఈ మిల్లులో పెట్టుబడి 102 కోట్ల రూపాయలు. చక్కెర పరిశ్రమ ఇంతగా అభివృద్ధి చెంది ఉత్పత్తి 20 రెట్లు పెరిగినప్పటికి చక్కెర చిల్లర ధర యీ 30 ఏండ్ల లోనూ ఆరు రెట్లు పెరిగింది

1952 వ సంవత్సరంలో చక్కెర పరిశ్రమకి రక్షణ కల్పించ బడింది. ఐతే 1950 వ సంవత్సరంలో యీ సదుపాయం ఉపసంహరించి వేశారు. విదేశస్తుల పోటికి స్వదేశీపరిశ్రమ తట్టుకుని నిలబడగలిగినంతగా అభివృద్ధి చెందినదని కాదు, ఈ రక్షణ ఉపసంహరించినది. ఈ సదుపాయం ఉన్న 18 ఏండ్ల లోనూ ఈ పరిశ్రమతో సంబంధంగల రైతులూ పారిశ్రామికులూ ప్రభుత్వం ఈ మూడు వర్గాలలోనూ కూడా అభ్యుదయం సాధించాలనే ఆకాంక్ష సన్నగిల్లి ఔదాసీన్య ప్రవృత్తులోందన్న కారణం వల్లనే ఆ చర్య తీసుకోవడం జరిగింది ఈ పరిశ్రమాభివృద్ధికి మూల కారకులయిన యీ మూడు వర్గాలవారు కూడా పారిశ్రామిక పాటవం పెంపొందించి ఉత్పత్తి ఖర్చులు తగ్గించడానికి తగిన చర్యలు తీసుకోలేక పోయారు.

ఎగుమతులు

ఈ యేడు పంచదార ఎగుమతి ఐదు లక్షల టన్నులవరకూ పెరుగుతుందని అంచనా.

నిరుడుచక్కెర ఎగుమతివల్ల 25కోట్ల రూపాయలవరకూ ఆదాయం వచ్చింది. ఆ క్రిందటేడు లభించిన ఆదాయానికిది రెట్టింపు కానున్న 30 ఏండ్లలోనూ ఎగుమతిచేసే సమయంలో ఎక్కువభాగం ముడి పంచదారే.

పంచదార పరిశ్రమకి, వ్యవసాయానికి దగ్గర సంబంధం ఉన్నసంగతి విస్మరించడానికి వీలులేదు. వ్యవసాయ రంగంలో ఒడుదుడుకుల ప్రభావం చక్కెర పరిశ్రమపై కూడా ప్రసరిస్తూ ఉంటుంది. గత శతాబ్దంలో ఈ పరిశ్రమలో ఎదుర్కొనవలసి వచ్చిన సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం కాలానుగుణ్యంగా, దగ్గర దారులు తొక్కుతూ వచ్చింది, ఇందువల్ల శాస్త్రీయ ఉపశమనం కలిగించటానికి వీలయిందే తప్ప, ఈ పరిశ్రమ సర్వతోముఖంగా అభివృద్ధి చెందడానికి దోహదం చేయలేదు. "చక్కెర పరిశ్రమలో కనిపించే లోపాలకి కారణం దూరాలోచనతో కూడిన, విధానం లేకపోవడమే" నని, కేంద్రప్రభుత్వ, ఆహారశాఖ కార్యదర్శి శ్రీ వి. శంకర్ చక్కెర పారిశ్రామికాభివృద్ధి మండలి సమావేశంలో దేనిన హేచ్చరిక ఎంతో సమయోచితంగా ఉంది.

కొన్ని దృష్టాంతాలు గమనించినట్లయితే ఈ విషయం మరింత సుస్పష్టమవుతుంది. ఉత్పత్తి మందగించి వాడకం ఎక్కువ అవుతూండడంవల్ల ప్రభుత్వం 1958 వ సంవత్సరం జూలై నెలలో కంట్రోలు విధించింది. ఐతే ఈ కంట్రోళ్లు మూలంగా ఉత్పత్తి మందగించి ధోరణి మరీ ఎక్కువ కావడంలో ఉత్పత్తిని అధికంచేసే. ఉద్దేశ్యంతో 1959–60 వ సంవత్సరంలో ప్రభుత్వం అటు చెఱకు రైతులకీ, ఇటు పారిశ్రామికులకి కూడా తగిన ప్రోత్సాహం ఇచ్చే పథకం ఒకటి ప్రవేశ పెట్టింది.

దీని పలితంగా 1961–62 వ సంవత్సరంలో పంచదార ఉత్పత్తి బాగా పెరిగింది. అంతవరకూ ఉన్న పంచదార ఎద్దడిపోయి అధికోత్పత్తివల్ల ఉన్నన్న మయ్యే సమస్యలు ఎదురయ్యాయి. దీనితో లోగడ మంజూరుచేసిన ప్రోత్సాహక పథకాల్యాలనురద్దుచేశారు ప్రతిహారా ఉత్పత్తి పదిశాతమైనా తగ్గించాలనే ఆంక్ష విధించారు. ఈ చర్యవల్ల పంచదార సప్లయ్ అయితే తగ్గింది కాని దేశంలో అమలుజరుగుచున్న అభివృద్ధి కార్యక్రమాల ఫలితంగా ప్రజల ఆదాయం పెరగడం వల్ల పంచదార వాడకం కూడా నానాటికి అధికం అవుతూ వచ్చింది. 1960–61 వ సంవత్సరంలో 20.65 లక్షల టన్నులు వినియోగం ఐతే 1961–62 వ సంవత్సరంలో పంచదార వాడకం 25.21 లక్షల టన్నులకి పెరిగింది.

చెఱకు ఉత్పత్తిదారులకీ, చక్కెర పారిశ్రామికులకి ప్రోత్సాహకచర్యలు తీసుకున్న 1959–60 వ సంవత్సరాలలో వ్యవసాయరంగం కూడా బాగా ఉచ్చస్థితిలో ఉంది. ఈ ప్రోత్సాహకచర్యలు ఉత్పత్తి అధికం చేయడానికి దోహదం లేసి, చివరకు అధికోత్పత్తివల్ల ప్రతిష్టంభనకు దారితీశాయి. 1961–62 వ సంవత్సరంలో ఉత్పత్తి దిగజారడం మొదలు పెట్టింది. మరో రెండు, మూడేళ్ళు పోయి ఈధోరణి కొనసాగవచ్చు.

కంట్రోళ్లు

బెల్లం, ఖండసారి చక్కెర మొదలయినవి తయారుచేయడానికై చెఱకు గడకి గిరాకీ ఎక్కువ కావడంతో అసలే చాలీచాలకుండా ఉన్న చెఱకు సప్లయ్ పరిస్థితి మరి విషమించింది ఇప్పుడు ప్రభుత్వ దేశరక్షణ నిబంధనలమేరకు పంచదార కంట్రోలు ఉత్తరువును జారీ చేసి ధరనూ, పంపక విధానాన్నీ కంట్రోలు చేస్తున్నది. పంచదారను నిర్లక్ష్యమైన పరిమాణానికి లోబడి విడుదల చేసేందుకై లోగడ అనుసరించినవిధానం మోతాదే ఇప్పుడు విధించిన యీ నిర్బంధాలు కూడా నిష్ప్రయోజనమే అవుతవేమో ఎవరు చెప్పగలరు? వ్యవసాయ ఉత్పత్తులలో మాంద్యం యీ యేడూ, వచ్చేయేడూ కూడా కొనసాగేపక్షంలో చెఱకు ఉత్పత్తి తగ్గి పంచదార ఉత్పత్తి కూడా పడిపోవచ్చు.

ప్రతి రాష్ట్రానికి కోటాలు నిర్ణయించి ఫ్యాక్టరీ దగ్గర విడుదలయ్యే పంచదార ధరలు నియమించడం వల్ల కలిగిన ఫలితం ఏమిటి? పంచదార కంట్రోలు ఉత్తరువు విధించిన వెంటనే 20 లక్షల టన్నుల పంచదార విడుదల చేసినప్పటికి పంచదారఅంతా దొంగదాటు వ్యాపారంలోకి పోయినట్టు తెలుస్తున్నది. పంచదార ధర విపరీతంగా పెరిగి పోయింది. పంజాబులో నిర్ణీతమైన రేటు కిలో రు. 1–28 వ. పైపలై కేగొన్నిచోట్ల కిలో రు.1–65 పైసల చొప్పున కూడా అమ్ముడు పోతుంది మనంభయపడేబ్లాక్ మార్కెట్ మళ్ళీ తలెత్తింది.

ఉత్పత్తి ఖర్చు పెరుగుదల

పంచదార ఉత్పత్తి ఖర్చులు విపరీతంగా పెరిగి పోవడానికి కారణాలు తెలుసుకోవాలంటే వివిధ దేశాలలోనూ చెఱకు ఉత్పత్తి, దానిలో పంచదార ఉత్పత్తికి ఎరిత లభిస్తున్నదీ తెలియ జేసే యీ క్రింది పట్టికను పరిశీలించేదం అవసరం.

దేశం	ఎకరాకు చెఱకు ఉత్పత్తి టన్నులలో	పంచదార ఉత్పత్తి లభించే చెఱకు శాతం
ఆస్ట్రేలియా	21.34	14.33
క్యూబా	17.12	13.25
హవాయ్	85.91	10.46
భారతదేశం	14.83	9.74
జావా	86.05	11.44
మారిషస్	16,93	12,17
పుర్టోరికో	24.11	12.33

ఎకరాకూ చెఱకు దిగుబడి చూసినా ఉత్పత్తి అయిన చెఱకులో పంచదార ఉత్పత్తికి లభించే సరుకు శాతాన్ని చూసుకున్నా కూడా ప్రపంచంలో చెఱకు ఉత్పత్తి చేసే దేశాలు అన్నింటిలోనూ భారతదేశం వెనకబడి ఉంది. ఉత్పత్తి ఖర్చులు తగ్గాలంటే రెండూ కూడా పెరిగేట్టు చూడాలి. పంచదార దిగుబడి తక్

బ్యాంకుల జాతీయ కరణ తక్షణావశ్యకత

పోరాటం ద్వారానే చైనాతో వివాద పరిష్కారం

జనసంఘం తీర్మానం

అలహాబాదు, జూన్ 15 (పి టి ఐ)

అఖిల భారత జనసంఘ కార్యనిర్వాహక సంఘం, భారత— చైనా సరిహద్దు విషయంపై నిన్న ఇక్కడ ఒక తీర్మానం ఆమోదించింది. పత్రికలకు కూడా విడుదల చేసిన ఆ తీర్మానంలో "చైనీయులు ఆక్రమించిన భూభాగాన్ని తిరిగి పొందగలందులకు జాతితన సర్వశక్తినీ, కేంద్రీకరించాలని" పేర్కొన్నారు.

ఈ వివాదం శాంతియుత మార్గాల ద్వారా పరిష్కరించుకోవాలని చెప్పేటబుర్లకు స్వస్తిచెప్పాలి. ఈ మాటలు "చైనా దురాక్రమణకు లోనైన భారత భూభాగంలోని చివరి అంగుళం మేర నేల కూడా మనం పొందగలిగేదాకా పోరాడవలసిందేనని పార్లమెంట్ తీసుకున్న శపథానికి దెబ్బతీస్తున్నాయి. అంతేకాక దీన్ని సాధించటానికి అవసరమైన సైనిక, రాజకీయ, ఆర్థిక పరిణతర పోధవాలకు కూడా ఈ కబుర్లవల్ల విఘ్నం వాటిల్లుతుంది అని ఆ తీర్మానంలో అన్నారు.

ఒకవైపున చైనీయులదాడి సాగుతూ ఉండగానే మధ్యవర్తి సంప్రదింపులవల్ల లేదా అంతర్జాతీయ న్యాయస్థానానికి నివేదించటంవల్ల ఈ సమస్య పరిష్కారం గురించి మాట్లాడటం, ప్రభుత్వం ఇందు పై తీసుకున్న నిర్ణయాలకు వ్యతిరేకంగా ఉండటమేకాక, దురాక్రమణదారుడు కేవలం ప్రోత్సహించటమే అవుతుంది" అని ఆ తీర్మానంలో పేర్కొన్నారు.

ఇండియా జర్మనీ స్నేహ సాధన సంఘం

భారత రాయబారిచే పొరంభోత్సవం

న్యూఢిల్లీ, జూన్ 15

పశ్చిమ జర్మనీలోని భారత రాయబారి శ్రీ పరకత్ అచ్యుతమీనన్ ఈనెల 10వ తేదీన ఫైర్బర్ నగరంలో ఇండియా జర్మనీ స్నేహ సాధన సంఘం శాఖలు 24వ శాఖకు ప్రారంభోత్సవం జరిపారు. ఈ సంఘానికి జర్మనీలోని అన్ని ప్రధాన నగరాలతోను శాఖలు ఏర్పాటుచేయబడినాయి. ఈ ప్రారంభోత్సవం సమయంలోనే స్వామి వివేకానంద శతజయంత్యుత్సవం కూడా నిర్వహించబడింది.

నగరంలో సరసమైన ధరల వైద్యకేంద్రాలు

హైదరాబాద్, జూన్ 16 పి.ఎన్.ఎస్.

హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ యాజమాన్యంక్రింద ఒక నెల రోజులలోగా, సరసమైన ధరల మెడికల్ సెంటర్లు మాయకల్ బండ హైకోర్టు దగ్గర, గౌలిగూడ, కార్వాన్‌లలో ప్రారంభిస్తున్నారు. అర్హమైన స్థలం నిర్ణయం చేయటానికి మునిసిపల్ స్టాండింగ్ కమిటి చైర్మన్ శ్రీ బద్రార్మిలాల్‌గుప్త, శ్రీ బి.యస్. రాజ్, కార్పొరేషన్ సభ్యులు వెళ్ళారు.

జానకంపేట సహకార చక్కెర ఫ్యాక్టరీలో అక్టోబర్ నుండి ఉత్పత్తి ప్రారంభం

హైదరాబాదు, జూన్ 16 (ఎ.ఎన్.ఎస్)

నిజామాబాద్ జిల్లాలోని జానకంపేటలో స్థాపించిన సహకార చక్కెర ఫ్యాక్టరీలో 1968 సంవత్సరం అక్టోబర్ నెలనుండి ఉత్పత్తిని ప్రారంభించటానికి ఏర్పాట్లు పూర్తియౌతున్నయి.

ఈ ఫ్యాక్టరీ పేర్ల పెట్టుబడి రు1.46 కోట్లు, ఇక్కడ దినానికి వెయ్యి టన్నుల చెరకుగడను వినియోగిస్తారు. దినానికి నూరు టన్నుల చక్కెర ఉత్పత్తి అవుతుంది.

వెయ్యిమంది కార్మికులు యీ ఫ్యాక్టరీలో పనిచేస్తారు, సాలీనా ఉత్పత్తి రమారమి 16,000 టన్నులు వుంటుంది.

పత్రికా రంగం అభివృద్ధికి సుసంఘటిత కార్యక్రమం

శ్రీ దివాకర్ సూచన

న్యూఢిల్లీ, జూన్ 16

ప్రపంచంలోకల్లా మిక్కిలి పెద్దదైన ప్రజాస్వామిక దేశంలో పత్రికలు భావి కాలంలో ఆరోగ్యప్రదంగా, విద్యా సంతములై స్వేచ్ఛతో పురోభివృద్ధి చెందటానికి అనుగుణమైన కార్యక్రమాన్ని ప్లానింగు కమీషను రూపొందించాలని, ఇండియన్, ఈస్టరన్ న్యూస్ పేపర్ సొసైటి అధ్యక్షపదవినుండి విరమిస్తున్న శ్రీ ఆర్. ఆర్. దివాకర్ నేటిదినం సూచించారు. దివాకర్, ఇండియన్, ఈస్టరన్ న్యూస్ పేపర్ సొసైటి 24వ వార్షిక సమావేశంలో ఉపన్యసిస్తూ యిలా అన్నారు:

పత్రికల అవసరాలతో సంబంధం గల కేంద్ర ప్రభుత్వంలోని అయిదు మంత్రిత్వ శాఖలు, వాటి సొంతవిధానాలు అవలంభిస్తున్నాయి. అభివృద్ధి పొందుతున్న ప్రజాస్వామికమునకు, విస్తృతమౌతున్న ఆర్థిక విధానమునకు అనుగుణమైన సుసంఘటిత విధానమే పత్రికాభివృద్ధికి ప్రత్యక్షంగా తోడ్పడగలదు ప్రజలకు ఆసక్తి కలిగించే, వారలు తెలిపే ఏకైక సాధనం పత్రికలు—యీ నాడు న్యూస్‌ప్రింటు కొరత తలనొప్పి యిబ్బంది పడుతున్నాయి. న్యూస్ ప్రింటుకొరతమాత్రమేగాక ధర కూడా అధికంగావుంది. సరుకులో కొంతభాగం తక్కువ నాణ్యత కలిగివుంటుంది.

ఊర్ఖండ్ పార్టీ కోర్కెలకు కాంగ్రెస్ సమ్మతి

రాంచీ, బీహార్, జూన్ 16 (పి. టి. ఐ)

కాంగ్రెస్‌లో చేరే పక్షంలో జార్ఖండ్ పార్టీ న్యాయమైన కోర్కెలన్నిటినీ తీర్చడానికి అధిష్టానవర్గం అంగీకరించినదని జార్ఖండ్ పార్టీ నాయకుడు పార్లమెంట్ సభ్యుడు అయిన జైపాల్ సింగ్ నిన్న తమపార్టి సభ్యులకు ఇక్కడ తెలియజేశారు.

కాంగ్రెస్ పార్టిలోను, ప్రభుత్వంలోను అన్ని స్థాయిలలోను జార్ఖండ్ పార్టీ సభ్యులకు తగిన, గౌరవప్రదపాత్ర లభించగలదని హామీ ఇచ్చినట్టు శ్రీసింగ్ చెప్పారు.

ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణా కు మాదిరిగానే ఛోటా నాగపూర్ కుప్రత్యేక ప్రాంతీయ కాంగ్రెస్ కమిటీ అభివృద్ధి మండలి ఉండగలదని ఆయన అన్నారు

జార్ఖండ్ పార్టీ సభ్యులు శాసన సభ్యులు నిన్నజరిపిన సమావేశంలో ఈ విషయంపై అసంపూర్ణ పరిశీలన జరిగింది

అంధుల పునరావాస కార్యక్రమాలు

పశ్చిమ జర్మనీలో జీవనోపాధి శిక్షణ సంస్థలు

హామ్‌బర్గుజూన్ 14 (యు.పి.యస్)

అంధులుకూడా మామూలు మనుష్యులుగా జీవించటానికి తగు శిక్షణనిచ్చే విద్యాకేంద్రం హామ్‌బర్గ్‌లో వుంది. అరువదువారు యేళ్ళ మధ్య దృష్టిని పోగొట్టుకున్న వారికి, సర్వవిజ్ఞానాన్ని, కర్ణజ్ఞానాన్ని ఉపయోగించుకొని భావిజీవితంలో బ్రతుకడానికి కావలసిన శిక్షణను ఈ విద్యా కేంద్రం ఇస్తుంది.

దురదృష్టవశాత్తూ, తల్లిదండ్రులలో చాలామందికి అంధులైన తమ పిల్లలను ఎల్లా పెంచాలో తెలియదు, వాత్సల్యానికి, ఆదరణకు కొదవలేక పోవచ్చుగాని అంధులైన పిల్లలకుకావలసిన పరిసరాలు వేరు. వారు పెరుగవలసింది శిక్షణపొందవలసింది వారివంటి పిల్లలమధ్యేనని తెలియాలి. దృష్టిలోపంవలన, మిగిలిన దృష్టి నైనా వారుఉపయోగించుకునేట్లు పాటుపడాలి పూర్తిగా గ్రుడ్డివారైతే, తక్కిన జ్ఞానేంద్రియాలకు తగు శిక్షణనిచ్చి దృష్టిలోపాన్ని సవరించాలి.

యీవిద్యా కేంద్రంలో చేరి పిల్లలు ఎక్కువమందికి మొదటస్నానాలతాట్టివడక తప్పనిసరేమి తెలియదు. కొందరికి చదువుకోవటం గూడా తెలియదు. మరికొందరికి స్వయంగా అన్నం తినటం గూడా తెలియదు. ఎవరైనా తినిపించాలి

హామ్‌బర్గ్ విద్యా కేంద్రంలో అంధ బాలురకు ఒక్కొక్కరికి వారి వారి మనస్తత్వాలను బట్టి ప్రత్యేక శిక్షణ ఇవ్వబడుతుంది. ఏ వృత్తిలో అర్థం చేసుకొని స్పర్శ, శబ్దజ్ఞానేంద్రియాలను ఉపయోగించుకునేట్లు చేసి వారికి బ్రతుకు బాటను కల్పిస్తున్నారు. వీరిలో జీవశాస్త్రాన్ని అభ్యసిస్తున్నవారున్నారు. విదేశీ భాషలు చదువుతున్న వారున్నారు. టైపిస్టులుగా శిక్షణ పొందుతున్న వారూ వున్నారు. సెకండరీ పాఠశాల విద్యను పూర్తి చేసిన కొందరికి హామ్‌బర్గ్ విశ్వవిద్యాలయంలో పైచదువులు చదివే అవకాశం గూడా కల్పించారు,

అంధబాలురకు బ్రతుకు బాటను ప్రసాదించటానికి కంకణం కట్టుకొని, అందుకే అంకితమైన ఈ విద్యాకేంద్రానికి సాటి పశ్చిమ జర్మనీలో మరొకటి లేదు. శిక్షణ పూర్తవగానే విద్యార్థులకు ఉద్యోగాలు చూపించటంలో విద్యాలయాధికారులే తోడ్పడుతారు ఈ అంధుల్లో చాలా మంది ఆఫీసుల్లో అధికార హోదాల్లో వున్నారు. శిక్షణ పూర్తి చేసుకొని జీవన్మ ప్రపంచంలోకి వెళ్లే ఈ అంధులకు ఒకచేలోటు. అదే చూపు. అయినా చూపున్న మానవులవలె వీరూ బ్రతుకగలరు. కళ్లు లేకపోయినా, ఇతర జ్ఞానేంద్రియాలతో వీరులో కొన్ని చూడగలరు. తెలుసుకోగలరు. ఇతర మానవులవలె లోకంలో ఒకరిగా బ్రతుకగలరు.

పాలకొల్లులో నాటక నాటికల నటనపై ఉపన్యాస పోటీలు

పాలకొల్లు, జూన్ 16 [స్వ. వి]

పాలకొల్లు శ్రీ నవ్యభారతి నాట్య కళాసమితి వారు ద్వితీయ వార్షికోత్సవ సందర్భంలో శ్రీ కందుకూరి గురజాడ వివేకానంద శతజయంత్యుత్సవాలను జరపడానికి నిశ్చయించారు. ఈ సందర్భంలో జిల్లా స్థాయిల "నాటికా నాటకములు—నటన" అనే అంశంపై ఉపన్యాస పోటీలు జరుపుతున్నారు, ఒక్కొక్క వక్తకు 15 నిముషాల సమయం ఇస్తారు, ప్రవేశ రుసుము మూడు రూపాయలు తమ దరఖాస్తులతో సహా ఈ నెల 20 వ తేదీలోగా ఆచార్య ఎస్. కె; కార్యదర్శి మిగతాది పై వివరాలు హామీపంపాలి. పోటీలుజూన్ 23 వ తేదీన పాలకొల్లు శ్రీక్షీరారామలింగేశ్వర దేవాలయంలో జరుగుతాయి.

నగరంలోని ప్రైవేటు ప్రైమరీ స్కూళ్ళ మేనేజిమెంటు

కార్పొరేషన్ స్వాధీన పరచుకోవాలని ప్రభుత్వాదేశం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికింద్రాబాద్, జూన్ 16

జంటనగరాలలో అయిదవ తరగతి వరకుగల ప్రైవేటు మేనేజిమెంటు కింద ఉన్న స్కూళ్ళను స్వాధీన పరచుకోవాలని ప్రభుత్వం హైద్రాబాదు మునిసిపల్ కార్పొరేషన్‌ను ఆదేశించింది.

కార్పొరేషన్ విద్యాశాఖకు ఒక లేఖవ్రాస్తూ కొన్నిస్పష్టీకరణలుకోరింది స్కూళ్ళ నిర్వహణకయ్యే మొత్తాన్ని గ్రాంట్లుగా మంజూరు చేయ్యాలని కూడా కోరింది.

విజయవాడలో బి.సి.జి. టీకాల ప్రచారం

(ఆంధ్రభూమి విలేఖరి)

విజయవాడ, జూన్ 16

డాక్టర్ కె. సోమయ్య, (పబ్లిక్ హెల్త్‌శాఖ అసిస్టెంటు డైరెక్టర్) మచిలీపట్టణం, ఏలూరు, గుంటూరు, విజయవాడ పట్టణాలలోపర్యటించారు. వైద్యశాలలసూపరింటెండెంట్లను, జిల్లా ఆరోగ్యశాఖాధికారులను, టి. బి. క్లినిక్‌లను ఆయన కలుసుకున్నారు. వైద్యశాలలోని మెటర్నిటీ వార్డులలో శిశువులకు బి. సి. జి. టీకాలు ఏర్పాటు చేశారు మునిసి పాలిటీలోని ప్రజాగర్యోసేవలో బి సి. జి. వాక్సినేషన్ ఒక భాగంగా పరిగణన పొందుతుంది. పంచాయతీ సమితులుకూడా యీ కృషిపట్ల శ్రద్ధ వహిస్తవి. బి. సి. జి. మూడవ రౌండులో ప్రజలలో బాహుళ్యంగా టీకాలు వేస్తున్నారు. ప్రతి జిల్లాలోను ఒక జట్టు పనిచేస్తుంది ప్రతి మునిసి పాలిటీలోను ఒక హెల్త్‌ఇన్‌స్పెక్టర్ టీకాలు వేస్తారు. బి. సి. జి. టీకాలు వేయటంలో, ప్రజారోగ్యశాఖ సిబ్బందికి యీ జట్టు సభ్యులు శిక్షణ యిస్తారు.

విజయవాడ పట్టణ పారిశుభ్రత విషయంలో తీసుకొనవలసిన చర్యలను గురించి డాక్టర్ సోమయ్య, ఆరోగ్యశాఖ సిబ్బందితోను; పట్టణ కమీషనర్‌తోను చర్చించారు.

పశ్చిమ జర్మనీకి అణ్వస్త్రాల సరఫరాపై మాస్కో తీవ్ర వైఖరి

లండన్ జూన్ 16 (రాయిటర్)

బ్రిటిష్ లేబర్ పార్టీ జాయకుడు శ్రీ హెరాల్డ్ విల్సన్ సోవియట్ యూనియన్‌లో పర్యటించి నిన్నరాత్రి ఇక్కడికి చేరుకొన్నారు.

రేపు కామన్స్‌సభలో చర్చ జరిగే వరకు ప్రాథ్యమో వ్యవహారంపై జాగ్రత్త వ్యాఖ్యానమూ చేయదలచుకోలేదని ఆయన అన్నారు. ఈ వ్యవహారాన్ని గూర్చి తనకు గతకొన్ని మాసాలుగా సమాచారం అందుతూనే ఉన్నదని కూడా ఆయన అన్నారు, తన కందిన సమాచారాన్ని రహస్యంగా ప్రధాని మాక్మిలన్‌కు జాగ్రత్త అందజేశానని కూడా ఆయన తెలిపారు.

పశ్చిమ జర్మనీ సమస్య విషయమై కృశ్చేవ్ తనతో చాలా తీవ్రమైన ఆందోళన వ్యక్తపరుస్తూ మాట్లాడారని

పశ్చిమ జర్మనీకి అణ్వస్త్రాలు సమకూర్చాలన్న ప్రతిపాదనవైనా పరిస్థితిని మరింత ఉపద్రవకరం చేయగలదని సామ్య వాతావరణం ఏర్పడ గలదన్న ఏ మాత్రం ఆశ ఉన్నా అది కూడా దీని వల్ల హరించి పోగలదని కృశ్చేవ్ అన్నారని ఆయన తెలిపారు.

మామూలు పద్ధతిలో రష్యన్ రోదసీ యాత్రికుని భోజనం

ఆరోగ్యానికి భంగకరం కాదని వెల్లడి

మాస్కో, జూన్ 16 (ఎ.పి.)

ప్రస్తుతం రోదసీయానం చేస్తున్న రష్యన్ వ్యోమగామి వోస్తాన్ 5 రోదసీ నౌకలో 8 గంటలసేపు నిద్రించి మేలుకున్నారు. ఆయన ఉత్సాహంగా ఉన్నారు.

లెఫ్టీనెంట్ కర్నల్ వెలరీ బైకొవిస్కీ 28 సార్లు భూప్రదక్షణం చేశారని టాస్ ప్రకటించింది.

20 ఏళ్ళు వయస్సు కలిగిన సోవియట్ రోదసీయాత్రికుడు నిన్నసగంలంతా క్రమించి, అనుకొన్నదానికంటె త్వరగా భూప్రదక్షణం చేశాడని ప్రకటన పేర్కొన్నది.

ఆయన 8 గంటలసేపు సుఖంగా నిద్రించారనీ, ఆసమయంలో నాడి 50—56కి ఉన్నదని టాస్ పేర్కొన్నది

లెఫ్టినెంట్ కర్నల్ బైకోవిస్కీ సహజరూపంలో ఉన్న ఆహారాన్ని భుజిస్తున్నారనీ, అయితే ఆహారం చిన్నచిన్న ముక్కలుగాతరిగినదనీ, కొరికి తినవలసిన పనిలేకుండా తయారు చేయబడినదని టాస్ పేర్కొనింది. ఇందుకు భిన్నంగా కొలిసోవియెట్ రోదసి యాత్రికులు మేజర్‌గగారిన్, మేజర్ టిటావ్‌లు ట్యూబులద్వారా ఆహారం పుచ్చుకున్నారని టాస్ వివరించింది.

అమెరికన్ రోదసీ యాత్రికులందరు ట్యూబులద్వారా ఆహారం పుచ్చుకున్నారు.

లెఫ్టినెంట్ కర్నల్ బైకోవిస్కీ కల్లెట్లు, వేపుడు మాంసం, కొడిముద్ద కూర, నారింజ, ఆపిల్ మొదలైన ఆహారం పుచ్చుకుంటున్నారు.

అమెరికా ఆసక్తి

వాషింగ్టన్, జూన్ 16

రోదసీ యానంలో రష్యా కొత్త ప్రయత్నంద్వారా రెండు ఉపగ్రహాల మధ్య పరస్పర సంబంధం ఏర్పరచ కలుగుతుందేమోనని అమెరికా సైనికాధికారులు అతి జాగ్రత్తతో గమనిస్తున్నారు,

రెండు ఉపగ్రహాలను ఒక దగ్గరకు చేర్చడంలో సోవియట్ యూనియన్ విజయం సాధించడం జరిగితే సైనికంగా దానికి విశేష ప్రాధాన్యం ఏర్పడుతుంది.

రష్యా అయిదవ రోదసీ యాత్రికుని అంతరిక్షంలోకి పంపడానికి ముందు నుండి రోదసీయానంలో మరికొన్ని యత్నాల గురించి రక్షణశాఖ ఆసక్తి హెచ్చింది. ఈసారి బహుశ మహిళను రోదసీలోకి పంపవచ్చునని అనధికార వార్తలు పేర్కొంటున్నాయి.

రష్యా ప్రస్తుత ప్రయత్నంవల్ల ఈ ఆసక్తి అధికమైంది.

భారతీయుని హర్షం

మాస్కో, జూన్ 16 (రాయిటర్)

అణుయుద్ధ ప్రమాదంనుండి ప్రపంచ రక్షణకు నిరంతరం కృషి చేస్తున్నగొప్ప దేశానికి చెందిన వ్యోమగామిని భారతీయులు హృదయపూర్వకంగా అభినందిస్తున్నారని వోస్తాక్—5 ప్రయోగం జరిగిన సమయంలో విమానంలో మాస్కాకు వచ్చిన భారత పార్లమెంటు సభ్యుడు శ్రీ దివాన్ చమన్‌లాల్ చెప్పినట్టు టాస్ ప్రకటించింది.

సూర్యాపేటలో త్యాగరాజ ఉత్సవాలకు సన్నాహాలు

సూర్యాపేట, జూన్ 15

సూర్యాపేట త్యాగరాజస్వామికారి త్రయోదశి వార్షిక సంగీత, నాట్య, నాటక, ఆరాధన, ఉత్సవాలు, జూలై నెల తుది వారంలో స్థానిక గాంధీ పార్కులో జరిపారు. దీనికోసం ఈదగువ కార్యవర్గం ఎన్నుకొన్నారు,

అధ్యక్షులు డాక్టర్ కె. శ్రీనివాస స్వామి (నగరపాలక సంఘాధ్యక్షులు) ఉపాధ్యక్షులు శ్రీ ఉప్పల రామమూర్తి కోశాధ్యక్షులు శ్రీ కె. చంద్రయ్య, కార్యదర్శి శ్రీ సర్వదేవభట్ట రామకృష్ణయ్య సహకార్యదర్శులు శ్రీ పెండ్యాల నీలకంఠరావు శ్రీ మొరిశెట్టి చంద్రయ్య, సభ్యులు శ్రీ గద్వాల మధుసూదన్ రెడ్డి శ్రీ డా॥ పి. పుల్లయ్య శ్రీ నరేంద్రమణి రామయ్య శ్రీ వెదిరే నరసింహారెడ్డి శ్రీ పోలా వెంకన్న శ్రీ మొరిశెట్టి రాములు శ్రీ గుండా పాపయ్య శ్రీ చల్లా శీతయ్య శ్రీ ఓరుగంటి రామయ్య.

దేశద్రోహానికి కుట్రదారుల కాల్చివేత

ఏడెన్ జూన్ 16 (రాయిటర్)

పలువురు కుట్రదారులను దేశద్రోహానికి ఎమెన్ లోని హజ్జాజ్ పట్టణంలో (సన్నాకు పశ్చిమంలో) నేటిదినం బహిరంగంగా కాల్చివేసినట్టు సన్నా రేడియో ప్రసారం చేసింది.

కుట్రదారుల సంఖ్యను రేడియో వెల్లడించలేదు. వారిపైన విచారణ జరిగినట్టు రేడియో వార్త తెలుపుతోంది. కాని ఎప్పుడు. ఏ కోర్టులో విచారణ జరిగినది. వెల్లడి కాలేదు.

మరొక జట్టునకు ఉరిశిక్ష అమలు జరుగాలని ప్రైరేడియో ప్రసారం చేసింది. క్రిందటి బుధవారం నాడు ప్రభుత్వంపైన జరిపిన కుట్రలో సంబంధం గలవారెవరైనది. రేడియో వెల్లడించలేదు.

కుట్రతో సంబంధం గలవారి నందరిని అరెస్టు చేసినట్టు. వారిని స్టేటు సెక్యూరిటి ట్రిబ్యునల్ విచారణ చేసేటట్టు సన్నా రేడియో ప్రసారం చేసింది,

సింగరేణి గనులలో బొగ్గు ఉత్పత్తి పెరుగుదల

హైదరాబాద్, జూన్, 16 (పి.టి.ఐ.)

సింగరేణి గ్రూప్ కాలరీలు 1968 సంవత్సరం మే నెలలో 2,50,125,1 టన్నులబొగ్గునుఉత్పత్తిచేయడంజరిగినది. క్రిందటి సంవత్సరం మే నెలలో 2,40,547.6 టన్నులు మాత్రం ఉత్పత్తి అయినట్టు కాలరీలనుండి వెలువడిన ప్రకటన వల్ల తెలుస్తూంది.

ఈ సంవత్సరం మే మాసాంతానికి 1,185,639,4 టన్నులు ఉత్పత్తి అయింది. గత సంవత్సరం యీనెలలో ఉత్పత్తి 2,185,174,6 టన్నులు.

విద్యుత్పరికరాల ఫ్యాక్టరీ సిబ్బందికై శిక్షణ సంస్థ

వచ్చేనెలలో రామచంద్రాపురంలో ఏర్పాటు

న్యూఢిల్లీ, జూన్ 15 (పి. టి ఐ,)

భారీ విద్యుత్పరికరాల ఫ్యాక్టరీలో పనిచేసే నిమిత్తం సిబ్బందికి శిక్షణ నివ్వడానికి హైదరాబాదు సమీపంలోని రామచంద్రాపురం వద్ద వచ్చే నెల ఒక సంస్థ నెలకొల్పనున్నారు.

రెండు షిఫ్టులలో మొత్తం 800 మందికి దీనిలో శిక్షణ నిస్తారు. ఈ శిక్షణా సంస్థకు వచ్చేనెల 8 వ తేదీన కేంద్ర మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం ప్రారంభోత్సవం చేయవచ్చని భావిస్తున్నారు.

చకోస్లవేకియా సహకారంతో ఈ సంస్థను ఏర్పాటు చేస్తున్నారు.

తిరుచ్చి, హర్ ద్వార్‌లలో కూడా యీ సాంకేతిక శిక్షణ సంస్థను ఏర్పాటు చేస్తున్నారు.

అమెరికన్ విద్యార్థులకు భోజన కార్యక్రమం

వాషింగ్టను శ్రీ భక్తవత్సలం

వాషింగ్టన్, జూన్ 15

ప్రపంచ ఆహార కాంగ్రెసులో భారత ప్రతినిధివర్గానికి శ్రీ ఎస్. కె పాటిల్ స్థానే నాయకుడుగా ఉన్న మద్రాసు మంత్రి ఎం, భక్తవత్సలం ఇక్కడికి దగ్గరలో ఉన్న మేరిలాండ్ పాఠశాలను సందర్శించారు.

శ్రీ ఎస్. కె. పాటిల్ అమెరికాలో కొన్ని ప్రాంతాలలో పర్యటించటానికి వెళ్ళారు.

మేరిలాండ్ ఎలిమెంటరీ స్కూలులో అమలు జరుగుతున్న బడిపిల్లల మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని శ్రీ భక్తవత్సలం చూచి దాన్ని గురించి ఉత్సాహజనకంగా మాట్లాడారు.

"ఆ స్కూలు పిల్లలకు అక్కడి తల్లులే వడ్డన చేయటం నేను చూచాను అక్కడ బలమైన ఆహారం ఇవ్వటంలో చూపుతున్న శ్రద్ధ నన్ను ముగ్ధుణ్ణిచేసింది" అన్నారాయన.

తన సొంత రాష్ట్రమైన మద్రాసులో కూడా ఈ కార్యక్రమం విస్తృత ప్రాతిపదికపై అమలు జరుగుతున్నది. ఈ కార్యక్రమం పరంగా బడిపిల్లలకు బలవర్ధక ఆహారం ఇవ్వబడుతున్నది.

"శేర్ విరాళంగా ఇస్తున్న పాలపొడి తదితర ఆహార పదార్థాలను మేము పూర్తిగా సద్వినియోగం చేసుకొంటున్నాము." అన్నారు శ్రీ భక్తవత్సలం.

కేర్ నిర్వహిస్తున్న అమెరికా శాంతికి ఆహార కార్యక్రమం మద్రాసులో బడిపిల్లల మధ్యాహ్న భోజన కార్యక్రమానికి తోడ్పడే నిమిత్తం 1961 ఆగస్టులో ప్రారంభించబడింది. ఈ కార్యక్రమం తొలి సంవత్సరానికి 8 కోట్ల పౌన్లకు పైగా పాలపొడి జొన్నపిండి, గడ్డి నెయ్యి, గోధుమ అమెరికా విరాళంగా పంపింది.

త్రిభాషా సూత్రంపై ఉత్తరప్రదేశ్ ప్రభుత్వమే నిర్ణయించుకోవాలి

ప్రధాని నెహ్రూ వ్యాఖ్య

న్యూఢిల్లీ, జూన్ 16 (పి.టి.ఐ.)

ఉత్తర ప్రదేశ్ పాఠశాలలలో త్రిభాషా బోధన సూత్రంపై తుది నిర్ణయం చేయవలసినది రాష్ట్ర ప్రభుత్వమే నని ప్రధాని నెహ్రూ నిన్న అన్నారు.

సంస్కృతం పట్ల ఎవ్వరికీ వ్యతిరేక భావం లేదనీ. సంస్కృతం వ్యాప్తి చెందడానికి ప్రోత్సహించాలని తాము కోరుతున్నామనీ, కాని, త్రిభాషా సూత్రమనగా మూడు ఆధునిక భాషలనే తాము భావిస్తున్నట్టు శ్రీ నెహ్రూ విలేకరుల గోష్ఠిలో చెప్పారు.

అమెరికాలో ధాన్యపు గిడ్డంగి సౌకర్యాలు

శ్రీ ఎస్. కె. పాటిల్ పరిశీలన

పోర్ట్‌లెండ్, ఒరెగన్, జూన్ 15

ఇండియా ఆహార వ్యవసాయ శాఖా మంత్రి ఎస్. కె. పాటిల్ ఒరెగన్ రాష్ట్రంలోని పోర్ట్‌లెండ్‌లో ధాన్యపు గిడ్డంగులు, ఈ గిడ్డంకులకు ధాన్యం నింపడం మళ్ళా తీయడంలో అనుసరించే పద్ధతులూ, సౌకర్యాలూ చూశారు. ఆయనకు ఈ నగరపు శాఖంచెని బహూకరించ బడింది. తరువాత రాజధాని నగరానికి వెళ్ళి రాష్ట్రగవర్నర్ హాట్ ఫీల్డును కలుసుకొన్నారు.

ఇక్కడ అనేక మంది విశేషర్లు పాల్గొన్న పత్రికా సమావేశంలో శ్రీ పాటిల్ ఇండియా పసిఫిక్ ఈశాన్య ప్రాంతపు గోధుమనే కొనగోరుతున్నదనీ, అక్కడి రైతులకు ఎగుమతిదార్లకు హామీ ఇచ్చారు. భారతీయులు, వీటికి అలవాటు పడ్డారు.

శ్రీ పాటిల్ వాషింగ్టన్‌లో ప్రపంచ ఆహార కాంగ్రెసు మొదటి వారం కార్యక్రమాల్లో పాల్గొన్న తరువాత మధ్య పశ్చిమ ప్రాంతాలలో పర్యటిస్తున్నారు.

మంగళవారం నాడు ఈయన కెన్సాస్ రాష్ట్రంలో గ్రేట్ ప్లెన్స్ సీట్ అసోసియేషన్ వారి అతిథిగా వెళ్ళి వచ్చారు

పోర్ట్‌లెండ్ విలేకరులతో శ్రీపాటిల్ ఇట్లా చెప్పారు. కొలంబియా నదిమీద పోర్టులెండ్ తదితర రేవులనుంచి ఇండియాకు పి. ఎల్. 480 క్రింద అమెరికా నుంచి వచ్చే గోధుమల్లో వాల్గోవంతు ఎగుమతి అవుతున్నది, ఇండియా అవసరాలకు పూర్తిగాసరిపోను ఆహారం పండించ గల్గిన తరువాత కూడా ఈ వాయవ్య ప్రాంత గోధుమలను ఇండియా కొంటుందనీ, ఇండియాలో కంటే కొలంబియాలో గోధుమ పంట చౌక కావటమే ఇందుకు కారణమనీ శ్రీ పాటిల్ చెప్పారు. అమెరికా నుంచి ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకోవటం వల్ల ఇండియాలో వాడిజ్య పంటలు ఎక్కువగా పండించే అవకాశం కల్గుతుందన్నారు.

శ్రీ పాటిల్ రాష్ట్ర రాజధాని సేలమ్‌కి కారులో వెళ్లారు. అక్కడ గవర్నర్ మార్క్ హార్డ్‌ఫీల్డ్‌తో ఒక గంట సేపు గడిపారు. ఇద్దరూ ఇరువురికి అనాసక్తి గల విషయాలను గురించి మాట్లాడుకొన్నారు. ఒరెగన్ గవర్నర్ 47 ఏళ్ళ యువకుడు. ఇండియాలో సాధారణంగా వయస్సు మీరినవారిని గవర్నర్లుగా నియమిస్తుంటారని అమెరికాలో యువకులు చాల రాష్ట్రాలలో గవర్నర్లుగా ఉండటం గమనింపతగినదని శ్రీ పాటిల్ అన్నారు.

కెన్యాలో బ్రిటిష్ సైనిక సంచలనం

ఆఫ్రికన్ నేషనల్ యూనియన్ దిగ్భ్రమ

నైరోబి, జూన్ 14 (పి. టి ఐ)

బ్రిటను సైనిక చర్యలకు ఆధారంగా కెన్యాను ఉపయోగించుకొంటున్నందుకు దిగ్భ్రమను సూచిస్తూ కెన్యా ఆఫ్రికన్ నేషనల్ యూనియన్ ఒక ప్రకటన చేసింది.

సౌదీలాండ్‌లో ఏర్పడిన కార్మిక అశాంతిని అణచివేయటానికి, 700 మంది సాయుధ బ్రిటిషు సైనికులను విమానములలో పంపటము ద్వారా, బ్రిటన్ చర్య కెన్యా యొక్క స్వయం పరిపాలక వ్యవస్థాపటిమను ప్రశ్నవరుస్తూంది, గురువారంనాటి ఉదయం ప్రారంభించిన సైనిక దళాల సంచలనం నేడు కూడా కనిపిస్తూంది.

ఆకాశవాణినుంచి ప్రత్యేక వాతావరణ సూచన

న్యూఢిల్లీ, జూన్ 15

హిమాలయాలలో లహౌల్, స్పితీలోయ ప్రాంతాల సర్వే నిమిత్తం భారత భూగర్భ శాస్త్ర సర్వేశాఖకు చెందిన అన్వేషకుల బృందాల కొరకు గాను 1968 జూన్ 17వ తేదీ నుంచి ప్రతి రోజూ ఆకాశవాణి నుంచి సాయంత్రం 5 గం. 30 ని.లు—5 గం. 35 ని.ల మధ్య వాతావరణ పరిస్థితిని సూచిస్తూ ప్రత్యేక ప్రకటన ప్రసారం అవుతుంది.

ఈ ప్రసారం 41.75 మీటర్ల పై జరుగుతుంది. ఇందుకు సంబంధించిన మార్పులేమైనవస్తే వాటి విషయం రేడియో ద్వారా ప్రకటించడం జరుగుతుంది. 1968 అక్టోబరు నెల ఆఖరు దాకా ఈ ప్రసారం జరుగుతుంది.

ఆర్మీ మెడికల్ కోర్‌లో ఎమర్జెన్సీ కమిషన్



రెజిస్ట్రేషన్ విషయములో మిలిటరీలో చేసిన సేవ ఇంటర్న్‌షిప్/హౌస్‌మన్‌షిప్‌గా పరిగణింపబడుతుంది. ★ వృత్తిలో అనుభవము పోస్ట్ గ్రాడ్యుయేట్ అర్హతలు. గతములోవున్న కమిషన్డ్ సర్వీసు వున్నవారికి యాంటిడేట్ (పూర్వపు తేదీ) మరియు వైద్యాంకు ఇవ్వబడతాయి. ★ రోగ చికిత్సలోను మరియు పరిశోధనలోను విస్తృతమైన అవకాశాలు. ★ శాశ్వత కమిషన్ పొందడానికి మంచి అవకాశాలు.

45 సంవత్సరాలవరకూ వయస్సు కలిగి, వైద్యపరీక్ష ద్వారా అర్హులని నిర్ణయింపబడిన వైద్యశాస్త్ర పట్టభద్రులు (ఇంటర్న్‌షిప్ తర్వాదు లేకపోయినా) వీటికి అర్హులు.

[illegible]

ఆర్మీ మెడికల్ సర్వీసెస్

భారతదేశ రక్షణకై సేవ చేయండి

ధరల పెరుగుదల అరికట్టడంలో ప్రభుత్వ వైఫల్యం

పి. యస్. పి. అధ్యక్షుడు శ్రీ యస్. యమ్. జోషి విమర్శ

పూనా జూన్ 15 (పి టి ఐ)

ప్రభుత్వం, యుద్ధసన్నాహాలను చేయవలసినంతగా చేయలేక పోతున్నదనీ, ధరలను అరికట్టడంలో కూడా అది విఫలమైనందున ప్రజలు విరాళాలు గుప్పించారని ప్రజా సోషలిస్టు పార్టీ అధ్యక్షులు ఎస్. ఎమ్ జోషి నేడిక్కడ అన్నారు.

శ్రీ జోషీ ఇక్కడ ఏర్పాటైన ఒక పత్రికా విలేఖరుల సమావేశంలోమాట్లాడుతూ, చైనీయుల దాడిని ప్రతిఘటించటానికి ప్రజలలో ఉప్పొంగిన మహోత్సాహం చైతన్యాలను ప్రభుత్వం క్రమబద్ధం చేయలేక పోయిందని అన్నారు.

ఆడంబరం,దర్పాలతో ఉన్న ప్రభుత్వ కార్యకలాపాలను బహిష్కరించటానికి ప్రజలకు నచ్చ చెప్పటానికి దేశమంతటా ప్రదర్శనలను ఏర్పాటు చేయగలదని ఆయన తెలియ జేశారు.

ప్రభుత్వవిధానంమారితేనే కానియుద్ధ సన్నాహాలు సరిపడ్డంగా సాగటంగాని జీవితా వసర వస్తువుల ధరల పెరుగుదల అదుపు కావటంగాని జరగదని ఆయన అన్నారు జరుగనున్న ఈ ఉద్యమంలో ఆచరణకు పాధ్యమయినంత వరకు పి. ఎస్. పి. సోషలిస్టుపార్టీ సహకారంకై ప్రియత్నించగలదు కాని, జాతి వ్యతిరేకులుగా చెప్పబడుతున్న కమ్యూనిస్టులతో ఏ విధంగాను తాము చేతులు కలిపేది లేదని శ్రీ జోషీ స్పష్టం చేశారు.

సోషలిస్టు వ్యతిరేక సిద్ధాంతాలతో ఉన్న స్వతంత్రపార్టీతోగాని మతప్రాతిపదికపై నర్పడిన జనసంఘంతోగాని పి.ఎస్.పి. సమిష్టి ఉద్యమం జరిపే అవకాశం లేదు. అని ఆయన వివరించారు

రేడియో ధార్మికశక్తి దుష్ప్రభావాలకు విరుగుడు

కాన్ స్టన్స్ జూన్ 15

అంగవైకల్యానికి కారణ మేమిటి? అవయవాల పొందిక లేకుండా జీవులోటిలో కొన్ని జన్మించడానికి కురూపముతోనూ వికలత్వముతోనూ జన్మించటానికి కారణం రసాయనిక ద్రవ్యాలా రేడియోధార్మిక శక్తిగల కిరణాలా పిండోత్పత్తికి మూలకారణమైన రసాయనిక రహస్యాలు ఏ పరిశోధనలవలన వెల్లడాడాయి. రేడియో ధార్మికశక్తిగల ద్రవ్యాలవలన కలిగే నష్టాలనుండి ప్రమాదాలనుండి కాపాడటానికి ఆ ప్రమాదాలను శాశ్వతంగా అరికట్టడానికి విరుగుడు యేమిటి? హెలెన్‌బర్గులోని ప్రయోగాత్మక జీవ శాస్త్రానికి సంబంధించిన పరిశోధనాలయంలో జరుగుతున్న పరిశోధన కార్యక్రమంలో పై చెప్పినవి కొన్నిమాత్రమే కావ్యాప్రపంచానికి దూరంగా దాదాపునలభై మంది జర్మన్ రసాయనిక శారీరక జీవశాస్త్ర వేత్తలు. ప్రముఖ జీవశాస్త్రవేత్త ప్రొఫెసర్ హాన్స్ లాంగన్ డార్ఫ్ నాయకత్వాన ప్రాణికోటి శ్రేయస్సును గోరి, అతిక్లిష్టమైన సమస్యల్ని పరిష్కరించటానికి పరిశోధనలు చేస్తున్నారు. గతించిన సంవత్సరాల్లోవారు రకరకాల జంతువులమీద ఎన్నో ప్రయోగాలు చేశారు. ఈ పరిశోధనాలయం పందొమ్మిదివందల నలభై ఆరులో నెలకొల్పబడింది. దీనిఉనికి గానిఇచ్చట జరిగే పరిశోధనలు గాని జర్మనీలో ఎవ్వరికి తెలియకుండా అతిరహస్యంగా వుంచబడ్డాయి, కొన్ని అతిముఖ్యమైన పరిశోధనా ఫలితాలు ఆయా శాస్త్రవేత్తల సాహచర్యాలుఆయాశాస్త్రాల్లో నిపుణులకు వేత్తలకుమాత్రం వైజ్ఞానిక పత్రికల ద్వారా తెలియజేయ బడుతాయి, మామూలు మనుష్యులు వాటినిచదివితే అర్థంచేసుకోలేరు. పై చెప్పినారికదంతా ఏదో విడ్డురంగా వుంటుంది

విడూరమేమరి రకరకాలఎలుకలమీద, ఆవులమీద, గినియా పందులమీద, మేకలమీద ప్రయోగాలుచేసి, వాటికి పుట్టే బిడ్డలకు అంగవైకల్యాన్ని కలుగచేస్తున్నారంటే విడ్డూరంగా వుండదూ. రెండు తలలు, రెండు తోకలు అయిదు కాళ్ళు గల జంతువులను కృత్రిమ విధానాల ద్వారా పుట్టించటంలో వారు కృతకృత్యులయ్యారంటే విడ్డూరం గాదూ గుడ్డిలోకిగాని, గర్భస్థపిండంలోకి గాని కొన్ని రసాయనిక ద్రవ్యాలను ఇంజక్షన్ ద్వారా పంపించటం వలన, రేడియో ధార్మిక శక్తిగల కిరణాలను జంతువుల శరీరం పై ప్రత్యేక స్థానాల పై ప్రసరింప చేయటం వలన ఈ విడ్డూరాలను కల్గించటం సాధ్యమని శాస్త్రజ్ఞులు ఋజువు చేశారు. అంటే పిండోత్పత్తికి మూలకారణమైన రసాయనిక రహస్యాలను కనుకొని, ఆర్మరహస్యాన్ని వైవశం చేసుకోవడమే గాకుండా రసాయనికి పరిజ్ఞానంతో వాటిపై పూర్తి అధికారాన్ని పొందగల్గారు.

రేడియో ధార్మిక కిరణాలు సోకిన జంతువుల రక్తాన్ని అత్యాధునిక పద్ధతుల్లో పరీక్షించటం జరిగింది. అతిక్లిష్టమైన విధానాన్ని ఆచరించి, నష్టపోయిన పదార్థమేమిటో తెలుసుకోవటం జరిగింది అరే రక్తలవణం సైస్టిన్, జంతువులకు ముందుగానే సైస్టిన్ ఇవ్వటం వలన వాటిని రేడియో ధార్మిక కిరణాలు సోకినా ఎటువంటి ప్రమాదం కల్గలేదు ఆ ధార్మిక ప్రసారానికి గురైన జంతువులకు సైస్టిన్ను తర్వాత ఇవ్వటం వలన, అవి కోలు కోటం జరిగింది.

వారు కనుగొన్న ఈ నగ్న సత్యం స్ట్రాన్షియమ్–తొంభై మీద వారుజరుపుతున్న ప్రయోగాలకు బలాన్ని కల్గించటమే గాకుండా దాని రహస్యాల్ని కనుగొనటానికి అహోరాత్రులు కష్ట నష్టాలకోర్చి శ్రమిస్తున్న వారి ఉత్సాహాన్ని ద్విగుణీకృతం చేసింది. ఈ ప్రోత్సాహకరమైన ఈ రేడియో ధార్మిక శక్తిగల ఈ ద్రవ్యానికి విరుగుడు కనుగొనటానికి మార్గం దొరికిందని త్వరలోనే ఈ విషయంలో విజయాన్ని సాధించ గలమని శాస్త్రవేత్తలు తలస్తున్నారు

(యు పి. యస్.)

లారీకిందపడి బాలుని మరణం

(ఆంధ్రభూమి విలేఖరి)

కుమ్మం జూన్ 16

శ్రీ చిరంజరశాస్త్రి కొమారుడు విశ్వనాథమనే నిమిదేళ్ళ బాలుని పైనుండి లారీ వెళ్ళిన కారణంగా అప్పటికప్పుడు వెంటనే మరణించాడు. ఈనెల 14 న సాయంత్రం ఈ దుస్సంఘటన జరిగింది [illegible] శ్రీరంగయ్య [illegible] అరెస్టుచేసి అతని [illegible] రిజిస్టరు చేశారు. [illegible] సాగుతున్నది.

ఆచార్య కృపలానీ, లోహియాలకు స్వాగత సన్నాహాలు

సికింద్రాబాద్‌లో త్వరలో పౌరసంఘం సమావేశం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికింద్రాబాద్, జూన్ 16

అమ్రోహా, ఫర్రుఖాబాద్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులను చిత్తుగా ఓడించి అఖండవిజయం పొందిన ఆచార్య కృపలానీ డాక్టర్ రాం మనోహర లోహియాకు సికిందరాబాదులో ఘన స్వాగతం ఏర్పాటు చేయడానికి సన్నాహాలు జరుగుతున్నాయి, స్వాగత సన్నాహాలు చేయడానికి త్వరలోనే ఒక పౌర సంఘాన్ని ఏర్పాటు చేస్తున్నారు.

ఉభయ నాయకులకు పౌరసంఘం పక్షాన అభినందన పత్రాన్ని సమర్పిస్తారు. సికిందరాబాద్ సోషలిస్ట్ నాయకుడు శ్రీ యం సాంబమూర్తి కూడా తమ నాయకుడు డాక్టర్ రాం మనోహర లోహియా గౌరవార్థం త్వరలోనే ఒక విందు నేర్పాటు చేస్తున్నారు.

రిజర్వు బ్యాంక్ ఉద్యోగుల సంఘ ఎన్నికలు

డాక్టర్ గౌడ్‌కు తిరిగి అధ్యక్షపదవి

హైదరాబాదు. జూన్ 16 (ఎ.ఎన్.ఎస్)

రిజర్వుబ్యాంక్ ఉద్యోగుల సంఘం పదవ సర్వసభ్య సమావేశం నిన్నటిదినం యిక్కడ జరిగింది. డాక్టర్ రాజబహదూర్ గౌడ్ వచ్చే సంవత్సరానికి తిరిగి అధ్యక్షులుగా ఎన్నికైనారు.

శ్రీయుతులు సి శివదాసన్ (ఉపాధ్యక్షులు) కె.వి. భద్రయ్య (కార్యదర్శి) ఎం.ఎ. గఫూర్ (సహాయ కార్యదర్శి) జి.ఎస్.వి. రంగనాథన్ సహాయ కార్యదర్శిగా ఎన్నికైనారు.

బ్యాంకులను జాతీయం చేయాలని యీ సమావేశంలో తీర్మానించారు. నిర్బంధ పొదుపు ప్రణాళికపట్ల అసమ్మతిని ప్రకటించారు. ధరల పెరుగుదలను ప్రభుత్వం అరికట్ట లేకపోయినందుకు తమ విముఖత్వాన్ని సూచించారు.

"కమ్యూనిస్టు పార్టీతో చేతులు కలపలేదు"

డాంగే ప్రకటనపై విలేకరుల ప్రశ్నలకు ప్రధాని నెహ్రూ సమాధానం

న్యూఢిల్లీ, జూన్ 16 (పి టి ఐ)

ప్రభుత్వ పన్నుల విధానం, బంగారం కంట్రోలు విధానాలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టుపార్టీ పార్లమెంటు భవనం ఎదుట ప్రదర్శనలు నిర్వహించనున్నదనే వార్తలను నిన్న విలేఖరుల గోష్ఠిలో ప్రధాని నెహ్రూ దృష్టికి కొనిరాపడం జరిగింది. ఈ నిర్ణయం కమ్యూనిస్టుపార్టీ విధానంలో మార్పును సూచిస్తున్నదా అని శ్రీ నెహ్రూను ప్రశ్నించారు.

కమ్యూనిస్టుపార్టీ సైతం ప్రధాన మంత్రికి వ్యతిరేకమైనదా అని ఒక విలేఖరి ప్రశ్నించారు.

తాము కమ్యూనిస్టుపార్టీ తోచేతులు కలపలేదని ప్రధాని జవాబు చెప్పారు ప్రజాదృష్టిని ఆకర్షించడానికి ఏదో ఒకటి చేయాలని కమ్యూనిస్టు పార్టీ యేకాకుండా ఇతర ప్రతి పక్షాలుకూడా శీఘ్రంగా యత్నిస్తున్నట్లు తోస్తున్నదనీ, ఇప్పుడు సాగుతున్న కృషికి ప్రతిబంధకం కలగని పక్షంలో వారు నిరభ్యంతరంగా తమ యత్నం సాగించవచ్చునని శ్రీ నెహ్రూ జవాబు చెప్పారు,

పంచాయతీరాజ్ స్టేట్ ఛేంబర్ కార్యవర్గ సమావేశం

హైదరాబాద్, జూన్ 16(ఎ.ఎన్.ఎస్)

శ్రీ కె. వెంగలరావు ఎం ఎల్. ఏ పంచాయతీరాజ్ ఛేంబర్ ఆఫ్ స్టేట్ అధ్యక్షతక్రింద. యీ నెల 22వ తేదీ నాడు హైదరాబాద్ కార్యాలయంలో కార్యవర్గసమావేశం జరుగుతుంది.

జిల్లా శాఖల కార్యక్రమ పునరుద్ధరణాన్ని గురించి సంస్థా వ్యవహారములను గురించి యీ సమావేశంలో చర్చిస్తారు అనేక విషయాలను గురించి అభిప్రాయాలు తెలుపమని రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీరాజ్ స్టేట్ ఛేంబర్‌ను కోరింది

మొత్తం 341 మంది తూర్పు జర్మనీ సైనికులు పశ్చిమ బెర్లిన్‌కు పరారి

బెర్లిన్, జూన్ 15 (యుఎన్ఐ. డిపిఎ)

కమ్యూనిస్టులు బెర్లిన్ గోడ నిర్మించిన 1961వ సంవత్సరం ఆగస్టు 13వ తేదీ నుండి 341 మంది తూర్పు జర్మనీ సరిహద్దు గస్తీ సైనికులు పశ్చిమ బెర్లిన్‌కు పారిపోయి వచ్చారని పశ్చిమ బెర్లిన్ నగర ప్రభుత్వం నిన్న ప్రకటించింది,

పశ్చిమ బెర్లిన్‌కు పారిపోవడానికి యత్నించిన తూర్పుజర్మనీ లేదా తూర్పు బెర్లిన్ పౌరులు 54 మందిని తూర్పు జర్మనీ సరిహద్దు గస్తీ సైనికులు ఇదే కాలంలో చంపివేసారు.

మృతుల సంఖ్య నిజానికి ఇంతకంటె ఎక్కువ ఉండవచ్చునని ఆ ప్రకటన పేర్కొనింది.

శాంతియుత సహజీవనం

ప్రపంచంలోని వివిధ దేశాల మధ్య ఉండవలసిన సంబంధాలలో ఈనాడు నవ చైతన్యం వ్యక్తం అవుతూండడం ముదావహం. శాంతియుత సహజీవనంసాగించేందుకై అమెరికా రహస్యాలు ప్రస్తుతం సాగిస్తూన్న యత్నాలనుసర్వత్రా హర్షిస్తున్నారు మరో వంక భారత చైనా దేశాల మధ్య ఏర్పడిన సంఘర్షణ ప్రపంచాన్ని ఆందోళన పరుస్తోంది. ఇది కేవలం చైనా తెచ్చి పెట్టిన బెడదే ప్రచ్ఛన్న యుద్ధం శాలూకు అవశేషాలను ఖననం చేసి శాంతియుత సహజీవనం సాగించడానికి ప్రపంచం లోని అగ్ర రాజ్యాలు రెండూ ఉపక్రమిస్తూన్న తరుణంలో చైనాతో భారతదేశానికి సంఘర్షణ ఏర్పడడంవల్ల దీని పరిణామాలు ప్రపంచంలో అప్పుడే వ్యక్తమవుతున్నాయి. అటు అమెరికా రష్యాల మధ్య పెంపొందుతూన్న సద్భావం ఇటు ఆసియా ఖండంలోని రెండు పెద్ద రాజ్యాలమధ్య ఏర్పడిన ఈ సంఘర్షణ ఈ రెండింటి మూలంగా చిన్న రాజ్యాలలో తీవ్రమైన సంచలనం ఏర్పడి నూతన పరిణామాలకి దారి తీస్తున్నది. ప్రపంచం అంతటా కూడా అధికారం కేంద్రీకరణంవేపుకై రాజ్యాలువర్గీకరణ సూచనలు కనిపిస్తున్నాయి. వివిధదేశాల మధ్య పెంపొందుతున్న సంబంధాలకి అనుగుణం ప్రతివారు సర్దుకుపోవలసి వస్తున్నది.

నాలుగు రోజులక్రితం ఫిలిప్పీన్స్ మలయా, ఇండొనీషియా దేశాల విదేశాంగ మంత్రులమధ్య కుదిరిన సమాధానాన్ని ఆసియాలోనూ, ప్రపంచంలోనూ కూడా వస్తున్న సూతన పరిణామాలను దృష్టిలో ఉంచుకునే గమనించ వలసి ఉంటుంది. ఈ విదేశాంగ మంత్రులు ఫిలిప్పీన్స్‌దీవుల రాజధాని మనిలాలో సమావేశంఅయ్యారు. ఈ సమావేశం జరిగేముందు ఈ దేశాల వారు మలేషియా విషయంలో ఒక ఒప్పందానికి రాగలుగారని ఎవరూ అనుకోలేదు. కారణం ఈ మలేసియా సమాఖ్య పథకం క్రింద అటు ఫిలిప్పీన్లలోనూ ఇటు ఇండొనీషియాలోనూ, తీవ్రమైన వైముఖ్యం ఏర్పడడమే సరిగా వేలరోజుల క్రితం వరకూ కూడా ఇండొనీషియా అధ్యక్షులు సుకార్నో మలేయాలో రాసున్న సంఘర్షణ గురించే ప్రసంగిస్తూ ఉండేవారు మలయాకీ ఇండొనీషియాకీ బ్రూనై విషయంలోనే తీవ్రమైన అభిప్రాయభేదం ఏర్పడింది ఉత్తర బోర్నియా తమకు కావాలంటుంది ఫిలిప్పీన్స్. ఇలాంటి పరిస్థితుల్లో సమావేశమైన ఈ మూడు దేశాల విదేశాంగ మంత్రులూ బహుస్వరంగా ఒప్పందం కుదుర్చుకోగలగడం అందరికీ ఆశ్చర్యాన్ని ఆనందాన్ని కలుగజేసింది కేవలం మలేషియా ఏర్పాటు విషయమై తమకు గల విభేదాలు పరిష్కరించుకోవడానికి కాదు ఈ మూడు దేశాలూ ఒక కామన్ హెడ్‌రేమన్‌గా ఏర్పడి మిరింతసన్నిహిత సంబంధాలు పెంపొందించుకోవాలని తీర్మానించుకున్నారు. మలేషియా విషయమై ముగ్గురూ కూడా రాజీధోరణిలో వ్యవహరించడం వల్ల నే ఈ ఒప్పందం కుదుర్చు కోవడానికి వీలయింది. అసలు మలేషియా ఏర్పాటుకు మొదటి నించి ప్రతిఘటిస్తూ వచ్చిన ఇండొనీషియా తన వాదాన్ని వదులుకుంది. ఉత్తర బోర్నియో తమకు కావాలన్న వాదం విషయంలో జనవాక్య సేకరణ ఫలితాలకి కట్టుబడి ఉండడానికిఫిలిప్పీన్స్ ఒప్పుకుంది. ఇక మలేషియాలో చేరవలసిన సింగపూరు బ్రూనై. ఉత్తర బోర్నియా సారవాక్‌లలో జనవాక్య సేకరణ జరిపి ఈ సమాఖ్య ఏర్పాటుకు గురించి వారి అభిప్రాయాలు తెలుసుకోవడానికిమలయా అంగీకరించింది. రాజీమార్గంగా ఈ ఒప్పందం కుదిరినంత మాత్రంచేత ఈ వ్యవహారం ఇంతటితో పరిష్కారంఅయిపోయిందని చెప్పడానికి వీలులేని మాట వాస్తవమే.

ప్రజాభిప్రాయం సేకరణ ఏ విధంగా జరగాలి–అన్న విషయంలో అభిప్రాయభేదాలు కావడానికి అవకాశం ఉంది ఈ విషయమై ఇంకా వివరాలు రూపొందించాల్సి ఉంది ఐనా ప్రాథమిక సూత్రాలపై ఏకాభిప్రాయం కుదిరినప్పుడు వివరాలు రూపొందించడంలో కొన్ని ఇబ్బందులు ఏర్పడినా వాటిని పరిష్కరించుకోవడం అంత దుర్ఘటం కాదు. ప్రజాభిప్రాయం అనుకూలంగా ఉన్నదని తెలుసుకున్న మీదట ఏర్పడే మలేషియా సమాఖ్య మరింత కట్టుదిట్టంగా పటిష్ఠంగా ఉంటుందనడంలో ఏలాటి సందేహమూ లేదు.

ఇక మలయా, ఇండొనీషియా, ఫిలిప్పీన్లతో కామన్‌వెడరేషన్ ఏర్పాటవడానికి కొంత కాలంబట్టవచ్చు ఈమూడు దేశాలమధ్య సాంస్కృతికంగానూజాతుల విషయంలోనూ కూడా ఎన్నో పోలికలు ఉన్నాయి. ఐతే ఈమూడు దేశాలూ కామన్‌వెడరేషన్‌గా రూపొందాలంటే ఎన్నో ఇబ్బందులు అతిక్రమించ వలసి ఉంటుంది. త్వరలో ఇటువంటి సమాఖ్య ఏర్పడక పోయినా కూడా ఈ దేశాలు సన్నిహితంగా మెలగాలని తీర్మానించుకోవడమే చెప్పుకోతగిన సంఘటన. కీలక స్థానంలో ఉన్న ఆగ్నేయాసియాలో సుస్థిరతకు ఇది ఎంతో దోహదకారి అవుతుంది ఇదివరదాకా పాశ్చాత్య దేశాలవంకే చేస్తూంన ఫిలిప్పీన్స్ వైదేశిక విధానం ఆసియా దేశాలవైపు మొగ్గు చూపడం ఇదే మొదలు. ఈ కామన్‌వెడరేషన్ రూపొందితే ఈ ప్రాంతంలో అతి విశాలమైన పటిష్ఠ వ్యవస్థ ఏర్పడుతుంది. ఈ ప్రాంతంలోని దేశాలను కొద్ది కొద్దిగా కబళిస్తూ ఆసియా దేశాల ప్రాదేశిక సమగ్రతను భంగకరంగా వ్యవహరిస్తూన్న చైనా ఆటకట్టించడానికి ఇది ఒక బ్రహ్మాండమైన ఎత్తు.

కృష్ణాజిల్లా 'బ్లాక్' కృషి సమీక్ష

(ఆంధ్రభూమి విలేఖరి)

విజయవాడ, జూన్ 16

కృష్ణాజిల్లా ప్రజారక్షణ కమిటి (గ్రామ వాలంటీర్ దళము), రక్షణ కార్మిక బ్యాంకుల ఉపసంఘం సమావేశాలు, జిల్లా కలెక్టరు శ్రీ కె. సుబ్రహ్మణ్యం అధ్యక్షతక్రింద మొన్నటి దినం జరిగినాయి.

జిల్లాలోని గ్రామవాలంటీర్ దళముల రక్షణ కార్మిక బ్యాంకుల కృషిని సమీక్షిస్తూ, శ్రీ సుబ్రహ్మణ్యం, బ్లాకు డెవలప్ మెంటు ఆఫీసర్లు, గ్రామీణ ప్రజలలో 10 శాతం గ్రామ వాలంటీరు దళంలోచేర్పించాలని, రక్షణ కార్మిక బ్యాంకులలో 8 శాతం వరకు చేర్పించాలని చెప్పారు. రక్షణ కార్మిక బ్యాంకులకు ప్రాధాన్యతను యివ్వాలని ఆయన అన్నారు. ఈ ప్రణాళికను నిరంతరాయంగా కొనసాగించటానికి యువజన సంఘం, మహిళా మండలుల సభ్యుల సహకారం పొందటం అవసరమని సలహా యిచ్చారు.

జాతీయ పొదుపు ఉద్యమం, ప్రాంతీయ అసిస్టెంటు డైరెక్టరును యీ ఉపసంఘంలో సభ్యుడుగా చేర్చుకున్నారు.

జిలా సమన్వయ కమిటి

జాతీయ పొదుపు ఉద్యమంలో ఎక్కువమంది సభ్యులను చేర్పించాలని బ్లాక్ డెవలప్ మెంటు అధికారులకు శ్రీ కె. సుబ్రహ్మణ్యం సలహా యిచ్చారు.

ఆర్థిక పరిస్థితి కాలవ్యవధి మొదలైన అంశాలు దృష్ట్యా వాస్తవిక దృక్పథంతో తమ లక్ష్యాలు ఏర్పరచుకోవాలని బ్లాకు ఆఫీసర్లకు జిల్లా కలెక్టరు చెప్పారు

గ్రామ గృహ నిర్మాణం

గ్రామ గృహ నిర్మాణ పథకం క్రింద తిరువూరు బ్లాకులో 63 నూజనీడు బ్లాకులో 10 ముసునూరు బ్లాకులో 4 యిళ్ళు ఏప్రిల్ మాసాంతానికి పూర్తి అయినాయి. బ్లాక్ ఆఫీసర్లు అవసరమని తోచిన యెడల నిర్మాణ కార్యక్రమానికి కాల వ్యవధిని పొడిగించుకోవచ్చునని బ్లాక్ ఆఫీసర్లకు జిల్లా కలెక్టరు సూచించారు. గ్రామీణులకు గృహపునర్నిర్మాణానికి కూడా రుణాలు యిస్తున్నారు.

ఆహార అభివృద్ధి కార్యక్రమం నూజివీడు బ్లాకులోని 10 గ్రామాలలో అమలు జరిపారు.

సైగాన్‌లో బౌద్ధులపై బాష్పవాయు ప్రయోగం

అనేకమందికి గాయాలు

సైగాన్, జూన్ 16 (ఎ పి)

సైగాన్ పగోడా లోనికి బౌద్ధ ప్రదర్శన కారులను ప్రవేశించనీయకుండా చేయడానికి పోలీసులు బాష్పవాయువును ప్రయోగించారు

ఎనిమిదివేల మంది బౌద్ధ ప్రదర్శన కారులను పోలీసు దళాలు బాష్పవాయు ప్రయోగం ద్వారా అవరోధించగా, కాని 150 మంది యువకులు మాత్రం పోలీసులతో పోరాటానికి తలపడ్డారు.

లక్ష మందికి పైగా బౌద్ధులు వీధులలో నిలిచి ఉన్నారని, పగోడా లోనికి ప్రవేశించడానికి అంతాకృత నిశ్చయులై ఉన్నారని బుద్ధమత నాయకులు తెలిపారు.

స్త్రీలు, పిల్లలు పోలీసులపై పాదరక్షలు ప్రయోగించారు.

నలుగురు బౌద్ధ సన్యాసులలో సహా ఎంతో మంది గాయపడ్డట్టు తెలుస్తున్నది.

గ్యాసు ముక్కులోకి ప్రవేశించకుండా సాధనాలు పెట్టుకొని శిరస్త్రాణాలు ధరించిన పోలీసులు నగర వీధులలో గస్తీ తిరుగుతూ గుంపులను చెదరగొట్టడానికి అనేక సార్లుగాలి లోకి పిస్తోళ్లు పేల్చారు. ప్రధాన వీధులన్నిటిని బాష్పవాయువు మయంచేశారు.

కోపోద్రిక్తులైన యువకులు ప్రక్కసందుల్లోకి దూరి పోలీసులపైన రాళ్లు రువ్వారు.

మొదట బౌద్ధ సన్యాసులు పోలీసులు పగోడా లోకి ప్రవేశించవద్దని ప్రజా సమూహానికి నచ్చజెప్పజూచారు.

శరీరానికి నిప్పంటించుకొని, ఆత్మాహుతి చేసిన బౌద్ధ సన్యాసి అంతిమయాత్రలో పాల్గొనేందుకు నగరంలో బుద్ధమతానుయాయులు పగోడాస్థానపు వెళ్ళారు.

ప్రభుత్వం ఆంక్షలు విధించిన కారణంగా ఊరేగింపును వాయిదా వేసినట్టు బౌద్ధసన్యాసులు మొదట లౌడ్‌స్పీకర్ల ద్వారా చెప్పారు. అయినా వెలాది ప్రజలు ఊరేగింపులో పాల్గొనడానికి తండోపతండాలుగా వచ్చారు

నగరంలో శాంతిస్థాపన కోసమని ప్రభుత్వం సైనిక దళాలను రాజధానికి తరలించింది.

ప్రెసిడెంట్ ఎన్‌గోడింగ్ డెమ్ భవనం చుట్టూ ముళ్ళతీగ వేయించారు. సైనిక దళాలు మిషన్‌గన్‌లతో కాపలా ఉన్నాయి.

సైగాన్‌లో బౌద్ధభిక్షువు అంత్యక్రియలు వాయిదా

సైగాన్, జూన్ 16 (రాయిటర్)

దక్షిణ వియత్నామ్‌లో మత సంబంధమైన వివాదాలకు స్వస్తి చెప్పే ఒప్పందానికి చివరి క్షణంలో చిక్కులు ఏర్పడినట్టు తోచినందున బౌద్ధభిక్షువు అంత్యక్రియల సందర్భంగా నేడు జరగవలసిన బ్రహ్మాండమైన ఊరేగింపును బౌద్ధమతాధికారులు హఠాత్తుగా గతరాత్రి వాయిదా వేసారు.

రెండు రోజుల సుదీర్ఘ చర్చల అనంతరం కాథోలిక్ మతస్థుడైన ప్రెసిడెంట్ దిన్‌జమ్ నాయకత్వంలోని ప్రభుత్వానికి బౌద్ధ నాయకునికి మధ్య సూత్రప్రాయంగా అంగీకారం కుదిరినదని ఉభయ పక్షాల నిన్నహితవర్గాలవారు పేర్కొన్నారు.

బౌద్ధ భిక్షువు అంత్యక్రియల సందర్భంగా నిర్వహించ దలచిన ఊరేగింపును విరమించవలసినదిగా ప్రభుత్వం అంతకుపూర్వం బౌద్ధమతస్థులనుకోరింది. ఇందుకు అంగీకరించని పక్షంలో చేపట్ట ఊరేగింపు సందర్భంలో చిక్కులు ఏర్పడగలవని ఇక్కడ ఆందోళన వెలిబుచ్చుతున్నారు ఈ ఒప్పందంపట్ల బౌద్ధమత ప్రధానాధికారి అసంతృప్తి వెలిబుచ్చారని కొన్ని వార్తలు పేర్కొంటున్నాయి.

సగరంలో 'రైఫిల్ షూటింగు'లో పోటీ

27,28 29 తేదీలలో షికార్ క్లబ్ నిర్వహణ

హైదరాబాదు, జూన్ 16 (పి టి ఐ)

హాలుగవ అఖిల భారత రైఫిల్ షూటింగ్ పోటీ యిక్కడ యీ నెల 27.28.29 తేదీలలో జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ షికార్ క్లబ్ నిన్నటిదినం ప్రకటించింది.

ఈ సంవత్సరం పోటీకి జనరల్ కె ఎస్ చౌదరి, ఆర్మీస్టాఫ్ ప్రధాని ఒక కప్ మంచియన్నారు "జనరల్ చౌదరికప్" సు ఛాంపియన్ షిప్ రోలింగ్ కప్‌వలె వుపయోగించ బడుతుందని షికార్ క్లబ్ వారు తెలుపుతున్నారు.

రాష్ట్ర గవర్నర్ జనరల్ శ్రీనగేశ్, ఆఖరి రోజు 29 వ తేదీ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు పోటీలో గెలుపొందినవారికి శ్రీమతి రాజకుమారి శ్రీనగేశ్ బహుమతి ప్రదానం చేస్తారు.

పోగొట్టుకున్న ప్రతిష్ఠను తిరిగి పొందటానికి చైనా తాపత్రయం

న్యూఢిల్లీ జూన్ 16

చైనా ప్రజా రిపబ్లిక్ అధ్యక్షుడు శ్రీలియూషావోచీ ఆయన విదేశాంగ మంత్రి మార్షల్ చెన్ యీ ఇండొనీషియా, బర్మా, కంబోడియా వియత్నాం దేశాలలో పర్యటించి యిటీవల స్వదేశానికి తిరిగి వచ్చారు. ఈ దేశాలలో ప్రతిదీ వీరికి స్వాగతం చెప్పింది. సత్కారాలు జేసింది. ఆతిథ్యమిచ్చే దేశం చేయవలసిన మర్యాదలన్నిటినీ చేసింది.

అనుకున్నట్లుగానే చైనావారు ఈ పర్యటనల గురించే బ్రహ్మాండంగా ప్రచారం చేశారు. వీటిని ఆకాశానికి ఎత్తేశారు. "ప్రముఖ సంఘటన," సువర్ణాక్షరాలతో లిఖించ వలసిన సంఘటన "గొప్ప ప్రాముఖ్యంగల" సంఘటన లని ఈ పర్యటనల గురించిస్తోవ్రాసిన వాక్యాలు పలికారు.

చైనా అధిపతి ఆసియా రాజ్యాలలో పర్యటించడం యిదే మొదటిసారి. ప్రజా రిపబ్లిక్ కేంద్ర ప్రభుత్వ అధ్యక్షుడుగా వున్న పదిసంవత్సరాలలోను శ్రీ మావో సేటుంగ్ ఒకేఒక్కసారి1949డిశంబరులో ఆయన మాస్కోకు వెళ్ళినప్పుడు–దేశం విడిచివెళ్ళారు. 1959 ఏప్రిల్ నుంచి అధ్యక్షుడుగా వుంటున్న శ్రీ లియూషావోచీ ఈ నాలుగు సంవత్సరాలనుంచి కదలేదు.

అయితే ఆయన (శ్రీ లియూషావోచీ)యిప్పుడు ఈపర్యటనలను ఎందుకు నిర్వహించినట్లు? ఆయన ఈ నిర్ణయానికి రావటానికి ఏదో పెద్ద కారణముండాలి.

పెకింగ్‌పైన అనుమానం

ఆసియా, ఆఫ్రికాలో తనయెడల కొత్తగా స్నేహం, సుహృద్భావం పెల్లుబికి పోతున్నాయని ప్రపంచానికి నచ్చ చెప్పాలని చైనా కొన్ని నెలల నుంచి తాపత్రయ పడుతున్నది. "మన స్నేహితులు పెరిగిపోతున్నారన్నది నిజం; మొదటి నుంచి ఒకేరీతిగా వున్న మన శాంతి విధానానికి ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా ప్రజల నుంచి మిగత ప్రపంచాన్నుంచి బలం, సానుభూతి సమకూడుతున్నదన్నదీ నిజం; అని 1963 ఏప్రిల్ 12వ శాంకుంగ్‌పావో వ్రాసింది.

కానీ చైనా అంటే ఈ దేశాలలో ఒక విధమైన అనుమానమున్నదన్న విషయం పెకింగ్‌కు తెలియక పోలేదు. శాంతికాముక దేశమైన భారతదేశం పై చైనా నిష్కారణంగా సిగ్గువిడిచి దురాక్రమణ జరపటంతో ఆగ్నేయ ఆసియా దేశాలలో తీవ్ర ఆందోళన ఇయ లు దేరింది. భారతదేశం వలెనే అలీన విధానాన్ని అనుసరించే ఈ ప్రాంతపు దేశాలు మూడు ఇండొనీషియా. బర్మా. కంబోడియా దేశాలు, ఈ అలీన విధానానికి ప్రతీకారం జరిగినందుకు (భారతదేశం పై చైనా దురాక్రమణకు అంతరార్థం అదేను) పంచశీల అతిక్రమించి గబడి బాండుంగ్‌లో ప్రదర్శించిన స్నేహాభావం భంగం చేయబడినందుకు వ్యాకులత చెందాయి. పెకింగ్ అసలు ఉద్దేశాలను గురించి ఈదేశాలలో అనుమానం పెరిగింది.

పోయిన నమ్మకాన్ని తిరిగి పొందటానికి చైనా ప్రయత్నం

కాబట్టి చైనా చేస్తున్న ప్రచారానికి బలం చేకూరాలంటే, స్నేహం కోరుతున్నదనీ, అది శాంతికాముక దేశమన్న భావాన్ని ఈ దేశాలలోను, ప్రపంచంలోనూ కలిగించటం అవసరమైంది. ఇందుకోసమే చైనా తన తాలూకు ప్రముఖులలో యిద్దరిని ఈ దేశాలకు పర్యటనకై పంపింది "చైనా యితర దేశాలమధ్య స్నేహాన్ని పెంపొందించటం చాటి మధ్య స్నేహ సహకార సంబంధాలను ధృఢపరచడం ఆసియాలో శాంతి మండలాన్ని దిట్టపరచటం యిందుకే ఈ పర్యటనలు ఉద్దేశించబడినాయని "జెన్ మిన్ జి పావో"(పీపుల్ డెయిలీ)ఏప్రిల్ 12వ వ్రాసింది. "ఒకరిమీద ఒకరికి నమ్మకాన్ని పెంపొందించ కోటమేఈపర్యటనల భావమని గూడా ఆ పత్రిక అన్నది

అందుచేతనే లియూషావోచీమ

బేషరతుగా చైనీస్ నిర్బంధితులందరిని విడుదల చేయాలట

ఇండియాకు చైనా విదేశాంగ శాఖ లేఖ

పెకింగ్, జూన్ 16 (రాయిటర్)

ఇండియాలోని చైనా దేశస్థులను స్వదేశానికి తీసుకువెళ్ళడానికై ఈ నెల 28వ తేదీన "వ్యాంగ్ హువా" నౌక మద్రాస్ వస్తున్నదని తెలుపుతూ పెకింగ్‌లోని భారత రాయబార కార్యాలయానికి చైనా విదేశాంగ శాఖ నేడు ఒక లేఖ వ్రాసినట్టు నవచైనా వార్తా సంస్థ ప్రకటించింది.

భారత దేశంలోని చైనా వారిని తీసుకువెళ్ళడానికై మూడవసారి ఈ నౌక మన పంపుతున్నట్టు ఈ లేఖలో పేర్కొన్నారు.

"చైనా దేశస్థులను స్వదేశానికి పంపడంపై ఇరు దేశాల అధికారులు కుదుర్చుకొన్న ఒప్పందాన్ని మరేమి అతిక్రమించవద్దని" ఇండియాను ఈలేఖలో అభ్యర్థించారు. చైనా దేశస్థులను పంపడంలో పూర్తిగా సహకరించవలసినదని కూడా ఈ లేఖలో అభ్యర్థించారు.

నిర్బంధంలో ఉన్న చైనీయులను అందరినీ బేషరతుగా విడుదల చేయగలదనీ, వీరిని హింసించ కుండా ఉండగలదనీ చైనా తన ఆశాభావం ప్రకటించింది.

చైనీయుల నుండిస్వాధీనపరచుకొన్న ఆస్థిని తిరిగి అప్పగించాలనీ, వారికి జరిగిన నష్టానికి పరిహారం ఇండియా చెల్లించ గలదనీ కూడా ఈ లేఖలో చైనా తన ఆశాభావం ప్రకటించింది.

చైనీస్ నిర్బంధితుల కుటుంబాలను కుంగా విడదీయ కుండాను స్వదేశానికి రాదలచుకొన వారికి అభ్యంతరాలు కల్పించ కుండాను ఉండగలరనీ, స్వదేశానికి రాదలచుకొన్నవారు తమ వెంట తమకు చెందిన వాటిని తెచ్చుకోవడానికి అనుమతించ గలరనీకూడా చైనా ఈ లేఖలో తన ఆశాభావం ప్రకటించింది.

చైనా తన లేఖలో ఇలా పేర్కొన్నది.

"శాసన బద్ధులు. శాంతి వర్తనులూ అయిన చైనీయులను భారత ప్రభుత్వం అన్యాయంగా నిర్బంధించి ఇప్పటికి ఆరు నెలలపైగా జైళ్ళలోఉంచింది ఇప్పటికీ ఇంకా సుమారు వేయిమంది చైనీయులు నిర్బంధంలో ఉన్నారు.

నిర్బంధితులను భారతప్రభుత్వం అన్ని విధాలా బాధపెట్టినదని ఇండియానుండి వచ్చిన రెండు జట్లవారూ భారత అధికార చర్యను ఖండించారు. నిర్బంధ శిబిరాలలో భారతప్రభుత్వం అనుసరించిన వివిధ కుతంత్రాలను వారు బయట పెట్టారు. క్లుప్తంగా చెప్పాలంటే భారత ప్రభుత్వ విధానాలను ఏ వంచనాత్మక విధానమూ మరుగు పరచజాలదు.

"చైనీయులను స్వదేశానికి తీసుకు రావడానికై లోగడ రెండుసార్లు నౌకలు పంపినప్పుడు భారత ప్రభుత్వం ఇరుదేశాల అధికారుల ఒప్పందాన్ని ఉల్లంఘించింది తత్ఫలితంగా పెక్కుమంది చైనీయులు తమ కుటుంబాలతో పాటు స్వదేశానికి రాలేకపోయారు. ఇండియా అందజేసిన స్వదేశాగమనుల పేర్ల జాబితా ప్రకారం 260 మందికి పైగా చైనీయులను స్వదేశానికి రాకుండా చేసి భారత అధికారులు ఇంకా నిర్బంధంలో ఉంచారు".

చైనీయులను ప్రాథమికహక్కులనుండి వంచించి భారత ప్రభుత్వం అంతర్జాతీయ న్యాయ మార్గాలను ఉల్లంఘించినదని కూడా పెకింగ్ ఈ లేఖలో ఆక్షేపణ తెలిపింది,

ప్రొఫ్యూమో ఉదంతంపై అమెరికా వైమానికుల సాక్ష్యం కోరలేదట

లండన్, జూన్ 16 (ఎ.పి)

క్రిస్టియన్ కలర్‌కేసు దర్యాప్తు సందర్భంలో అమెరికా వైమానిక దళానికి చెందిన ముగ్గురు సభ్యులవద్ద సాక్ష్యం సేకరించినట్టు తమకు తెలియదని స్కాట్లాండ్ యార్డ్ ప్రతినిధులు, బ్రిటన్‌లో అమెరికా వైమానిక దళం ప్రధాన కార్యాలయం ప్రతినిధులు శనివారం నాడు అన్నారు.

"న్యూయార్క్ జర్నల్" పత్రిక ప్రకటించిన వార్తపై వ్యాఖ్యానించవలసినదిగా విలేకరులు కోరిన అనంతరం, అధికారులు ఈ విషయంలో విచారణ జరిపారు,

జార్డ్స్ మైదానంలో ప్రత్యర్థి వర్గాలమధ్య కాల్పులు

వియన్ చైన్, జూన్ 16 (ఎ.పి.)

జార్డ్స్ మైదానంలోని సియాంగ్ ఖాంగ్ మార్గంలో లాధూవాంగ్ వద్ద తటస్థ గస్తీదళానికి పాథెట్ లావో గస్తీదళానికి మధ్య కాల్పులు జరిగినట్టు తటస్థాధికారవర్గాలవారు నేడిక్కడి ప్రకటించారు. ఈ కాల్పులు రెండు గంటల సేపు జరిగినవట అంతర్జాతీయ పర్యవేక్షక సంఘం పరిశీలక బృందం ఈ వార్తను ధృవీకరించింది.

యెమెన్ అధ్యక్షునికి ఇరాక్ సైన్యంలో గౌరవ హోదా

బాగ్దాద్, జూన్ 16 యు. ఎన్. ఐ.

యెమన్ అధ్యక్షుడు ఫీల్డ్‌మార్షల్ అబ్దుల్లా సలాల్‌ను నిన్న ఇరాక్ సైన్యంలో ప్రథమశ్రేణికి చెందిన గౌరవాధికారిగా నియమించారు.

తనదేశాన్ని విముక్తంచేసి అరబ్ సమైక్యత కోసం ఆయన సలుపుతున్న కృషికి గుర్తింపుగా ఈగౌరవహోదాపై ఆయనను నియమించినట్టు ఇరాక్ సైన్యం చేసిన ప్రకటన తెలుపుతున్నది.

పారిస్‌లో ప్రవేశానికి షోంబేకు అనుమతి

పారిస్, జూన్ 16 (రాయిటర్)

కటాంగానాయకుడు మోసీషోంబేకు పారిస్‌లో చికిత్స పొందడానికి ఫ్రెంచి అధికారులు నేడు అనుమతించారు.

వీసాలేని కారణంగా షోంబేచాదాపు 36 గంటలపాటు ఆర్లీ విమానాశ్రయంలోనే ఉండవలసి వచ్చింది.

"ఆరోగ్య కారణాలపై పారిస్ ప్రవేశానికి అనుమతించినట్టు అధికారులు అన్నారు.

ప్రొఫ్యూమో వ్యవహారం:

కన్సర్వేటివ్ పార్టీ ప్రధానికి అండగా నిలిచే సూచన

లండన్, జూన్ 16 (ఎ. పి)

ప్రొఫ్యూమో వ్యవహారంపై రేపు కామన్స్ సభలో చర్చ జరిగే సమయంలో ప్రధానిమాక్మిలన్‌ను సమర్థిస్తామనిమంత్రివర్గసభ్యులూ టోరీ పక్షసభ్యులూ యావన్మందీ హామీఇచ్చినట్టు విశ్వసనీయ వర్గాలద్వారా నేడు ఇక్కడ తెలియవచ్చింది.

లండన్ మోడల్ కీలర్ తో ప్రొఫ్యూమో సంబంధం వల్ల భద్రతా విషయాలు ఏమీ వెల్లడి కాలేదని ప్రధాని మాక్మిలన్ రేపు పార్లమెంటులో ప్రకటిస్తారని తెలుస్తున్నది.

కీలర్‌తో తనకు అక్రమ సంబంధం లేనట్టు పార్లమెంటుకు అబద్ధం చెప్పానని ఒప్పుకొని బ్రిటిష్ యుద్ధ మంత్రి ప్రొఫ్యూమో రాజీనామా చేసినవిషయం పాఠకులకు విదితమే.

కొన్ని వేలల తరవాత ప్రధాని తమ పదవికి రాజీనామా చేయగలరనే వాగ్దానంతో మాక్మిలన్ పరిస్థితి ఊగిసలాట స్థితికి వచ్చినట్టు పార్టీ వర్గాలవారు అన్నారు.

పార్లమెంటులో రేపు చర్చ జరిగిన మీదట ప్రభుత్వపక్ష మెజారిటీ బాగా తగ్గుతుందిఅప్పుడు మాక్మిలన్ పార్లమెంటును తక్షణమేరద్దుచేసి జనరల్ ఎన్నికలు జరపవలసి వస్తుందనీ, అందువల్ల అధికార పక్షం ఈ నిర్ణయంగైకొన్నది. ఎన్నికలలో టోరీ వర్గానికిఘోర పరాజయం సంభవించగలదనే భయం వల్ల అధికార పక్షం ఈ నిర్ణయంగైకొన్నది.

రేపటి చర్చను తట్టుకొని బయటపడగలిగితే కొన్ని నెలలో ప్రధానిపదవికి మాక్మిలన్ రాజీనామాచేయగలరనిపార్టీ స్పష్టంచేసింది.మాక్మిలన్ రాజీనామాచేస్తే వచ్చేఏడాది జరిగే జనరల్ ఎన్నికలకు కొత్త ప్రధాని పథకంవేసి పార్టీ ప్రతిష్టను నిలబెట్టడానికి వీలు ఉంటుందని పార్టీ వర్గాలవారు అన్నారు.

లండన్ పత్రికల విమర్శ

"ఆ రమ్యస్ కానీ మరోకరు కానీ పడక గదిలో ఎవరికి కనపడనిచోట చేప్ రికార్డర్‌ను కానీ సినీ కెమెరాను కానీ లేక రెంటినీ కానీ అమర్చినట్టు ఉంటే ప్రొఫ్యూమో మరీ చిక్కునపడి ఉండేవాడు" అని వేశ్య కీలర్ కొంతకాలం క్రితం తమతో అన్నట్టు "సన్ డేమిర్రర్" ప్రకటించింది.

గూఢచారి చర్యలుజరిపారనే వదరిపుకు ప్రొఫ్యూమో గురి అయివాడని కూడా కీలర్ అన్నది.

కొన్నివర్గాలవారిలో అమితంగా కానవస్తున్న వ్యక్తి దూషణను అరికట్టాలని సూచిస్తూ "ది పీపుల్స్" పత్రిక సంపాదకీయం వ్రాసింది.

కీలర్‌తోటీ, ఆమె స్నేహితురాళ్ళతోటీ కనీసం మరి ముగ్గురు మంత్రులకైనా సంబంధాలు ఉన్నాయని పదవులు వ్యాపించాయి.

బ్రిటిష్ రాజకీయ జీవనస్థితి మళ్ళీ పోకమునుపే ఈ వ్యక్తి దూషణను అరికట్టాలని ఈ పత్రిక పేర్కొన్నది.

కాగితం దిగుమతికి అవకాశం లేదు

వ్యాపారస్తులకు మొరార్జీ స్పష్టీకరణ

అహమదాబాదు జూన్ 16 పి.టి.ఐ

విదేశమారకంలో ఉన్న సంకట పరిస్థితి దృష్ట్యా ప్రముఖ దిగుమతి దారుల ద్వారా కాగితం దిగుమతికి తక్కువ అవకాశం ఉన్నట్టు కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ నేడిక్కడ అన్నారు.

భారత కాగితం వర్తకుల సంఘ సమ్ముఖ్య పంచమవార్షిక మహాసభలను ప్రారంభిస్తూ శ్రీ దేశాయ్ దిగుమతి విధానం వల్ల ప్రముఖ దిగుమతి దార్లు నష్టపడినమాట వాస్తవమేనని అన్నారు. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వం చేయగలిగిందేమీ లేదు. కాగితం దిగుమతిదార్లు తమ వ్యాపారాన్ని ఇంకోరాని వైపు మళ్ళించాలి. అని ఆయన అన్నారు.

కాగితం పై వివిధ రాష్ట్రాలు విధించినఅమ్మకం పన్నును, ఎక్సైజ్ పన్నుతో కలిపి చేయాలన్న సమ్ముఖ్య కోరికను గురించి ప్రస్తావిస్తూ శ్రీ దేశాయ్ "ఈ సూచనకు తాము అంగీకరించామనీ. అయితే అన్ని రాష్ట్రాలు అంగీకరిస్తేనే తప్పదీని అమలు జరగదు" అనిఅన్నారు.

ఈ సమస్యను ఒక సంఘం పరిశీలించింది. అయితే వివిధ రాష్ట్రాలమధ్య విడింపవలసిన ఎక్సైజ్ పన్ను ఏర్పాటుకు ఆమోద యోగ్యమైన ఏక సూత్ర రచన వీలుకావండున దీనిపై ఈ సంఘం ఒక ఒప్పందానికి రాలేకపోయింది.

రాజ్యాంగంలో రాష్ట్రాలకు ఉన్న హక్కులను ఏ విధంగాను తొలగించటాన్ని విజ్ఞేదని శ్రీ దేశాయ్ అన్నారు. అమ్మకం పన్ను తొలగించవలసిందిగా రాష్ట్రాలను కేంద్రం అదేశించలేదు. రాష్ట్రాలకు ఉన్న ఇబ్బందులు రాష్ట్రాలకు ఉన్నాయి

అని తమకు వచ్చే ఆదాయాన్ని ఎటూ వదులుకోవు. ఆ విధంగా కోల్పోవలసిందిగా నేనేమీ సలహా చెప్పను. పైగా అవి వనరులను ఎక్కువగా పెంచుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేస్తాను" అని ఆర్థిక మంత్రి అన్నారు.

డాక్టర్ లోహియా గోవా పర్యటన

రేపటినుండి మూడురోజులవరకు కార్యక్రమం ఏర్పాటు

బొంబాయి జూన్ 16 (పి టి ఐ)

సోషలిస్టునాయకుడు డాక్టర్ రాం మనోహర్ లోహియా వచ్చే మంగళవారంనుండి మూడు రోజులపాటు గోవాలో పర్యటిస్తారు.

1946 సంవత్సరం జూన్ 18 న ప్రారంభమైన గోవా విమోచనోద్యమదినోత్సవంలో డాక్టర్ లోహియా పాల్గొంటారు.

గోవావిమోచనం అనంతరండాక్టర్ లోహియా గోవాలోకి ప్రవేశించడం ఇదే మొదటిసారి.

డాక్టర్ లోహియా పర్యటన కార్యక్రమాన్ని గోవా పౌరసంఘం ఏర్పాటు చేసింది. అనేక బహిరంగ సభల్లో ఆయన ప్రసంగించనున్నారు.

పోర్చుగీసు వలస పరిపాలన కిందఉన్న గోవా విమోచనం కోసం డాక్టర్ లోహియా ఉద్యమం ప్రారంభించినప్పుడు ప్రభుత్వం ఆయనను అరెస్టు చేసి కొంత కాలంవరకు నిర్బంధంలో ఉంచి ఆ తరువాత విడుదల చేసింది. జూన్ 18వ తేదీన డాక్టర్ లోహియా గోవా విమోచనోద్యమాన్ని ప్రారంభించారు. పాటినుండి జూన్ 18 రోజు గోవా ప్రజలు ప్రతి ఏటా గోవా విమోచన దినోత్సవాన్ని జరుపుకొంటున్నారు. ఎంతో మంది సభ్యాగ్రహులు శాంతియుతంగా గోవా ప్రాంతంలోకి వెళ్ళడానికి ప్రయత్నాలు సాగించారు.

పాలం విమానాశ్రయంలో ఇండోనీషియా విదేశాంగ మంత్రి

న్యూఢిల్లీ, జూన్ 16 (పి టి.ఐ.)

ఇండోనీషియా విదేశాంగ మంత్రి డాక్టర్ సుభాండ్రియో మనీలానుండి లండన్‌కు వెడుతూ ఈ ఉదయం పాలం విమానాశ్రయంలో కొద్దిసేపు ఆగారు.

డాక్టర్ సుభాండ్రియోను పాలం విమానాశ్రమంలో విదేశాంగ శాఖ ప్రతినిధి సాదరు కలుసుకున్నారు.

వాతావరణం సరిగా లేనందున ఇండోనీషియా విదేశాంగ మంత్రి ప్రయాణం చేస్తున్న విమానం ఇక్కడ నలభై అయిదు నిముషాలపాటు నిలిచిపోయింది.

"విభేదాలు విస్మరించి జాతీయ నాయకులు సమైక్యం కావాలి"

ఆచార్య వినోబా భావే విజ్ఞప్తి

కలకత్తా, జూన్ 16 (పి. టి ఐ)

దేశంలోని విద్యాగంధంలేని ప్రజానీకం శ్రేయస్సును కోరి ఉమ్మడి కార్యక్రమం ప్రాతిపదికపై జాతీయ నాయకులంతా సమైక్యం కావాలని ఆచార్య వినోబాభావే నేడు విజ్ఞప్తిచేశారు.

నెహ్రూ, రాజగోపాలాచారి, జయప్రకాశ్ నారాయణ్, కృపలానీ వీరంతాగాంధీజీ శిష్యులేనని. గాంధీజీ సూచించిన కార్యక్రమాన్ని, ఆయన వీరస్నేహాలను ఆచరణలో పెడుతున్నామని వీరందరూ అంటున్నారని, వీరందరూ కూడా గాంధీ శాంతి సంస్థ సభ్యులేనని కాని పరస్పర విరుద్ధమైన ప్రకటనలు వీరుచేస్తున్నారని ఆయన అన్నారు.

వీరి పరస్పర విరుద్ధ ప్రకటనలు ప్రజలలో అయోమయాన్ని కలుగజేస్తున్నాయని వీరిలో ఎవరిని అనుసరించాలని ప్రజలు తనను అడిగితే ఏమని సమాధానం చెప్పగలుగుతాను అని ఆయన ప్రశ్నించారు. ఎవరిని అనుసరించాలో నిర్ణయించడానికి గీటురాయి ఏమిటి? అంతా సమైక్యమై ప్రజలకుమార్గాన్ని ఎందుకు చూపించరు? అని ఆయన అన్నారు.

భారీ ఎత్తున విదేశ సహాయం తెచ్చుకోవడం తగదని ఆయన తీవ్రంగా దేశాన్ని హెచ్చరించారు. అమెరికా ఆహారం అమెరికా ఆయుధాలు అంతేకాక మన సమస్యలు పరిష్కరించుకోవడానికై అమెరికా తెలివితేటలు దిగుమతి చేసుకొంటూ పోతే ఇంక మన స్వాతంత్ర్యంలో మిగిలి ఉండే దేమిటని కూడా ఆయన అన్నారు. స్వయం పోషకత్వం స్వయం నిర్భరత్వమే స్వాతంత్ర్యమని అది గ్రామదానం వల్లనే సాధ్యం కాగలదని ఆచార్య వినోబా అన్నారు.

శ్రీ బాసిరెడ్డి ప్రకటన

(1వ పేజీ తరువాయి)

మైన అంశమేదీ లేదని భావిస్తాను అని ఆయన పేర్కొన్నారు, సమావేశం 24వ తేదీన జరిగింది. నామినేట్ చేయబడిన డైరెక్టరును మార్చదలచినప్పుడు డైరెక్టరు రాజీనామాను కోరడం ఆచారమని కూడా ప్రభుత్వ ప్రకటన పేర్కొంటున్నది. 1962 జూన్ మాసంలో ఏ డైరెక్టరు రాజీనామానుకూడా కోరడం జరుగలేదు. కాని ఆ కాలంలో ఇట్టి మార్పులుమాత్రం చేయడం జరిగింది. అప్పుడు రాజీనామా ప్రసక్తేలేదు. ఈ ఆచారాన్ని గురించి ఇప్పుడు మాట్లాడడం చెల్లనేరదు.

చైర్మన్ పదవికాలం పూర్తికావడానికి ముందు పదవీకాలాన్ని ప్రభుత్వం నిర్ణయం చేయవచ్చుననికూడా ప్రకటనలో ఉంది.

నియామకం జరిగినప్పుడు పదవీకాలం నిర్ణయించడం జరుగలేదని ప్రభుత్వం ఒకవైపు అంగీకరిస్తూనే పదవీకాలం పూర్తి కాకముందే ప్రభుత్వం పదవీకాలాన్ని నిర్ణయించవచ్చుననడంయుక్తియుక్తంగాలేదు.

ప్రభుత్వం వాస్తవ విషయాలను ప్రజలముందుంచకపోవడం విచారకరం అని శ్రీ బాసిరెడ్డి తమ ప్రకటనలో పేర్కొన్నారు.

స్వర్గీయ రాజేన్‌బాబు స్మారక చిహ్నం ఏర్పాటుకు సన్నాహాలు

పాట్నా జూన్ 16 యు. యన్. ఐ.

స్వర్గీయ డాక్టర్ రాజేంద్రప్రసాద్ దేశ ప్రజలందరిని ఆదరాభిమానాలను చూరగొన్న మహా మనిషి అని ఆయన నిరాడంబర జీవితం మహోన్నతమైన ఆదర్శాలు దేశ ప్రజలపైన చెరగని ముద్ర వేశాయని ఆయన స్మృతిని అజరామరం చేయడానికి భారతీయులు తీవ్ర వంచన లేకుండా కృషి చేయగలరని శ్రీమతి సుచేత కృపలానీ నేడిక్కడ అన్నారు.

తొలి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ స్మారకార్థం స్మృతి చిహ్నం నెలకొల్పడానికి ఇక్కడ జరిగిన సమావేశంలో ఆమె పై విధంగా ప్రసంగించారు.

తదితర రాష్ట్ర మంత్రులుకూడా సమావేశంలో పాల్గొన్నారు.

ప్రధాని నెహ్రూయే స్వయంగా ఒక కేంద్ర సంఘాన్ని ఏర్పాటు చేస్తే బాగుంటుందని సభ్యులు అభిప్రాయపడ్డారు.

మహామాయా ప్రసాద్‌సిన్హా మాట్లాడుతూ ఈ సందర్భంలో తాను ఇదివరకే రాష్ట్ర డాక్టర్ రాధాకృష్ణన్‌ను ప్రధాని నెహ్రూను శ్రీలాల్ బహదూర్ శాస్త్రిని కలుసుకొన్నానని వారందరూ పూర్తి సహకారమివ్వగలమని వాగ్దానం చేశారని తెలిపారు.

డాక్టర్ ప్రసాద్ స్మృతి చిహ్నంగా ఆయన స్వంత జిల్లాలోని చాప్రాలో గ్రామీణ విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పాలని డాక్టర్ రాధాకృష్ణన్ సూచించినట్టు ఆయన తెలిపారు.

సంవత్సరాంతంలోగా కెన్యాకు స్వాతంత్ర్యం

లండన్, జూన్ 16 (ఎ.పి.)

ఈ సంవత్సరాంతానికల్లా కెన్యాకు సంపూర్ణ స్వాతంత్ర్యం ఇచ్చే విషయంపై ఒప్పందం కుదిరే అవకాశాలు కన్పిస్తున్నాయని సన్‌డే టెలిగ్రాఫ్ నేడు ఒక వార్త ప్రచురించింది.

కెన్యా న్యాయశాఖ మంత్రి శ్రీ టామ్ యంబోయా, బ్రిటిష్ కామన్‌వెల్త్ వ్యవహారాల మంత్రి డంకన్ శాండ్స్‌లమధ్య సంప్రదింపులు జరుగుతున్న విషయం పాఠకులకు విదితమే.

కెన్యాకు సంపూర్ణ స్వాతంత్ర్యం ఇచ్చే విషయంపై ఈ చర్చలలో అంగీకారం కుదిరే సూచనలు కనిపిస్తున్నట్టు ఈ పత్రిక పేర్కొన్నది. వలస వ్యవహారాల కార్యాలయం దీనిపై వ్యాఖ్యానించవానికి నిరాకరించింది

ఉగాండా, టాంగన్యికాలతో కలిసి తూర్పు ఆఫ్రికా సమాఖ్యను ఏర్పాటు చేయాలని కెన్యా వాంఛిస్తున్నది. సర్వసతివైతే కాకుండా స్వయం పాలన ప్రాంతంగాను ఈ సమాఖ్యను ఏర్పాటు చేసుకోవటం శ్రేయస్కరం.

ఉగాండా, టాంగన్యికాలతో కెన్యా సంబంధాలు పెట్టుకోవలసిన ఆవశ్యకతను బ్రిటన్ గుర్తించినదని ఈ పత్రిక పేర్కొన్నది.

కుర్దిష్ తెగపోరులో 370 మంది ఇరాక్ సైనికుల మరణం

పారిస్, జూన్ 16 ఎ. ఎఫ్. పి)

కుర్దిష్ ప్రాంతంలో గత రెండు రోజులలోను ఇరాక్ సేనలు జరిపిన దాడిని విజయవంతంగా తిప్పికొట్టినట్టు కుర్దిష్ తెగనాయకుడు మోలా ముస్తఫా బారాజని పారిస్‌లోని తమ పతినిధి ఆలాలాబ్లీకి నేడు లేఖ వ్రాసారు.

సులేమానియా ప్రాంతంలోని అజ్మత్ పై వైమానికదళ సహాయంతో ఇరాక్ 20వ దళం జరిపిన దాడిని తిప్పికొట్టినట్టు బారాజనిఅన్నారు ఇరాక్ సేనలలో 120 మందిని వధించి 200 మందిని పట్టుకొన్నట్టుకూడాఆయనతెలిపారు ఎనిమిది సాయుధ శకటాలనూ, ఆరు ఫిరంగులనూ కుర్దిష్ తెగవారు స్వాధీనం చేసుకొన్నారు.

సులేమాలియా, అర్బిల్‌లకు మధ్యగల కోయసన్‌జాక్ వద్ద ఇరాక్ సేనలను కుర్దిష్ సేనలు చుట్టుముట్టి 150 మందిని వధించాయి.

ఎడింబరోనుండి రాష్ట్రపతి పయనం

స్కాట్లండ్, జూన్ 16 (రాయిటర్)

రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ బ్రిటిష్ ప్రభుత్వంతో కామన్‌వెల్త్ వ్యవహారాల మంత్రిగా ఉన్న బోమ్‌పైర్ డ్యూక్ ఆతిథ్యాన్ని స్వీకరించడానికి చాట్స్‌వర్త్‌హౌస్‌కు బయల్దేరి వెళ్ళారు.

ఎడింబరో విమానాశ్రయంనుండి బయల్దేరుతుండగా శ్రీ డంకన్ శాండ్స్, నగర మేయరు శ్రీ డంకన్ వెదర్‌స్టోన్ ప్రభృతులు ఆయనకు విడ్కోలిచ్చారు.

డాక్టర్ రాధాకృష్ణన్ రెండురోజులు బ్రిటిష్ రాణి అతిథిగా ఎడింబరో భవనంలో రెండు రోజులు ఉన్నారు.

రాజభవన పాలకుడు హామిల్టన్ డ్యూక్ నివాసమైన ఉన్న హాలులో రాష్ట్రపతి గౌరవార్థం విందు ఏర్పాటు చేశారు.

చాట్స్‌వర్త్:— రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ డివోన్ షైర్ డ్యూక్ ఆతిథ్యాన్ని నేడిక్కడ స్వీకరించారు. ఎడింబరో నుండి ఆయన బ్రిటిష్ రాణి స్వంత విమానంలో ఇక్కడికి చేరుకున్నారు

ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం ప్రతిపాదనకు సోషలిస్టుపార్టీ నిర్ణయం

బొంబాయి, జూన్ 16 పి. టి, ఐ

ఇతర ప్రతిపక్ష సహాయంఉన్నా సోషలిస్టు పార్టీ కేంద్ర ప్రభుత్వంపై వచ్చే పార్లమెంటు సమావేశంలో అవిశ్వాస తీర్మానం ప్రతిపాదించగలదని సోషలిస్టు పార్టీ జాతీయ కార్యవర్గం నిర్ణయించుకొన్నది.

బొంబాయిలో మూడు రోజులపాటు జరిగిన జాతీయ కార్యవర్గం సమావేశం నేడు ముగిసింది, పార్టీ చైర్మన్ శ్రీ రాజనారాయణ్ సింగ్ సమావేశానికి అధ్యక్షత వహించారు

అస్పృశ్యతా నివారణ మొదలుకొని కాంగ్రెస్ పార్టీని అధికారంనుండి తొలగించే సమస్యవరకు అనేక విషయాలపై సోషలిస్టుపార్టీ జాతీయ కార్యవర్గం తీర్మానాలు చేసింది మొత్తం 25 మంది సభ్యులలో 12 మంది మాత్రమే సమావేశంలో పాల్గొన్నారు.

డాక్టర్ రాంమనోహర్ లోహియా ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరైన ఏడుగురిలో ఒకరు.

వ్యవసాయం, పరిశ్రమలు, విదేశ వ్యవహారాలు. రక్షణ మొదలైన రంగాలలో ప్రభుత్వ విధానాలు విఫలమైన కారణంచేత సోషలిస్టు పార్టీ ప్రభుత్వం రాజీనామా చేయాలని తీర్మానించింది. అధికారాన్ని కోల్పోతుందనే భయంతో కాంగ్రెస్ పార్టీ ఈ అభ్యర్థన పత్రం సమర్పణ కూడా జరుగుతుందని తెలుస్తున్నది.

ధరల అదుపుదల నిర్బంధ రుణపథకం రద్దును కోరుతూ పదిలక్షల సంతకాలతో అభ్యర్థనపత్రాన్ని పార్లమెంటు సమావేశం సందర్భంలో సమర్పించాలని అఖిల భారత కిసాన్ యూనియన్ కాంగ్రెస్ చేసిన నిర్ణయాన్ని గురించి కూడా ఈ సమావేశం చర్చించింది

లోక్ సభలో కమ్యూనిస్టు పార్టీ సోషలిస్టు ప్రభుత్వం పైన తమ పార్టీ ప్రతిపాదించనున్న అవిశ్వాస తీర్మానాన్ని సమర్థించి మరతుపై కమ్యూనిస్టు పార్టీ సంప్రదింపులు జరిపి ఉద్యమంతో సహకరించి గలమని సోషలిస్టు పార్టీ కార్యవర్గం ప్రకటించింది.

కాంగ్రెసును అధికారంనుండి తొలగించడమే సోషలిస్టు పార్టీ ప్రథమ లక్ష్యం కాబట్టి పార్టీకి చెందిన అఖిల భారత అయిదారుగురు సోషలిస్టు కార్యవర్గ సభ్యులు ఈ విషయంలో ఏకాభిప్రాయానికి వచ్చినట్టు తెలుస్తున్నది. ఈ పార్టీ బలపరచ గలదని కూడా కార్యవర్గం స్పష్టం చేసింది.

అన్ని పార్టీలకూ ఆమోదయోగ్యమైన కనీస సమర్థి కార్యక్రమాన్ని రూపొందించడం ప్రస్తుతం కష్టసాధ్యమైనప్పటికీ, విస్పష్టమైన సమస్యలపై ఉమ్మడి కార్యక్రమాన్ని రూపొందించడానికి ప్రయత్నాలు సాగించడం అవసరమని పార్టీ కార్యవర్గం అభిప్రాయపడింది.

ప్రస్తుత అత్యవసర పరిస్థితిని తొలగించాలని, ప్రభుత్వ వ్యవహారాలలో ఇంగ్లీషు ప్రయోగాన్ని నిషేధించాలని, భారత రక్షణ నిబంధనలకింద అరెస్టు చేయబడిన సోషలిస్టు నాయకులందరినీ విడుదల చేయాలని కోరుతూ కూడా పార్టీ కార్యవర్గం తీర్మానాలు చేసింది.

ఇండియాలో పాటించ బడుతున్న అంటురాని తనాన్ని అమెరికాలోఉన్న జాతి విచక్షణతో పోలుస్తూ అలబామా యూనివర్సిటీలో నీగ్రో విద్యార్థులకు ప్రవేశాన్నివ్వడంలో దృఢవైఖరి అవలంబించినందుకు అమెరికా అధ్యక్షుని సోషలిస్టు పార్టీ అభినందించింది.

ఈ సందర్భంలో గోవాలోని మాంఘేషి దేవాలయంలోకి భారత ప్రధాని వెళ్ళినప్పుడు బయట తీసి మంది హరిజనులు దేవాలయ ప్రవేశాన్ని కోరుతూ చేసిన అభ్యర్థనను పార్టీ తీర్మానం జ్ఞప్తికి తెచ్చింది. ప్రధాని హరిజనులను తనతో కూడా తీసుకొని దేవాలయంలోకి అడుగుపెట్టవలసింది; లేదా వెనుతిరిగి పోవలసింది ప్రధాని అక్రమ విధానంతో రాజీపడడం రాజ్యాంగాన్ని దేశప్రధానే తన చేతులా "ఖూనీ" చేయడమేనని తీర్మానం పేర్కొన్నది.

జపానుకు పాటిల్ ఆగమనం

టోక్యో, జూన్ 16 ఎ. పి

భారతదేశంతో ఇపాన్ సాంకేతిక సహకారం పై చర్చించటానికి భారత పరిశ్రమల వ్యవహారశాఖ మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ నేడిక్కడికి విచ్చేశారు.

వాషింగ్టన్‌లో జరిగిన ప్రపంచ అవార్డ మహోత్సవాలలో పాల్గొనిన అనంతరం స్వదేశానికి వెడుతూ శ్రీపాటిల్ ఇక్కడకు వచ్చారు. ఆయన ఇక్కడ నాలుగు రోజులు ఉంటారు శ్రీపాటిల్ విదేశాల మంత్రి శ్రీమసయోషీఫుజిహారా, ఆయన అటవీశాఖమంత్రి సెమాసాలను కలుసుకుంటారు.

ఆయన పారిశ్రామిక సదుపాయాలను కూడా పరిశీలిస్తారు. పశ్చిమ జపాన్‌లోని కొన్ని రమణీయ ప్రాంతాలను తిలకిస్తారు.

బరౌనీ కాల్పులలో ఇద్దరు కార్మికుల మృతి మరి ఇద్దరికి గాయాలు

బరౌనీ, జూన్ 16 (పి.టి.ఐ.)

ఉద్రేకపూరితులైన ఐదువేల మంది కార్మికులను చెదరగొట్టేందుకై పోలీసులు నేటి మధ్యాహ్నం ఇక్కడ కాల్పులు జరిపిన ఫలితంగా ఇద్దరు మరణించారు. మరి ఇద్దరు గాయపడ్డారు.

ఇరవై మంది సమ్మెదారులను నిర్బంధించిన పోలీస్‌స్టేషన్ వద్ద పహరాకాస్తున్న పోలీస్‌లపై కార్మికులు దాడి చేసారని అధికారులు అన్నారు. పోలీసులపై కార్మికులు రాళ్ళ వర్షం కురిపించిన ఫలితంగా 30 మంది పోలీసులు గాయపడ్డారని కూడా అధికారులు అన్నారు.

నిన్న అరెస్టయిన 20 మందిని విడిపించుకు వచ్చేందుకై వీరు పోలీస్ స్టేషన్‌పై నిన్న దాడి చేసారని కూడా వారు అన్నారు.

పరస్థితిచేతులుదాటినప్పుడే కాల్పులు జరపడానికి మేజిస్ట్రేటు ఉత్తర్వుచేసారని అధికార వర్గాలవారు అన్నారు.

పోలీసులు కాల్పులు జరపగానే కార్మికులు చెల్లాచెదరై పోయారు. సుమారు 50మందిని అరెస్టుచేసారు.

గాయపడినవారిని బెగుసరాయ్ ఆసుపత్రిలో చేర్చారు.

ఈ నూనె శుద్ధి కర్మాగార పట్టణ ప్రాంతంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసారు. మాంఘీర్ జిల్లా మేజిస్ట్రేటు, అడిషనల్ పోలీస్ సూపరింటెండెంట్ కూడా అక్కడే ఉన్నారు.

కర్మాగారంపై దాడిచేసినసమయంలో సబ్ డివిజనల్ ఆఫీసర్‌ను పోలీస్ సూపరింటెండెంట్‌నూ ఎన్నోగంటలు కార్మికులు నిర్బంధంలో ఉంచారు. పోలీసులు అప్పుడు భాష్పవాయువు ప్రయోగించారు.

కంట్రాక్టరులు నిర్మిస్తున్న ఇక్కడి రెండు నూనె శుద్ధి కర్మాగారాలలోనూ 150 మంది పని వారిని తొలగించిన ఫలితంగా పనివారు నిన్నటి నుండి సమ్మె ప్రారంభించారు

ప్రస్తుతం పరిస్థితి అదుపులోనేఉన్నట్టు అధికారులు అన్నారు.

బాగల్పూర్ డివిజన్ కమిషనర్ శ్రీ అబ్రహామ్ మొద

చైనా భూభాగంలో స్థావరాలు ఏర్పాటు చేసినట్టు ఆరోపణ

పాక్యోధారాలు తొలగించడానికి మళ్లీ సరిహద్దులు అతిక్రమించామని పెకింగ్ దుష్ప్రచారం

టోక్యో, జూన్, 16 (ఎ.పి.)

సిక్కిమ్ సరిహద్దులో 50 మంది భారత సైనికులు చైనీస్ భూభాగాన్ని అతిక్రమించారని పెకింగ్ నిన్న ఆరోపించినది.

నవచైనా వార్తా సంస్థ ప్రచారం చేసిన ఒకవార్త ప్రకారం జూన్ 12వ తేదీనాడు మధ్యాహ్నం 3-45 గంటలకు ఆ భారత సైనికులు గడ్డపారలు, పారలు చేతపట్టుకొని నధూలాను దాటి టిబెట్ ప్రాంతంలోకి ప్రవేశించారని పెకింగ్ ఆరోపించినది.

ఆ వార్తలో ఇంకా ఇలా ఉంది: తప్పుగా ఉన్న మంచుపొగను అడ్డంచేసుకొని వారు చైనా భూభాగంపై ఇండియా అక్రమంగా నిర్మించిన కొన్ని యుద్ధాక్రమణ స్థావరాలను పడగొట్టి కలరమ సిక్కింకు తీసుకొని వెళ్ళిపోయారు.

"భారత సైనికులు చైనీస్ భూభాగంలోకి పునఃప్రవేశించి శాము నిర్మించిన పక్కా స్థావరాలను కూలగొట్టడాన్నిబట్టి చూస్తే శాము ధురాక్రమణ చర్యలకు పాల్పడ లేదంటూ వారు చేసిన నిరాకరణలకు వ్యతిరేకంగా ఉన్న సాక్ష్యాధారాలను లేకుండా చేయడమే వారి ఉద్దేశ్యమని స్పష్టమవుతున్నది.

"చైనా భూభాగంలో సైనిక నిర్మాణాలు సాగించడానికి భారత దళాలు నధూలాను దాటి చైనీస్ ప్రాంతంలోకి ప్రవేశించాయని ఈ సంవత్సరం లో పెకింగ్ ప్రభుత్వం రెండుసార్లు ఆక్షేపణ తెలిపినది కాని భారత ప్రభుత్వం రెండునీ నిరాకరించినది.

"జూన్ 4వ తేదీనాడు భారత ప్రభుత్వానికి పంపిన లేఖలో చైనా ప్రభుత్వం తన భూభాగాన్ని భారతీయ సైనికులు అతిక్రమించకుండడానికి సాక్ష్యాధారాలు చూపించారు.

"భారతసైనికులు తమ అతిక్రమణకు క్షమాపణ చెప్పాలని, చైనా భూభాగంలో అక్రమ సైనిక నిర్మాణాలను తొలగించాలని, అలా చేయక భారత దళాలు కవ్వింపు చర్యలను కొనసాగించి పట్టుబిగిస్తే చైనా ప్రభుత్వం ఈసంఘటనలపై ఉభయ పక్షాల దర్యాప్తు జరిపించాలని కోరగలదని ఆలేఖ పేర్కొన్నది.

శ్రీమతి కుముదినీదేవి

ఆగస్టు మూడవ వారంలో మేయరు పదవీ విరమణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 16.

శ్రీమతి కుముదినీదేవీ మేయరుపదవీ కాలం ఆగస్టు మూడవవారంతో పూర్తవుతుంది. ఆమె తమ పదవీకాలం జంటనగరాల ప్రజలకు గణనీయమైన సేవచేశారు ముఖ్యంగా గతసంవత్సరం వరదల, అధికవర్షాల కారణంగా నిర్వాసితులైన వారికి ఆమె చేసిన సేవా సహాయకృషిని సర్వత్రా ప్రశంసించారు.

నూతన మేయరు ఎవరు ?

ప్రముఖ కాంగ్రెస్ సభ్యుడు శ్రీ రామారావుడోకేను కొత్త మేయరుగా ఎన్నుకుంటారని కొందరు చెబుతున్నారు నికిందరాబాదుకు చెందిన ఒక సీనియర్ సభ్యుడు స్వామిని మేయరుగా ఎన్నుకోవాలని కూడా కొందరనుకొంటున్నారు. మొత్తం ఒక అరడజను మంది కార్పొరేటర్లు మేయరు పదవి నధిష్టించాలని ఉత్సాహంపడుతున్నారు. వారి జన సభ్యులు శ్రీ కె. అర్ అబ్బయ్యను బలపరుస్తామంటున్నారు.

సౌత్ క్వాన్స్ ఫెర్రీవద్ద రాష్ట్రపతికి ఘనస్వాగతం

ఎడింబరో, జూన్ 15 (రాయిటర్)

సౌత్ క్వీన్సిఫెర్రీవద్ద భారత రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్‌కు నేడు వందలాది పిల్లలు సంతోషంతో స్వాగతమిచ్చారు.

స్కాట్లండ్ పర్యటనలో ప్రవేశమంగాఆయన అక్కడ ఆగారు.

ఫోర్తానదిపై రైల్రిడ్జి, రోడ్డు బ్రిడ్జిలను తిలకిస్తూ ఎత్తైన వేదికపై రాష్ట్రపతి నిల్చుని ఉన్నారు.

అక్కడి నుండి సౌత్ క్వీన్స్ ఫెర్రీ ఛాంబర్స్ కౌన్సిల్‌కు వెళ్ళగానే పిల్లలు ఘనస్వాగతమిచ్చారు. ఆ ఇరుకైన మధ్యవీధిలో ఒకఉన్నత స్థలంపై నిల్చుని పిల్లలు పతాకాలు ఊపుతూ రాష్ట్రపతికి స్వాగతం చెప్పారు.

ఛాంబర్స్ కౌన్సిల్ వద్ద మేయర్ క్రిజేమ్స్ లాపన్ ప్రభృతులు రాష్ట్రపతికి అభినందన చేసారు. మేయరు పోస్టాన్ గదిలో రాష్ట్రపతి సందర్శకుల పుస్తకంలో సంతకం చేసి ఈపుస్తకంలో ఎలిజబేత్ ఎడింబరో ప్రభువు, కృశ్చేవ్ బుల్గానిన్ వార్సే రాజు ఆలన్ సంతకాలు కూడా ఆపుస్తకంలో ఉన్నాయి.

రైఫానది రైలు, రోడ్డు బ్రిడ్జిల నిర్మాణం కొనసాగుతున్నది. ఈ నిర్వణ కార్యకలాపాలను జపానీస్ బైనాక్యులర్స్ సాయంతో పోస్కోనే తిలకిస్తారు. ఆ బైనాక్యులర్ల గురించి రాష్ట్రపతి హాంకాంగ్‌లో స్వాధీన పరచుకొన్న తర్వాత ప్రభుత్వనిబాదళం ఈ పట్టణానికి వాటిని కానుకగా ఇచ్చాయని ఆయన సమాధాన మిచ్చారు.

ఫెర్త్‌షైర్‌లోని గ్లెనిగిల్స్‌కు విందుకు రాష్ట్రపతి వయసమవగానే పిల్లల సంతోషకోలాహాలాలుమిన్నుముట్టాయి.

మూడు దేశాలలో షోంబేకు ద్వారాలు బంద్

పారిస్ జూన్ 16 (రాయిటర్)

కడుగా బాంగుకుడ మోయిసే షోంబేకు ఫ్రాన్స్ భూభాగంలోకి ప్రవేశించడానికి అనుమతి లభించదని అధికార వర్గాలవారు తెలిపారు.

నిన్న ఆయన ఇక్కడికి వచ్చినప్పుడు ఆయన ప్రయాణానుమతి పత్రాలు సక్రమంగా లేకపోవడమే ఇందుకు కారణమని తెలిపారు.

ఇక్కడికి వచ్చి పదుగంటలకు పైగా అయినప్పటికి షోంబే విమానాశ్రయంలోనే నిర్బంధంగా ఉండి పోవలసి వచ్చినది.

విమానాశ్రయంలోని పోలీసు అధికారులు నిన్నరాత్రి తామింకా ప్రభుత్వానుమతి కోసం ఎదురు చూస్తున్నామని చెప్పారు.

పత్రికా విలేకరులు ఫోటోగ్రాఫర్లను కూడా పోలీసులు షోంబేవద్దకు వెళ్ళనివ్వలేదు. ఆయన అలసి పోయి ఉన్నారని ఎవరికీ ఇంటర్వ్యూలుఇవ్వరని అన్నారు.

కంటి చికిత్సకోసం షోంబే పారిస్ వచ్చాడని ఆయన సహాయకులు చెప్పారు ఆయన విమానాశ్రయంలో కస్టమ్స్ ప్రాంతానికి లోపలే ఉన్న ఒక హోటల్ లో ఉంటున్నారు.

ఎ. పి. విలేకరి ఇంకా ఇలా వ్రాస్తున్నాడు:

షోంబేను బహుశా దక్షిణ కొరియాకు త్రిప్పి పంపివేస్తామని అధికారులు అన్నారు. ఎందుకంటే షోంబే వెళ్ళతలచిన మరి రెండు దేశాలు అంటే బెల్జియమ్, స్విట్జర్‌లాండ్ కూడా తమ దేశంలోకి ఆయనను రానివ్వడానికి అనుమతి నిరాకరిస్తూ సమాధానాలు పంపినవి.

ఒక వర్గం ప్రకారం షోంబేను వెంటనే పంపివేయడం జరగకపోవచ్చు. ఆయన డాక్టర్లను కలవడానికి ఇక్కడికి వచ్చినంటున్నాడు కనుక పహారాలో ఆయనను పారిస్‌లో డాక్టర్ వద్దకు తీసుకు వెళ్ళడం సంభవమట, లేదా డాక్టర్ నే విమానాశ్రయంలోని హోటల్ కు రావించవచ్చునట.

కాశ్మీర్ ప్రధాని ఇంట్లో ప్రేలుడు

జమ్మూ, జూన్ 16 (పి.టి.ఐ.)

కాశ్మీర్ ప్రధాని బక్షీగులాం మహమ్మద్ నివాస గృహంలో నిన్న ప్రేలుడు సంభవించింది.

నగరంలో భీతావహం కలిగించే ఉద్దేశంతో విద్రోహకులు జరిపిన చర్యగా పోలీసులు ఈ సంఘటనను అభివర్ణించారు.

బక్షీ గులాంమహమ్మద్ ప్రస్తుతం శ్రీనగర్‌లో ఉన్నారు.

కొత్తగా నిర్మించిన ఒక గదిలో అత్యంత శక్తివంతమైన ప్రేలుడు పదార్థం పెట్టారనీ, పెద్ద ధ్వనితో అది ప్రేలిందనీ పోలీసులు పేర్కొన్నారు.

ఈ సంఘటన గురించి ప్రేలుడు పదార్థాల నిపుణుల సలహా కోరడం జరిగింది. ప్రేలుడు సంభవించిన గదికి బాగానష్టం కలిగింది.

నీగ్రోల హక్కుల పోరాటం విజృంభణ

అక్స్‌ఫర్డ్ ఉత్తరకరోలినా జూన్ 16 (రాయిటర్) అమెరికాలో వర్గవివక్షతా విధానం తిరుగుబాటు ఫలితంగా రాత్రంతా హింసా చర్యలు జరుగుతున్నట్టు వార్తలందాయి. ఆదివారం నాడు ఉద్రేక పూరిత సంఘటన లేవైనా జరిగితే ఎదురొక్కటానికి అనేక పట్టణాలలో పోలీసులు, సాయుధ బలాలు సంసిద్ధంగా ఉన్నారు.

అక్స్‌ఫర్డ్‌లో గత రాత్రి ప్రొద్దుపోయిన తరువాత అనేక వందల మంది నీగ్రోలు, పలువురు తెల్లవారు దాడులు జరిపారు.

ఒకవ్యక్తిని కత్తితో పొడిచి చేశారు. అయిదుగురు శ్వేత జాతి యువకులను అరెస్టు చేశారు.

పట్టణంలోని నీగ్రో నివాస ప్రాంతంలో శ్వేతజాతి యువకులు గుమికూడటంతో కొట్లాట ప్రారంభ మైనది.

చాలా నిముషాల సేపటివరకు ఇది సాగుతూనే ఉంది. ముష్టి యుద్ధంతో పాటు బాకులు కూడా ఉపయోగించారు.

"మేము విడిపోయాము అయినా కొట్లాట పూర్తి అయిందని చెప్పలేను" అని మేయర్ టి. పి బోర్డాన్ అన్నారు.

ప్రజాశక్తి సమీకరణకు జనసంఘం సంకల్పం

అలహాబాదు జూన్ 15 (పి టి ఐ)

ప్రభుత్వం విధించిన క్రొత్తపన్నులకు విరుద్ధంగా ప్రజాభిప్రాయాన్ని సేకరించేందుకు జులై మొదటి తేదీనుండి ఒక ఉద్యమాన్ని నడపటానికి జనసంఘం నిర్ణయించినట్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ దీనదయాల్ ఉపాధ్యాయ నేడిక్కడ విలేకరులకు చెప్పారు.

పరిణామాన సమావేశాలు,ప్రదర్శనలు, ఊరేగింపుల రూపంలో ఈ ఉద్యమం కొనసాగుతుందనిఅయనచెప్పారు.అయితే ఈ సందర్భంలో శాసనోల్లంఘన జరగదనీ రాజ్యాంగబద్ధమైన,శాంతియుతమైన మార్గాలద్వారా క్రొత్త పన్నులకు విరుద్ధంగా ప్రజల అభిప్రాయంను సేకరించటమే జరగ గలదని ఆయనస్పష్టంచేశారు

ప్రతి పక్షాల ఐక్యసంఘటన జరగాలన్న ప్రతిపాదన నమగురించి అడగగా కొన్ని ప్రత్యేక సమస్యలపై పరస్పర సహకారం ఉండాలని శ్రీ సి రాజగోపాలాచారి చేసిన విజ్ఞప్తిని, ఆచార్య కృపలానీ లేఖను జనసంఘ కార్య నిర్వాహక సంఘం పరిశీలించిందని తెలిపారు. తమపార్టీ దీనికి అనుకూలంగా బదులు చెప్పగలదనికూడా ఆయన అన్నారు సైద్ధాంతికవిభేదాలులుపాటిస్తూ కూడా కొన్ని ప్రత్యేక అంశాలపై తమపార్టీ తదితర ప్రతి పక్షాలతో సహకరించ గలదని ఆయనఅభిప్రాయపడ్డారు:

కాంగ్రెస్ వాదులు ఆత్మపరిశోధన చేసుకోవాలి

మొరార్జీ ఉద్బోధ

అహమదాబాదు, జూన్ 16 [పి.టి.ఐ]

ఆత్మ పరీక్ష చేసుకుని, సుసంఘటితమై ఏకత్రాటిపై నడిచి హృదయ పూర్వకంగా సంస్థను బలపరచాలని కాంగ్రెస్ సభ్యులకు కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ నేడు విజ్ఞప్తి చేశారు.

ఇక్కడ జరిగిన గుజరాత్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సర్వసభ్య సమావేశంలో శ్రీ దేశాయ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ప్రజావిశ్వాసాన్ని కోల్పోలేదని, సంస్థ బలపడినట్లయితే భవిష్యత్తులో ఏ ఇబ్బందీ ఉండదని అన్నారు.

స్థానిక సంసలు ఏకత్రాటిపై పని చేయని కారణంగానే ఆ ప్రాంతాలలో జరిగిన ఉప ఎన్నికలలో కాంగ్రెస్ ఓడిపోయిందని ఆయన వివరించారు.

స్థానిక సంస్థలే పూర్ణ విశ్వాసంతో ఉప ఎన్నికలను ఎదిరించాలని తాను గట్టిగా నమ్మిన కారణంగా తాను ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గ వహించలేదని శ్రీదేశాయ్ వివరించారు.

కెన్నెడీ ప్రసంగానికి క్రుశ్చేవ్ ప్రశంస

మాస్కో జూన్ 15 రాయిటర్

ప్రచ్ఛన్న యుద్ధ పరిసమాప్తి విషయంపై గత ఆదివారం నాడు ప్రెసిడెంట్ కెన్నెడీ చేసిన ప్రసంగం అంతర్రాష్ట్రీయ పరిస్థితుల వాస్తవ అవగాహనలో అభివృద్ధిని సూచిస్తున్నదనిక్రుశ్చేవ్ అన్నట్టు సోవియట్ వార్తా సంస్థ "టాస్" ప్రకటించింది.

సోవియట్ కమ్యూనిస్టు పార్టీ" ప్రభుత్వ పత్రిక లైన "ఇజ్వెస్తియా, "ప్రవదా" విలేఖరు లడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ క్రుశ్చేవ్ పైవిధంగా అన్నారు.

అనేక చక్కని ప్రకటనలు మాత్రమే అనేకఆచరణ రూపందాల్చాలని ఆయన అన్నారు.

అణ్వస్త్ర పరీక్షల నిషేధ ఒప్పందం కోసం సోవియట్ యూనియన్ బ్రిటన్ అమెరికాలు త్వరలోనే మాస్కోలో చర్చలు జరపగలవని కెన్నెడీ వాషింగ్టన్ యూనివర్సిటీలో ప్రసంగిస్తూ ప్రకటించారు.

మాలవీయ రాజీనామాకు శ్రీ మధోక్ హర్షం

న్యూఢిల్లీ జూన్ 15 (యు. యన్. ఐ)

కేంద్ర మంత్రులు శ్రీ హఫీజ్ మహమ్మద్ ఇబ్రాహిమ్ శ్రీ కె.డి మాలవీయ రాజీనామాపట్ల ఢిల్లీ జనసంఘం అధ్యక్షుడు ప్రొఫెసర్ బాల్ రాజ్ మధోక్ హర్షం ప్రకటించారు. ప్రజాభిమతాన్ని శిరసావహించడానికి ఇంత వ్యవధి తీసుకోవడమే తమకు విచారం కలించిందని ఆయన తమ ప్రకటనలో పేర్కొన్నారు.

ఫుట్‌బాల్ కోచ్ రహీమ్‌కు నగర సంతాపసభ జోహార్లు

హైదరాబాదు, జూన్ 16 (పి. టి. ఐ)

భారతదేశంలో ఫుట్ బాల్ ప్రావిణ్యానికి కృషిచేసిన శ్రీ రహీమ్‌అస్తమయంపట్ల సంతాపం ప్రకటించటానికి ఈ సాయంత్రం ఇక్కడ ఏర్పడిన ఒక బహిరంగ సమావేశంలో ఆయన ఈ రంగంలో చేసిన సేవకు జోహారు అర్పించారు.

సభకు భారత ఫుట్ బాల్ ఫెడరేషన్ ఉపాధ్యక్షుడు శ్రీ శివకుమార్ లాల్ అధ్యక్షత వహించారు.

విషాదకరమైన శ్రీ రహీమ్ అకాల అస్తమయానికి గాఢ సంతాపం వ్యక్తిస్తూ సమావేశం తీర్మానం అమోదించింది.

శ్రీ రహీమ్ మృతి భారత ఫుట్ బాల్ సంస్థలో గొప్ప శూన్యాన్ని కలిగించిందని తీర్మానంలో పేర్కొన్నారు. ఆయన సౌజన్య క్రమశిక్షణా భావం శాశ్వతంగా స్మృతిలో నిలిచిపోగలవు అని కూడా అందులో పేర్కొన్నారు.

శ్రీశివకుమార్ లాల్ మాట్లాడుతూ రాష్ట్రంలోను, భారతదేశం అంతటా కూడా ఫుట్ బాల్ ప్రావిణ్యాన్ని అభివృద్ధి పరచటానికి రహీమ్ అంకితమయ్యారన్నారు,

భారతదేశంలో జరిగిన అనేక క్రీడల పోటీలలో హైదరాబాద్ నగరపోలీసు దళం సాధించిన అనేక విజయాలు, ఇటీవల జకార్తాలో జరిగిన ఆసియా క్రీడలలో భారతదేశం సాధించిన "బ్రహ్మాండమైన విజయాలన్నీ ప్రధానంగా శ్రీ రహీమ్ శిక్షణా ఆయన పరిశ్రమలే కారణాలు అని జోహారులర్పించారు.

ప్రభుత్వ ఉద్యోగంనుండి అకాల పదవీ విరమణ అనంతరం ఆయన ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా లేకపోయినప్పటికీ ఇతర రాష్ట్రాలనుండి ఆకర్షణీయమైన పదవులు స్వీకరించటానికి వచ్చిన ఆహ్వానాలను శ్రీ రహీమ్ తిరస్కరించిన అంశం కూడా శ్రీ శివకుమార్ లాల్ ప్రస్తావించారు.

కీర్తిశేషుడైన శ్రీ రహీమ్ కుటుంబానికి ఏదైనా సహాయం చేయాలని సుప్రసిద్ధ క్రీడా కారుడు శ్రీ ఎస్. ఎమ్. హాదీ సమావేశంలో సూచించారు.

ఆయన మృతికి సంతాపసూచకంగా సమావేశంలో రెండునిముషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలిఘటించారు.

ఉత్తర కొరియా అధ్యక్షునితో మావో చర్చలు

టోక్యో జూన్ 16 (ఎ పి)

మాస్కోతో సైద్ధాంతిక విభేదంలో పూర్తిగా తమ పక్షం వహిస్తున్న ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ ఇల్ సుంగ్‌తో చైనీస్ కమ్యూనిస్టు అధినేత మావో-సే-టుంగ్ నేడు చర్చలు జరిపారు.

మరి ఐదు రోజులలో ఢిల్లీకి శ్రీ చవాన్ పయనం

బొంబాయి, జూన్ 16 (యు.ఎన్ ఐ.

రక్షణ మంత్రి శ్రీ చవాన్ క్రమేణ స్వస్థత పొందుతున్నారని మరి సుమారు ఐదు రోజులలో ఆయన ఢిల్లీకి తిరిగి వెళ్ళాలనే సంకల్పంతో ఉన్నారు.

రక్షణ శాఖ ఉపమంత్రి శ్రీ డి.కె. చవాన్ శ్రీ వై.బి. చవాన్‌తో నేడు చర్చ జరిపారు.

సహకార చక్కెర ఫ్యాక్టరీలు

అదనపు ఉత్పత్తి లైసెన్సులు

న్యూఢిల్లీ, జూన్ 16

దేశంలో చక్కెర వాడకం పెంచాలి, చక్కెర ఎగుమతులు ఇతోధికం చెయ్యాలని తలపెట్టడం చేతా తృతీయ ప్రణాళికలో చక్కెర ఉత్పత్తి లక్ష్యాన్ని 35 లక్షల టన్నుల నుంచి 40 లక్షల టన్నులకు పెంచ వలసిన అవసరాన్ని గురించి భారత ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

తృతీయ ప్రణాళికలో చక్కెర ఉత్పత్తి లక్ష్యం35 లక్షలుకాగాఇందులో 1963 మార్చి నెల అఖరుకు 33.5 లక్షల టన్నుల ఉత్పత్తి శక్తి మేరకు ఫ్యాక్టరీలకు లైసెన్సులు ఇవ్వడం జరిగింది. ఉత్పత్తి లక్ష్యాన్ని 40 లక్షల టన్నులకు పెంచే మరో 6.5 లక్షల టన్నుల చక్కెర ఉత్పత్తి చెయ్యడానికి లైసెన్సులు మంజూరు చేసే అవకాశం ఉంటుంది. క్రొత్త యూనిట్లకు లైసెన్సులు ఇవ్వడం జరిగితే అవి సహకార రంగానికిమాత్రమే పరిమితం కావాలని సహకారచక్కెర ఫ్యాక్టరీలు జాతీయ సమాఖ్య గట్టిగా కోరుతున్నది.

సహకార చక్కెర ఫ్యాక్టరీలఉత్పత్తి క్రమంగా పెరుగుతూ వచ్చింది. ప్రథమ పంచవర్ష ప్రణాళికకు ముందు చక్కెర పరిశ్రమ సాలుసరి ఉత్పత్తి శక్తి 15.40 లక్షల టన్నులు ఉండగా అందులో 0.80 లక్షల చక్కెర సహకారరంగంలో ఉత్పత్తి అయ్యింది. ప్రథమ ద్వితీయ పంచవర్ష ప్రణాళికల కాలంలో అదనంగా 8.05 లక్షల టన్నుల చక్కెర ఉత్పత్తిగాను సహకార రంగంలోని ఫ్యాక్టరీలకు లైసెన్సులుఇచ్చారు.

సహకార రంగంలో చక్కెరఉత్పత్తి స్థాయి నిలిచి ఉండేలాచూడడానికి కృషి జరిగింది, 1961-62లో దేశంలో వివిధ ఫ్యాక్టరీలలో మొత్తం చక్కెర ఉత్పత్తిలో సహకార చక్కెర ఫ్యాక్టరీలలో 17.5శాతం మాత్రమే ఉత్పత్తి కాగా ఇది 1962-63లో 21.30 శాతానికి పెరిగింది.

ఇంతవరకు 57 సహకార చక్కెర ఫ్యాక్టరీలకు లైసెన్సులు మంజూరైనాయి, ఇందులో 41 ఫ్యాక్టరీలలో 1962-63 లో ఉత్పత్తి ప్రారంభమైంది మిగతా 16 ఫ్యాక్టరీలలో 6 ఫ్యాక్టరీలు 1963-64 లో ఉత్పత్తి ప్రారంభించగలవని ఆశించ బడుతోంది. 1962-63 సంవత్సరపు చెరుకు పంట కాలంలో 7 క్రొత్త సహకార చక్కెర ఫ్యాక్టరీలు ఓం ప్రథమంగా చెరుకు పిండి రసం తీసెపని ప్రారంభించాయి. ఈ పడింటిలో రెండు ఫ్యాక్టరీలు ఆంధ్రప్రదేశ్‌కు చెందినవి. అని చూడవచ్చు. పాలకొల్లులుసహకారచక్కెర ఫ్యాక్టరీలు.

రోమ్‌లో విమాన ప్రమాదం: ఇద్దరి మృతి

రోమ్, జూన్ 16 (ఎ. పి)

రోమ్ సెంట్రల్ రైల్వే స్టేషన్ టెర్మినస్ సమీపంలో ఒక చిన్న ప్రయివేటు విమానం భవనానికి ఢీకొన్నఫలితంగా దానిలోఉన్న ఇద్దరు ఇటాలియన్‌లు మరణించారు

రైల్వేస్టేషన్ సమీపంలోని భవనానికి తగిలి అగ్ని ప్రజ్వలించింది. గుర్తుపట్టడానికి కూడా వీలులేనంతగా వీరి శరీరాలు కాలిపోయాయి.

పియా-సున్నీ కొట్లాటలకు ఇండియా ఉలేమాల ప్రసంగాలు కారణమట

పాక్ అసెంబ్లీ ప్రతిపక్ష నాయకుని ఆరోపణ

రావల్పిండి, జూన్ 16 పి టి.ఐ.

ఇండియానుండి వచ్చిన ఉలేమాల ప్రసంగాలు ఇటీవల షియాసున్నీల కొట్లాటలకు కారణమై ఉంటుందని పాక్ నేషనల్ అసెంబ్లీలోని ప్రతిపక్ష నాయకుడు సర్దార్ బహద్దూర్ ఖాన్ అభిప్రాయపడ్డారు.

బడ్జెట్టుపైన సాధారణ చర్చలో పాల్గొంటూ ఇండియా ఉలేమాలు తరుచుగా పాకిస్తాన్‌కు వచ్చి ఉపన్యాసాలిస్తూ ఉండడం పరిపాటేనని వారి ప్రసంగాలు ఈ కొట్లాటలకు ఎంత మటుకు కారణమైనాయో దర్యాప్తు జరపాలని సర్దార్ బహద్దూర్ ఖాన్ అన్నారు.

షియా-సున్నీల కొట్లాటలనుగూర్చి కేవలం ప్రభుత్వాధికారుల ద్వారా విచారణ జరిపించడం చాలదని, న్యాయ విచారణ జరిపించాలని పాక్ ప్రతిపక్ష నాయకుడు అభ్యర్థించారు,

కాశ్మీర్ సమస్యపై మధ్యవర్తిత్వానికి అంగీకరించాలన్న పశ్చిమ రాజ్యాల వలలో పడకూడదని కూడా ఆయన హెచ్చరించారు.

ఆసియాలో కమ్యూనిజానికి వ్యతిరేకంగా బలీయమైన శక్తిగా ఇండియాను తయారుచేయాలని అమెరికా వాంఛిస్తున్నదని, అందుకే పాకిస్తాన్‌ను ఇండియా పరిపాలనకిందికి తీసుకారావాలని వాళ్లు కోరుతున్నారని, ఇండియా షరతులపై పాకిస్తాన్ ఒప్పందంపడుదుర్కోవాలని కూడా అమెరికన్లు కోరుతూన్నారని కూడా ఆయన అన్నారు.

"సైనిక పరిపాలనా వ్యవస్థ" దేశ మెదుర్కొంటున్న ఆర్థికక్లిష్టతను తొలగించలేక పోయిందని ఆయన ఆరోపించారు పరిస్థితి నానాటికి కాహీనంగా తయారవుతున్నదని కూడా ఆయన అన్నారు.

మోహర్రం కొట్లాటల సందర్భంగా అమలు జరుపబడిన కర్ఫ్యూ ఉత్తరువును ఉనసంహరించుకొన్నట్టు మొన్న రాత్రి ప్రకటించారు.

కేవలం 97మంది మాత్రం ఈ కొట్లాటలో మరణించారని ప్రకటన తెలుపుతున్నది. ప్రభుత్వ సింధూనది జాలాల ఒప్పందాన్ని అంగీకరించేప్పుడు ఏదో ఆపామాషీగా వ్యవహరించిందే కాని సమస్య పూర్వాపరాలనుగూర్చి పాక్ ఆలోచించలేదని ఆయన అన్నారు పశ్చిమప్రాంత నదులనుండి తమకు చేకూరే లాభాలను పరిశీలించకుండానే వాటిని వదలుకోవడం జరిగిందని ఆయన అన్నారు.

పారిశ్రామిక దారులకు బంగారం కొనుగోలు పెర్మిట్లు జారీ

కంట్రోల్ బోర్డు నిర్ణయం

బొంబాయి, జూన్ 16 (పి. టి. ఐ)

పెన్నులు, పాలీలు, మందులు మొదలైన పరిశ్రమలలో వాడకానికి గాను ఉత్పత్తి దారులు బంగారం కొనుగోలు చేసుకోవడానికి పెర్మిట్లు జారీ చేయాలని బంగారం కంట్రోల్ బోర్డు నేడు ఇక్కడ నిర్ణయించింది. లోగడవలెనే జూన్ నుండి ఆగస్టు వరకూ ఈ బంగారం కొనుగోలు పెర్మిట్లు జారీచేస్తారు.

గత సంవత్సరాలలో ఉపయోగించిన దానిని బట్టే ఇప్పుడు కూడా పర్మిట్లు ఇస్తారు.

స్వర్ణకారుల పునరావాసానికై పెక్కు అభ్యర్థనలు చేస్తూ భారత స్వర్ణకారుల సంఘ ప్రతినిధులు ఈ బోర్డుకు మెమోరాండం సమర్పించారు

పథ్నాలుగు కారెట్ల వన్నెగల ఆభరణాలనే చేయలనే నిబంధనను సడలించడం జరగదని కంట్రోల్ బోర్డు అధ్యక్షుడు శ్రీ జి. బి. కోటక్ స్పష్టీకరించారు.

యుగోస్లావియా 'సోషలిస్టు' పార్టీతో కె. కె. షా చర్చలు

సరజేవ్ (యుగోస్లావియా) జూన్16 (రాయిటర్) యుగోస్లావియాకు చెందిన హెర్జిగావినా రాష్ట్రంలో రెండు రోజులు పర్యటించే నిమిత్తం భారత జాతీయ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. కె. షా నిన్న జాస్నియా వచ్చారు.

యుగోస్లావియాలో 15 రోజులు పర్యటిస్తున్న శ్రీ షా, కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో ఉన్న "సోషలిస్టు అలయన్స్" అనే రాజకీయ సంస్థ స్థానికాధికారులతో సుదీర్ఘంగా సంప్రదింపులుజరిపారు.

వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధిరవట్లశ్రీ షా అభ్యర్థించారు ప్రదర్శించారని యుగోస్లావియా వర్గాలవారు పేర్కొన్నారు.

కొడంగల్ చైర్మన్‌పై అవిశ్వాస తీర్మాన ప్రతిపాదన

కొడంగల్, జూన్ 16

కొడంగల్ పురపాలకసంఘం అధ్యక్షుడు సయ్యద్ ఖాజా మొయినొద్దీన్ పై ఎనిమిదిమంది సభ్యులు ఈ నెల 4వ తేదీన మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ గులాం దస్తగిర్ ఖురైషీకి అవిశ్వాస తీర్మానానికి నోటీసు ఇచ్చారు.

కాశీరామ్ కుమారుడు మరణం

పూణే, జూన్ 16 (పి. టి. ఐ)

కాశీరామ్ కుమారుడు శ్రీ ఆనంద్ కాశీరామ్ ఇక్కడ మరణించారు. ఆయన వయస్సు 40 సంవత్సరాలు. ఆయన భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

సైకిల్ డీలర్ల దుకాణాల ఉద్యోగుల సర్వసభ్య సమావేశం

హైదరాబాద్, జూన్ 16

సైకిల్ డీలర్ల దుకాణాల ఉద్యోగుల యూనియన్ సర్వసభ్య సమావేశం ఈ రోజు సాయంత్రం చిక్కడపల్లిలోని కేంద్ర కార్యాలయంలో జరిగింది. సమావేశం రాణిగంజిలోని డక్సిన్ భారతి సైకిళ్ళు, గడియారాల ఉత్పత్తి సంస్థ పాలకవర్గం నిర్బంధపట్ల చూపిస్తున్న ధోరణిపై తీవ్రమైన ఆందోళన వ్యక్తపరచింది ఈ సంస్థ పాలకవర్గం తొలగించిన కార్మికులను తిరిగి పనిలోకి చేర్చుకోవాలని సమావేశం కోరింది. యూనియన్‌లో విచ్ఛేదం కలిగించటానికి స్థానిక కాంగ్రెసు నాయకులను వినియోగించుకోవటానికి ఈ సంస్థ పాలకవర్గం చేసిన ప్రయత్నాలను సమావేశం అవమానకరంగా భావించి నిరసించింది.

సమావేశం అనంతరం సభ్యకార్మికులు నగర ముఖ్యవీధులగుండా ఊరేగింపు వెడుతూ నిర్బంధిని తిరిగి ఉద్యోగాలలో చేర్చుకోవాలని సంస్థబకమత్యాన్ని భగ్నంచేసే దుష్ప్రయత్నాలకు స్వస్తి చెప్పాలని నినాదాలు చేశారు.

Printed by K. R. Pattabhiram, B.A., for the Proprietors of the Deccan Chronicle Press, 36, Sarojini Devi Road, Secunderabad, Managing Editor & Publisher: K. R. Nandagopal, L.M.E. Editor: Gora Sastry:

జపాన్‌లో పోలీసులతో విద్యార్థుల ఘర్షణ

అమెరికా జలాంతర్గాములరాకపట్ల వ్యతిరేక ప్రదర్శనలు

టోకియో జూన్ 16 (రాయిటర్)

జపాన్ అమెరికాతో కుదుర్చుతున్న రక్షణ సంధికి వ్యతిరేకంగా 1960 లో జపాన్ విద్యార్థులు జరిపిన ఉద్యమం పునర్మరణార్థం జరుపుతున్న విద్యార్థి ప్రదర్శనల సందర్భంగా ఇక్కడ కోకే పట్టణంలో మొత్తం 25 మంది పోలీసులు నలుగురు విద్యార్థులు గాయపడ్డట్టు పోలీసు శాఖ ప్రతినిధి తెలియజేశారు.

నిన్న మధ్యాహ్నం జపాన్ రాజధానిలో 15 వందలమంది విద్యార్థిప్రదర్శనకారులకు పోలీసులకు మధ్య ఘర్షణ జరిగింది, ఈ ఘర్షణలో 12 మంది పోలీసులు నలుగురు విద్యార్థులు గాయపడ్డారు. ముగ్గురు విద్యార్థులను అరెస్టు చేశారు. నిన్నరాత్రి రెండవసారి జరిగిన ప్రదర్శనలో చాలామందికి గాయాలు తగిలినట్టు, ఎంతోమంది విద్యార్థులను అరెస్టుచేసినట్టు తెలుస్తున్నది. కాని పోలీసులు వివరాలు తెలియజేయలేదు.

అమెరికా అణ్వస్త్ర జలాంతర్గాములు జపాన్‌కు రేవుకోడాన్నికూడా విద్యార్థులు వ్యతిరేకిస్తున్నారు.

చైనీయులు స్వదేశం వెళ్ళకుండా ఒత్తిడి చేస్తున్నట్టు ఆరోపణ

హాంగ్ కాంగ్, జూన్ 16 (ఎ. ఎఫ్. ఐ.)

స్వదేశం వెళ్ళకుండా 26 మంది చైనీయులను ఒత్తిడిద్వారా, మోసం ద్వారా భారత ప్రభుత్వం నిరోధించినదని నవచైనా